PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 196 | విజయవాడ, బుధవారం 21 ఫిబ్రవరి 2024 | 8+8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 21 February 2024 | Rs

ఎంఎస్‌పి చట్టం చేయాల్సిందే

- ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహించాలి
- 'శంభూ' వద్ద పోటెత్తిన కర్షకలోకం
- నేడు 'ఢిల్లీ చలో' పాదయాత్ర

7

210 హైస్కూళ్ల అప్‌గ్రేడ్

- జూనియర్ కళాశాలలుగా మార్పు

అమరావతి బ్యూరో: రాష్ట్రంలో 210 హైస్కూళ్లను అప్‌గ్రేడ్ చేశారు. వాటిని జూనియర్ కళాశాలలుగా మార్పు చేస్తూ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ మంగళవారం ఉత్తర్వులిచ్చారు. వీటిల్లో 207 కో-ఎడ్యుకేషన్ కాగా, మూడు పూర్తిగా విద్యార్థినుల కోసం కేటాయించారు. నూతనంగా ఏర్పాటుచేసే కళాశాలల్లో ఎంపిసి, బైపిసి, సిఇసి గ్రూపులను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి తరగతిలోనూ 40 మంది విద్యార్థులు మాత్రమే ఉండేలా చూడాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరం నుండి ఈ మార్పు అమల్లోకి వస్తుందని తెలిపారు. ప్రతి మండలంలో జూనియర్ కళాశాల ఉండాలనే ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ ఆదేశాల ప్రకారం ప్రతి మండలంలోనూ రెండు జూనియర్ కళాశాలలు ఏర్పాటుకానున్నాయి. వీటిల్లో ఒకటి కో-ఎడ్యుకేషన్, మరొకటి బాలికలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్నారు.

అభివాదం చేస్తున్న నారాయణ, గఫూర్, శ్రీనివాసరావు, రామకృష్ణ, రుద్రరాజు, శోభానాద్రీశ్వరరావు, బాలసింగం, చలసాని, లక్ష్మీనారాయణ తదితరులు

కిటకిటలాడిన సభాస్థలి

మతోన్మాద బిజెపి, దానికి మద్దతిచ్చే టిడిపి - జనసేన కూటమి, నిరంకుశ వైసిపిలను

ఓడించండి

సిపిఎం, సిపిఐ రాష్ట్ర సదస్సు పిలుపు

రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపిని, దానికి మద్దతిస్తున్న టిడిపి-జనసేన కూటమిని, నిరంకుశ వైసిపిలను రానున్న ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం-సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర సదస్సు పిలుపునిచ్చింది. విజయవాడలోని ఎంబివికెలో మంగళవారం జరిగిన ఈ సదస్సుకు భారీ స్పందన లభించింది. వామపక్షాలు, కాంగ్రెస్‌తో పాటు రాష్ట్రంలోని బిజెపి యేతర పార్టీలు ఒకే వేదికపైకి వచ్చిన ఈ సదస్సుకు పెద్ద సంఖ్యలో ప్రజానీకం కదలిరావడంతో ఎంబివికె కిటకిట లాడింది. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మతం పేరిట ప్రజలను విభజిస్తూ, అదే సమయంలో అదాని, అంబాని వంటి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న తీరును, . ప్రత్యేక హోదాతోపాటు, విభజన హామీలను అమలు చేయకుండా రాష్ట్రానికి ద్రోహంచేస్తున్నా టిడిపి-జనసేన, వైసిపిలు బిజెపిని బలపరుస్తున్న తీరును వక్తలు వివరించారు. బిజెపిని, దానికి మద్దతిస్తున్న టిడిపి-జనసేన కూటమిని, నిరంకుశ వైసిపిలను ఓడించాలన్న తీర్మానాన్ని సదస్సు హర్షధ్వానాలతో ఏకగ్రీవంగా ఆమోదించింది. రాష్ట్రంలో బిజెపిని ఓడించడమంటే, దానికి కొమ్ముకాస్తున్న టిడిపి-జనసేన కూటమి, నిరంకుశ వైసిపిని ఓడించడమే. రాష్ట్రం కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం, సామాజిక న్యాయం కోసం, మత సామరస్యం కోసం వామపక్ష లౌకిక శక్తులను బలపర్చాలని ఈ సదస్సు రాష్ట్ర ప్రజానీకానికి విజ్ఞప్తి చేసింది.

8

చదువులకు ప్రోత్సాహమే మా లక్ష్యం

- సిఎం వైఎస్ జగన్
- కల్యాణమస్తు - షాదీ తోఫా లబ్ధిదారులకు నిధులు జమ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైఎస్‌ఆర్ కల్యాణమస్తు - వైఎస్‌ఆర్ షాదీ తోఫా కింద అక్టోబరు - డిసెంబరు త్రైమాసికంలో వివాహం చేసుకున్న 10,132 జంటల ఖాతాల్లో రూ.78.53 కోట్లు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి జమ చేశారు. క్యాంపు కార్యాలయంలో మంగళవారం బటన్ నొక్కిన అనంతరం ఆయన మాట్లాడారు. పిల్లల చదువులను ప్రోత్సహించే లక్ష్యంతోనే వధూవరులు ఇద్దరు పదోతరగతి పాసై ఉండాలన్న నిబంధన పెట్టామని ఆయన అన్నారు. ఇది సత్ఫలితాలిస్తోందన్నారు. కచ్చితంగా వధువుకు 18 సంవత్సరాలు, వరునికి 21 సంవత్సరాల వయసు ఉండాలని, 18 సంవత్సరాల కంటే ముందు పెళ్లి జరిగితే ఈ స్కీమ్‌కు అర్హత రాదన్నారు. మరో వైపు ఇంటర్‌మీడియట్ చదువుకు ప్రభుత్వం అమ్మఒడి పథకం కింద సహాయం అందిస్తామని సిఎం వెల్లడించారు. ఇంటర్ పూర్తయిన తర్వాత పూర్తిఫీజు రీయంబర్స్‌మెంట్‌ను విద్యా దీవెన కింద ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. పిల్లల బోర్డింగ్, లాడ్జింగ్ కోసం వసతి దీవెన కార్యక్రమం కింద డిగ్రీ, ఇంజనీరింగ్‌వంటి కోర్సులు చదివే వారికి ఆ విద్యాసంవత్సరంలో ప్రతి ఏప్రిల్‌లో ఒక్కొక్కరికి రూ.20 వేల వరకు ఇస్తున్నట్లు తెలిపారు. కుటుంబంలో తల్లి చదువుకుని ఉంటే ఆ తర్వాత తరంలో వచ్చే పిల్లలు ఆటోమేటిక్‌గా చదువుల బాట పడతారన్నారు. భవిష్యత్తులో కుటుంబాల తలరాతలు మారాలన్నా, మంచి జీతాలతో ఉద్యోగాలు రావాలన్నా, మంచి చదువులు మన చేతుల్లో ఉంటే మన తలరాతలు మారే ఆస్తి మన చేతుల్లోనే ఉంటుందన్నారు. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో సర్టిఫికెట్ అవసరం లేకుండా గ్రామ సచివాలయాల్లోనే మ్యారేజ్ సర్టిఫికెట్ ఇచ్చేటట్లు మార్పు చేసినట్లు, ప్రతి ఒక్కరికీ ఈ పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. గతంలో ఎస్‌సిలకు రూ.40వేలకే పరిమితమైన పథకాన్ని లక్ష రూపాయల వరకు తీసుకుపోయామని, అదే కులాంతర వివాహమైతే రూ.1.20 లక్షల వరకు పెంచామని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గతంలో ఎస్‌టిలకు రూ.50 వేలు ఉంటే, దాన్ని లక్ష వరకు పెంచామని చెప్పారు. వికలాంగులకు రూ.1.50లక్షల వరకు పెంచామని, వాళ్ల కుటుంబాల్లో తల్లిదండ్రులు ఏ ఒక్కరూ అప్పుల పాలయ్యే పరిస్థితి రాకూడదని సబ్‌స్టాన్షియల్ అమౌంట్ పెంచి ఇస్తున్నట్లు సిఎం వెల్లడించారు. ఇంతవరకు 56,194 జంటలకు, వారి కుటుంబాలకు రూ.427 కోట్లు కేటాయించామని, ఒక్కో పథకానికి పిల్లల చదువులను ప్రోత్సహిస్తూ ముందడుగు వేస్తున్నామని చెప్పారు.

కల్యాణమస్తు, షాదీ తోఫా నిధుల నమూనా చెక్కును అందజేస్తున్న సిఎం జగన్

బిజెపికి గట్టి ఎదురుదెబ్బ

- చండీగఢ్ మేయర్‌గా ఆప్ నేత ఎన్నిక
- రిటర్నింగ్ అధికారికి షోకాజ్ నోటీసులు

కులదీప్‌కు స్వీటు తినిపిస్తున్న ఆప్ నాయకులు

న్యూఢిల్లీ : ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగ విలువలను కాలరాస్తున్న బిజెపికి సర్వోన్నత న్యాయస్థానంలో మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఛండీగఢ్ మేయర్ ఎన్నికలో బిజెపి అభ్యర్థికి అనుకూలంగా రిటర్నింగ్ అధికారి చెల్లని ఓట్లుగా ప్రకటించిన ఎనిమిది ఓట్లను లెక్కించి ఫలితాన్ని వెల్లడించాలని సుప్రీం కోర్టు ఆదేశించడంతో ఆమాద్మీ పార్టీ (ఆప్) అభ్యర్థి కుల్‌దీప్ కుమార్ అసలైన విజేతగా నిలిచారు. రిటర్నింగ్ అధికారి చెల్లని ఓట్లుగా ప్రకటించిన 8 బ్యాలెట్ పత్రాలను పరిశీలించిన కోర్టు ఈమేరకు ఆదేశించింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనీల్ మసీ బిజెపి అభ్యర్థికి అనుకూలంగా బ్యాలెట్ పేపర్‌పై అనవసరమైన గుర్తులు పెట్టి వాటిని చెల్లని ఓట్లుగా ప్రకటించానని ఆ తరువాత అంగీకరించారు. బ్యాలెట్ పత్రాలను టాంపరింగ్ చేసినందుకు అనిల్ మసీని ప్రాసిక్యూట్ చేయాలని సుప్రీం కోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది. ఒక ఎన్నికల రిటర్నింగ్ అధికారిని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి క్రాస్ ఎగ్జామిన్ చేయనుండడం స్వాతంత్ర్యానంతర భారత చరిత్రలో ఇదే మొదటిసారి. ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ అధికార దుర్వినియోగానికి పాల్పడడం ద్వారా ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేందుకు యత్నించిన తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బిజెపి అభ్యర్థి మనోజ్ సోన్‌కర్‌కు అనుకూలంగా ఎన్నికల ఫలితం వచ్చేలా బ్యాలెట్ పత్రాన్ని టాంపరింగ్ చేశారు. ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేస్తూ, క్రిమినల్ చర్యలు ఎందుకు తీసుకోరాదో తెలియచేయాలని మూడు వారాల గడువు ఇచ్చింది. మేయర్ ఎన్నికలో అవకతవకలకు పాల్పడ్డారంటూ రిటర్నింగ్ అధికారి అనీల్ పై కుల్‌దీప్ కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన అనంతరం సుప్రీంకోర్టు పై తీర్పు ఇచ్చింది. కోర్టులో భంగపడినా బిజెపి తీరు మారలేదు. ముగ్గురు ఆప్

మిగతా 2లో

మున్సిపల్ కార్మికులకు బీమా పెంపు

- ప్రభుత్వ ఉత్తర్వులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మున్సిపల్ కార్మికులు 16 రోజులపాటు సమ్మె ద్వారా జరిపిన పోరాటంతో రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ప్రమాద బీమాను పెంచింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై శ్రీలక్ష్మి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయాలన్న మున్సిపల్ కార్మిక సంఘాల డిమాండ్ మేరకు అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ కార్మికులు ప్రమాదంలో చనిపోతే రూ.30 లక్షలు, అంగవైకల్యం పొందితే రూ.20 లక్షలు, పాక్షిక అంగవైకల్యం పొందితే రూ.10 లక్షల ప్రమాద బీమాను ఇచ్చేలా ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల పట్ల ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న ఈ ఉత్తర్వుల పట్ల మున్సిపల్ కార్మికులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి సమక్షంలో వైసిపిలో మళ్లీ చేరిన ఆళ్ల రామకృష్ణారెడ్డి

మళ్లీ వైసిపి కండువా కప్పుకున్న ఆర్‌కె

- జగన్ సమక్షంలో చేరిక

ప్రజాశక్తి- మంగళగిరి (గుంటూరు జిల్లా)

గుంటూరు జిల్లా మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్‌కె) మళ్లీ వైసిపి కుండువా కప్పుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో మంగళవారం ఆ పార్టీలో తిరిగి చేరారు. రామకృష్ణారెడ్డి 2023 డిసెంబర్ 11న ఎమ్మెల్యే పదవికి, వైసిపికి రాజీనామా చేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వైఎస్ షర్మిల ప్రమాణ స్వీకారం రోజున ఆ పార్టీలో చేరారు. రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి, వి.విజయసాయిరెడ్డి జరిపిన మంతానాల ఫలితంగా తిరిగి వైసిపి గూటికి చేరినట్లు సమాచారం.

'ఈనాడు' ఆఫీసుపై దాడి

- కర్నూలులో ఎమ్మెల్యే కాటసాని అనుచరుల దాష్టీకం

ప్రజాశక్తి- కర్నూలు క్రైం

కర్నూలు నగరంలోని ఈనాడు పత్రిక ప్రాంతీయ కార్యాలయంపై పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అనుచరులు మంగళవారం సాయంత్రం రాళ్ల దాడికి పాల్పడ్డారు. రాజ్ థియేటర్ సమీపంలోని పత్రికా కార్యాలయం వద్దకు ఆటోలు, కార్లలో వందల మంది వచ్చి హల్‌చల్ చేశారు. కార్యాలయ బోర్డును, కిటికీలను, అద్దాలను ధ్వంసం చేశారు. కార్యాలయ తాళాలను బద్దలు కొట్టేందుకు యత్నించారు. ఈనాడు పత్రిక ప్రతులను దహనం చేశారు. తమ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా కథనం ప్రచురించారంటూ ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. దాడి సమయంలో వైసిపి జెండాలు చేతబట్టి జై జగన్, జై కాటసాని అంటూ నినాదాలు చేశారు. దీనిపై పోలీసులను సంప్రదించగా, తమకు ఇంతవరకు ఎటువంటి ఫిర్యాదూ అందలేదని సిఐ ఇంతియాజ్ బాష తెలిపారు.

ఎమ్మెల్యే కాటసాని అనుచరుల దాడిలో ధ్వంసమైన ఈనాడు కార్యాలయం బోర్డు

3 రాజ్యసభ స్థానాలు ఏకగ్రీవం

- రాష్ట్రంలోని 11 స్థానాలు వైసిపివే

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రం నుంచి జరిగిన మూడు రాజ్యసభ స్థానాలకు వైసిపి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజ్యసభకు పోటీ చేసేందుకు సరిపడా ఎమ్మెల్యేల సంఖ్య టిడిపి వద్ద లేకపోవడంతో పోటీ నుంచి విరమించుకుంది. ఈ మేరకు వైసిపి అభ్యర్థులు వైవి సుబ్బారెడ్డి, మేడా రఘునాథ్‌రెడ్డి, గొల్ల బాబురావు ఏకగ్రీవమైనట్లు రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి విజయరాజు మంగళవారం ప్రకటించారు. దీంతో రాష్ట్రానికి రాజ్యసభ నుంచి వుండే 11 రాజ్యసభ స్థానాలను వైసిపి క్లీన్ స్వీప్ చేసినట్లయింది. తాజా ఎన్నికలతో రాజ్యసభలో టిడిపికి ప్రాతినిధ్యం లేకుండా పోయింది. పార్టీ ఏర్పడిన 41 ఏళ్ల తర్వాత రాజ్యసభలో టిడిపి సభ్యులు లేని పరిస్థితి వచ్చింది.

సుప్రీం మార్గదర్శకాలు పాటించరా?

- ఎస్‌జిటి పోస్టులపై ప్రభుత్వానికి హైకోర్టు ప్రశ్న

ప్రజాశక్తి-అమరావతి

స్పెషల్ గ్రేడ్ టీచర్ (ఎస్‌జిటి) పోస్టులకు బిఇడి అభ్యర్థులను అనుమతించిన ప్రభుత్వ తీరుపై హైకోర్టు పలు ప్రశ్నలు సంధించింది. ఈ చర్య సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధం కాదా? విద్యా విధానంలో మార్పు పేరుతో చిన్న పిల్లలపై ప్రయోగాలు చేయడమే అవుతుంది కాదా? ఈ చర్యను ప్రభుత్వం ఎలా సమర్థించుకుంటుది? అని ప్రశ్నించింది. ప్రభుత్వం తరపున ఎజి ఎస్ శ్రీరామ్ కల్పించుకుని కౌంటర్ వేసేందుకు గడువు కావాలని కోరడంతో విచారణను బుధవారానికి వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ రావు రఘునందన్‌రావుతో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశాలిచ్చింది. ఎస్‌జిటి పోస్టులకు బిఇడి అభ్యర్థులను అనుమతించడం సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధమంటూ గుంటూరు జిల్లాకు చెందిన బూక్యా గోవర్ధన్ సాయి నాయక్, సహా ఐదుగురు, ప్రకాశం జిల్లాకు చెందిన బొల్లా సురేష్ సహా ఇద్దరు దాఖలు చేసిన వ్యాజ్యాలను మంగళవారం బెంచ్ విచారణ జరిపింది.

సీనియర్ న్యాయవాది బి ఆదినారాయణరావు, న్యాయవాది జడా శ్రవణ్ కుమార్ వాదిస్తూ.. ఎస్‌జిటి పోస్టులకు బిఇడి అభ్యర్థులను అనుమతించడం విద్యా హక్కు చట్ట నిబంధనలకు తిలోదకాలివ్వడమేనని అన్నారు. ఆ పోస్టులకు డిఇడి అభ్యర్థులు మాత్రమే అర్హులని, సుప్రీంకోర్టు తీర్పుకు భిన్నంగా ప్రభుత్వ విధానం ఉందన్నారు. జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (ఎన్‌సిటిఇ) గైడ్‌లైన్స్‌కు వ్యతిరేకమన్నారు. దీనిపై ఎజి స్పందిస్తూ.. రాష్ట్ర విద్యా విధానంలో మార్పులు తెచ్చామన్నారు. ఎంపికైన టీచర్లు ఎన్‌సిటిఇ నిర్వహించే ఆరు నెలల బ్రిడ్జ్ కోర్సులో అర్హత సాధించాలనే నిబంధన కూడా ఉందన్నారు. వాదనల తర్వాత హైకోర్టు స్పందిస్తూ.. సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ తర్వాత కూడా ప్రభుత్వం ఆ విధమైన నిర్ణయాలు ఎలా తీసుకుంటుందో బుధవారం జరిగే విచారణలో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

ఐఎల్‌టిడి ఎన్నికల్లో సిఐటియు ఘన విజయం

3

సమగ్రశిక్షా సిబ్బందికి వేతనాల పెంపు పట్ల హర్షం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సమగ్రశిక్షాలో పనిచేసే సిబ్బందికి 23 శాతం పిఆర్‌సిని వర్తింపజేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులివ్వడం పట్ల సమగ్రశిక్షా రాష్ట్ర యూనిటి అధ్యక్షులు సైకం శివకుమారి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఎపిజెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు నేతృత్వంలోని జెఎసి పోరాట ఫలితంగానే సమగ్రశిక్షా ఉద్యోగులకు న్యాయం జరిగిందని అన్నారు. వేతనాలు పెరిగేందుకు సహకరించిన సిఎం జగన్, సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నూజివీడు టిడిపి ఇన్‌ఛార్జిగా పార్థసారథి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఏలూరు పార్లమెంటు పరిధిలోని నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జిగా పెనమలూరు వైసిపి ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి నియామకమయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రానున్న ఎన్నికల్లో సారథిని నూజివీడు టిడిపి అభ్యర్థిగా నిలబెట్టాలని ఆ పార్టీ భావిస్తోంది. ఇప్పటి వరకు నూజివీడు ఇన్‌ఛార్జిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే ముద్రబోయిన వెంకటేశ్వరరావు సోమవారం సిఎం వైఎస్ జగన్‌ను కలిసిన విషయం తెలిసిందే.

సంక్షేమశాఖ ఇన్‌ఛార్జి ఎస్‌ఇ అరెస్టు

- ఇంట్లో రెండున్నర కిలోల బంగారం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిల్లులు మంజూరు చేయడానికి లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన గిరిజన సంక్షేమశాఖ ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజినీర్(ఎస్‌ఇ) కె.జగజ్యోతి నివాసంలో ఎసిబి అధికారులు మంగళవారం సోదాలు నిర్వహించారు. హైదరాబాద్ విజయ్‌నగర్ కాలనీలోని ఆమె కుటుంబం నివాసం ఉంటున్న ఇంట్లో రూ.65 లక్షల నగదు, రెండున్నర కిలోల బంగారం లభ్యమైనట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో ప్లాట్లు, భూముల కొనుగోలుకు సంబంధించిన దస్త్రాలను కూడా ఎసిబి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సోదాల అనంతరం ఆమెను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు.

రేపు 'చలో సెక్రటేరియట్'

- సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్రరాజు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నిరుద్యోగ, యువజన, విద్యార్థి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల నేతృత్వంలో గురువారం చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్రరాజు తెలిపారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. జాబ్ కేలండరును ప్రతి ఏడాదీ విడుదల చేసి ఎపిపిఎస్‌సి ద్వారా ఉద్యోగాల భర్తీ చేస్తామన్న జగన్.. అధికారంలోకి వచ్చాక ఆ మాటలను గాలికొదిలేశారన్నారు. మెగా డిఎస్‌సి వేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 26న అనంతపురంలో జరిగే బహిరంగ సభలో ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతోపాటు రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణిక్యం ఠాగూర్ పాల్గొంటారని తెలిపారు. విశాఖలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గుంటూరు ప్రాంతంలో, అమరావతి రాజధానికి అనుకూలంగా, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఇతర వ్యవసాయ సమస్యలకు సంబంధించి జంగారెడ్డి గూడెం బహిరంగ సభలను పిసిసి ఏర్పాటు చేస్తోందన్నారు. ఈ బహిరంగ సభలకు కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతోపాటు కర్ణాటక, తెలంగాణ ముఖ్యమంత్రులు పాల్గొంటారని తెలిపారు. ఈ నెల 23న పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల నేతృత్వంలో ఆంధ్రరత్న భవన్‌లో అఖిలపక్ష భేటీని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వళి, మీడియాసెల్ ఛైర్మన్ తులసిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్స్ జంగా గౌతమ్, సుంకర పద్మశ్రీ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే మెరుపు సమ్మె

- ఎన్నికల విధుల బహిష్కరణకు వెనకాడబోం
- బకాయిల కోసం కలెక్టరేట్ల వద్ద ఉద్యోగ, ఉపాధ్యాయుల ధర్నా

కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి కలెక్టరేట్‌కు నిరసన ప్రదర్శన చేపట్టిన ఎపిజెఎసి నాయకులు

ప్రజాశక్తి- యంత్రాంగం

బకాయిల చెల్లింపు, సిపిఎస్ రద్దు, పిఆర్‌సి, డిఎ బకాయిల చెల్లింపు వంటి సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే మెరుపు సమ్మెకు దిగుతామని ప్రభుత్వాన్ని ఎపి జెఎసి నేతలు హెచ్చరించారు. అవసరమైతే ఎన్నికల విధులను బహిష్కరిస్తామని తేల్చి చెప్పారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జెఎసి ఆధ్వర్యాన రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించి, కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహించారు. చలో విజయవాడను విజయవంతం చేయాలని కోరారు.

ఏలూరులోని జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి ఫైర్ స్టేషన్ సెంటర్ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి, అక్కడే ధర్నా చేపట్టారు. జెఎసి రాష్ట్ర కార్యదర్శి డి.వేణుమాధవ్ మాట్లాడుతూ.. ఈ నెల 27న చలో విజయవాడ కార్యక్రమాన్ని ఉద్యోగులు విజయ వంతం చేయాలని కోరారు. అయినప్పటికీ ప్రభుత్వం దిగి రాకపోతే మెరుపు సమ్మె చేపట్టడంతోపాటు రానున్న ఎన్నికల్లో ఎన్నికల విధులు బహిష్కరించడానికి కూడా వెనుకాడమని హెచ్చరించారు. చిత్తూరులో కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నానుద్దేశించి ఎపి జెఎసి రాష్ట్ర కార్యదర్శి విజయకుమార్ మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం మొద్దనిద్ర పోతోందని విమర్శించారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

గుంటూరు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నాకు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు సంఘీభావం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగ సంఘాలతో సానుకూల ధోరణితో చర్చలు జరిపి, సమస్యలు పరిష్కరించాలని కోరారు. మూడేళ్ల నుండి సరెండర్ లీవులు పెండింగ్‌లో ఉన్నాయని, పిల్లల పెళ్లిళ్లు ఇతర అవసరాల కోసం దాచుకున్న డబ్బులు కూడా ఇవ్వలేదన్నారు.

శ్రీకాకుళంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర సహాధ్యక్షులు చౌదరి పురుషోత్తంనాయుడు పాల్గొన్నారు. విజయనగరంలో జడ్‌పి కార్యాలయం నుంచి ఎత్తు బ్రిడ్జి, ఆర్‌అండ్‌బి జంక్షన్ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడే ధర్నా చేపట్టారు. జెఎసి రాష్ట్ర ఉపాధ్యక్షులు డివి రమణ మాట్లాడారు. పార్వతీపురంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. నెల్లూరులో రాష్ట్ర జెఎసి వైస్ ఛైర్మన్, ట్రెజరీ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు శోభన్ బాబు మాట్లాడుతూ..ఉద్యోగులుగా తాము ప్రభుత్వాన్ని గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని, తమకు రావాల్సిన న్యాయమైన వాటిని కేటాయించాలని కోరుతున్నామని తెలిపారు. ఒంగోలు కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా నిర్వహించారు. కడపలో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. విశాఖ కలెక్టరేట్ ఆవరణలోని ఎన్‌జిఒ కార్యాలయం ఎదుట నిరసన సభ నిర్వహించారు. కాకినాడలో ధర్నా చౌక్ వద్ద మహాధర్నా నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లాలో మధ్యాహ్న భోజన సమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.కర్నూలు, అనంతపురం కలెక్టరేట్ల ఎదుట ధర్నా నిర్వహించారు.

ఆర్‌టిసిలోని అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిఎస్‌ఆర్‌టిసిలోని అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు డిమాండ్ చేశారు. విజయవాడలోని ఎపిఎస్‌ఆర్‌టిసి కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన అవుట్‌సోర్సింగ్, అద్దె బస్సులు, ఆన్‌కాల్ డ్రైవర్స్ విస్తృతస్థాయి సమావేశం మంగళవారం జరిగింది. ఎపిఎస్‌ఆర్‌టిసి కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సి భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిహెచ్ నర్సింగరావు మాట్లాడారు. ఎపిఎస్‌ఆర్‌టిసిలో అసంఘటిత రంగ కార్మికులు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని అన్నారు. కనీస వేతనాలు అమలుకావడం లేదన్నారు. అలాగే పిఎఫ్, ఇఎస్‌ఐ, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, చట్ట ప్రకారం వారాంతపు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అవుట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి తక్షణమే యూనియన్ నాయకులతో యజమాన్యం చర్చించాలన్నారు. ఎపిఎస్‌ఆర్‌టిసిలో కార్మిక చట్టాలు అమలుకాకపోవడం శోచనీయమని అన్నారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. అవుట్‌సోర్సింగ్, అద్దె బస్సు కార్మికులకు, ఆన్‌కాల్ డ్రైవర్లకు కార్మిక చట్టాలను అమలు చేయాలన్నారు. కార్మికశాఖ ఇచ్చిన జిఓల ప్రకారం కాకుండా ఆర్థిక మంత్రిత్వశాఖ ఇచ్చిన జిఓ ప్రకారం వేతనాలివ్వాలని డిమాండ్ చేశారు. అలాగే థర్డ్ పార్టీ విధానాన్ని రద్దుచేసి ఆర్‌టిసి యాజమాన్యమే నేరుగా వేతనాలు చెల్లించాలని, హెచ్‌ఆర్ పాలసీని అమలు చేయాలని, కనీస వేతనాలు ఇవ్వాలని, పారిశుధ్య కార్మికులకు వారాంతపు సెలవులివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అవుట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ వి తులసీరామ్, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు జిలానీ బాషా, అధ్యక్షులు సిహెచ్ సుందరయ్య, ప్రధాన కార్యదర్శి ఎం అయ్యప్పరెడ్డి, నాయకులు జె దివాకర్, దొర పాల్గొన్నారు.

ఈనాడు ఆఫీసుపై దాడి అనాగరికం

- నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి- కర్నూలు క్రైం/అమరావతి బ్యూరో

కర్నూలు నగరంలోని ఈనాడు పత్రిక ప్రాంతీయ కార్యాలయంపై దాడి అనాగరికమని పలువురు పేర్కొన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

సిపిఎం ఖండన

ఈనాడు పత్రిక కర్నూలు ప్రాంతీయ కార్యాలయంపై వైసిపి ఎమ్మెల్యే అనుచరుల దాడిని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. పత్రికా కార్యాలయాలపైనా, పాత్రికేయులపైనా భౌతిక దాడులకు పూనుకోవడం అనాగరికమని పేర్కొన్నారు. ఆదివారం నాడు రాప్తాడులో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌ను కొట్టడం, మంగళవారం కర్నూలులో ఈనాడు కార్యాలయంపై దాడి చేయడం పాలక పార్టీ నిరంకుశత్వానికి నిదర్శనమని తెలిపారు. ఈ ధోరణి మార్చుకోకపోతే ప్రజాప్రతిఘటనను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. దాడికి గురైన ఈనాడు ప్రాంతీయ కార్యాలయాన్ని సిపిఎం కర్నూలు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ, నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి ఆనందబాబు పరిశీలించారు. రాష్ట్రంలో రౌడీ రాజ్యం నడుస్తోందని విమర్శించారు. ఈ దాడిని సిపిఎం కర్నూలు జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ ఒక ప్రకటనలో ఖండించారు. ఎమ్మెల్యే కబ్జాలకు పాల్పడకుంటే న్యాయపరంగా కోర్టు ద్వారా ఈనాడు మీద కేసు వేసి నిరూపించుకోవచ్చని, భౌతిక దాడులకు పాల్పడడం అరాచకమని పేర్కొన్నారు.

పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నారు : టిడిపి

దాడిని టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి.నాయుడు, సీనియర్ నాయకులు రాంపుల్లయ్య యాదవ్ వేర్వేరు ప్రకటనల్లో తీవ్రంగా ఖండించారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేసి పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నారని విమర్శించారు.

ప్రజాస్వామ్యంపై దాడి : షర్మిల

దాడి అమానుషమని పిసిసి అధ్యక్షురాలు షర్మిల అన్నారు. ఈ దాడిని, ఇటీవల అనంతపురం జిల్లా రాప్తాడులో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై దాడిని ఆమె ఖండించారు. పత్రికా కార్యాలయాలపైనా, పత్రికా ప్రతినిధులపైనా దాడి అంటే ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని పేర్కొన్నారు.

వైసిపి దమనకాండను నిరసించాలి : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

రాష్ట్రంలో జర్నలిస్టులపై వైసిపి ప్రభుత్వం చేస్తున్న దమనకాండను నిరసించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ కోరారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి అరాచక పాలనకు అడ్డులేకుండా పోతుందనేందుకు కర్నూలులో ఈనాడు కార్యాలయంపై జరిగిన దాడి మరోసారి రుజువు చేస్తోందన్నారు. తక్షణమే ఈనాడుపై దాడికి పాల్పడ్డ వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

విధ్వంసాలతో మీడియాను బెదిరించలేరు : ఎపిడబ్ల్యుజెఎఫ్

ఈనాడు కార్యాలయంపై పాణ్యం ఎమ్మెల్యే అనుచరులు దాడి చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండించాయి. ఈ మేరకు ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ వెంకట్రావు, జి ఆంజనేయులు, ఎపిబిజెఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి శ్రీనివాసరావు, కోశాధికారి కె మునిరాజు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దాడి అనుమానుషమని ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.మద్దిలేటి, జిల్లా కన్వీనర్ కె.నాగేంద్ర పేర్కొన్నారు. కర్నూలులో దాడికి గురైన ఈనాడు కార్యాలయాన్ని ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులు ఐవి.సుబ్బారావు సందర్శించారు.

ఈనాడు కార్యాలయం దాడి రాజ్యాంగంపై దాడినే : సాహితీ స్రవంతి

ఈనాడు కార్యాలయంపై దాడి రాజ్యాంగం కల్పించిన భావప్రకటనా స్వేచ్ఛపై దాడి అని ఈ దాడిని తీవ్రంగా ఖండించాలని సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు కెంగార మోహన్, సత్యరంజన్ పేర్కొన్నారు.

చేతి వృత్తిదారులకు ఆర్థిక భవిష్యత్తు

- కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్

సమావేశంలో మాట్లాతున్న నిర్మలా సీతారామన్

ప్రజాశక్తి - నరసాపురం

చేతి వృత్తిదారులకు ఆర్థిక భవిష్యత్తు కల్పించాలనే లక్ష్యంతో చేసిన ఆలోచనే పిఎం విశ్వకర్మ యోజన అని, రిజిస్ట్రేషన్లలో దేశంలో ఆంధ్రప్రదేశ్, రాష్ట్రంలోని పశ్చిమగోదావరి జిల్లా మొదటి స్థానంలో ఉందని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలంలో కేంద్ర మంత్రి దత్తత గ్రామమైన పెద్దమైనవానిలంక (పిఎం లంక) గ్రామాన్ని ఆమె మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పిఎం విశ్వకర్మ యోజన సమావేశంలో ఆమె మాట్లాడుతూ....చేతివృత్తిదారుల్లో నైపుణ్యం పెంచేందుకు శిక్షణ, శిక్షణా కాలం రోజుకు రూ.500 చొప్పున స్టయిఫండ్ ఇవ్వడంతో పాటు రూ.15 వేలు విలువైన నాణ్యమైన టూల్‌కిట్‌ను కూడా అందజేస్తామన్నారు. సముద్రపు నీరు గ్రామంలోకి చొచ్చుకురాకుండా ప్రపంచంలోనే ఉత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో ప్రాజెక్ట్ అమలు చేయనున్నట్లు తెలిపారు. దీనికి పర్యావరణ శాఖ అనుమతులు లభించాయని, త్వరలోనే టెండర్లు పిలిచి సిఎస్‌ఆర్ ఫండ్స్ ద్వారా ఈ సంవత్సరంలోనే పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. తక్కువ కాలంలో 1,500 మందికి నైపుణ్య శిక్షణను ఇచ్చి సర్టిఫికెట్లు అందజేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ.. నరసాపురం నియోజకవర్గంలో ప్రత్యక్షంగా, పరోక్షంగాను 25 వేల మంది లేసు అల్లికలపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ఎస్.రావత్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ, ఆర్థిక శాఖ కార్యదర్శి కెవిఎస్ సత్యనారాయణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు

కేంద్ర మంత్రి చురకలు

పిఎం లంకలో మళ్లీ నల్లీక్రీక్ పనులు ఆగిపోయాయని స్థానిక మత్స్యకారుడు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లగా కారణం ఏమిటని ఆమె ఆరా తీశారు. రాష్ట్ర పరిధిలో పని ఆగిపోతే వారిని ఎందుకు నిలదీయడం లేదని మత్స్యకారుడిని ప్రశ్నించారు. దీంతో పక్కనే ఉన్న స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు, ఆర్థిక మంత్రి బుగ్గన ఇబ్బందిపడ్డారు. గ్రామ సర్పంచ్ కొల్లాటి కనకదుర్గ మాట్లాడుతూ.. చాలామందికి ఇళ్లు లేవని చెప్పగా... మీ రాష్ట్ర ఆర్థిక మంత్రిని అడగండి అంటూ బుగ్గనను చూపించారు. ఎందుకు ఇళ్లు ఇవ్వలేదో పరిశీలిస్తానని కలెక్టర్ చెప్పగా ఆయనపైనా నిర్మలా సీతారామన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చేనెల ఐదో తేదీలోపు అర్హులైన లబ్ధిదారుల జాబితా తనకు పంపాలని ఆదేశించారు.

ఉపాధి హామీ ద్వారా 100 రోజుల పని దినాలు

- 5 జిల్లాలపై ప్రత్యేక దృష్టి
- తాగునీటి సమస్య లేకుండా చర్యలు
- సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి కుటుంబానికీ 100 రోజులు పనిదినాలు కచ్చితంగా కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో ఉపాధి హామీ పథకం, తాగునీరు అంశాలపై పంచాయతీరాజ్‌శాఖ అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ.. కరువు ప్రభావిత జిల్లాలు సహా ఇతర జిల్లాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా పెద్దయెత్తున ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సత్యసాయి, వైఎస్‌ఆర్ కడప, అనంతపురం, ప్రకాశం, పల్నాడు జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మిగతా జిల్లాల్లో ఉపాధి పనులు ఎక్కువ నిర్వహించేందుకు ఎక్కడ అవకాశం ఉందో పరిశీలించి, ఆ ప్రకారం సెల్ఫ్ ఆఫ్ ప్రాజెక్టులు రూపొందించాలన్నారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఆయా గృహాలు నిర్మించుకునేందుకు ఉపాధి హామీ కింద 90 రోజులు పని దినాలను కల్పిస్తున్నందున వివిధ గృహ నిర్మాణాలు వేగవంతమయ్యేలా చూడాలన్నారు.

అలాగే గ్రామ సచివాలయాల భవనాలు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. వేసవి దృష్ట్యా రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వీటితోపాటు జల్‌జీవన్ మిషన్ పనులపైనా సమీక్షించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్, ఆ శాఖ కమిషనరు ఎ సూర్యకుమారి, ఇఎన్‌సిలు బి బాలూనాయక్, ఆర్‌వి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సిఎస్‌తో కేంద్ర ఎంఎస్‌ఎంఇ శాఖ కార్యదర్శి భేటీ

సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డితో కేంద్ర ఎంఎస్‌ఎంఇ శాఖ కార్యదర్శి ఎస్‌సిఎల్ దాస్ సచివాలయంలో మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎంఎస్‌ఎంఇ రంగానికి సంబంధించి అమలు చేస్తున్న పలు ప్రాజెక్టుల గురించి చర్చించారు. ఈ భేటీలో రాష్ట్ర చేనేత జౌళిశాఖ ముఖ్య కార్యదర్శి సునీత పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మె చారిత్రాత్మకం

- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింగరావు
- సమ్మె ఒప్పందాలపై జిఓ ఇవ్వాలి : సుబ్బరావమ్మ

రాష్ట్ర కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బరావమ్మ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంగన్‌వాడీ ఉద్యోగులు 42 రోజులపాటు సమ్మె చేపట్టిన సందర్భంగా ప్రభుత్వం జరిపిన చర్చల్లో చేసుకున్న ఒప్పందాలపై జిఓ ఇవ్వాలని, ఎఫ్‌ఆర్‌ఎస్ రద్దు చేయాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ తీర్మానించింది. మంగళవారం ఉదయం విజయవాడ బాలోత్సవ భవన్లో యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం జి బేబీరాణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ.. అంగన్‌వాడీల సమ్మె చారిత్రాత్మకం, అభినందనీయమని తెలిపారు. వందశాతం ఉద్యోగులు ఒకేతాటిపై నిలబడి పోరాడటం రాష్ట్ర కార్మికవర్గంలో మంచి స్ఫూర్తిని నింపిందని పేర్కొన్నారు. ప్రభుత్వం మెడలు వంచి డిమాండ్లు సాధించుకున్నారని పేర్కొన్నారు. సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేసినా అంగీకరించని అంగన్‌వాడీల చైతన్యం మరువలేనిదని అన్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ మాట్లాడుతూ.. ఒప్పందాలపై వెంటనే జిఓ, 42 రోజుల సమ్మెకాలానికి వేతనాలివ్వాలని కోరారు. పోరాట కాలంలో ఎదుర్కొన్న ఇబ్బందులు, సమస్యలు, పోరాటం జరిగిన తీరును బేబీరాణి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళా తెలంగాణ కమిటీ నాయకులు జ్యోతి, యూనియన్ రాష్ట్ర నాయకులు సుప్రజ, రోజా, నాగశేషు, లక్ష్మీదేవి, శ్రీదేవి, చంద్రావతి, విజయలక్ష్మి, రేఖ, రేణుక, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

బెలూన్లను ఎగురవేస్తున్న ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా, ఎంపి సంజీవ్‌కుమార్, విద్యాసంస్థ చైర్మన్ రంగనాథ్, డైరెక్టర్ సోమయాజులు

త్రిపుల్ ఐటి డిఎం జాతికి అంకితం

- ఐఐటి, ఐఐఎస్ఇఆర్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన మోడీ
- దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలి : ఉపముఖ్యమంత్రులు అంజాద్, నారాయణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్, శ్రీకాళహస్తి

కర్నూలులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ (త్రిపుల్ఐటి డిఎం), తిరుపతి ఏర్పేడు సమీపంలో నెలకొల్పిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఈఆర్)ను వర్చువల్ విధానం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంగళవారం ప్రారంభించారు. ఈ రెండు సంస్థలను ఆయన జాతికి అంకితం చేశారు. కర్నూలులో త్రిపుల్ఐటి డిఎం ప్రారంభోత్సవం సందర్భంగా పాల్గొన్న ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా మాట్లాడుతూ.. వెనుకబడిన ప్రాంతంలో ఏర్పాటు చేసిన ట్రిపుల్ఐటి డిఎం విద్యాసంస్థ రానున్న కాలంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా ర్యాంకింగ్స్‌లో ఈ విద్యాసంస్థకు ఉత్తమ ర్యాంకు వచ్చేలా అధ్యాపకులు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకున్నామని, అవసరమైతే మరిన్ని చర్యలు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఎంపి డాక్టర్ సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ.. ఈ విద్యాసంస్థ అభివృద్ధికి తన వంతుగా సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యాసంస్థ ఎదుట జాతీయ జెండా రంగులతో కూడిన బెలూన్లను ఎగురవేశారు. విద్యాసంస్థ చైర్మన్ ప్రొఫెసర్ రంగనాథ్, డైరెక్టర్ ప్రొఫెసర్ సోమయాజులు, డిఆర్‌ఓ మధుసూదన్ రావు ప్రొఫెసర్లు, బోధనేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి ఐఐటి, ఐజర్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ.. రెండు విద్యా సంస్థలకు 895 ఎకరాలను వేర్వేరుగా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. కార్యక్రమంలో తిరుపతి ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ కెఎన్ సత్యనారాయణ, ఐఐఎస్ఇఆర్ డైరెక్టర్ శంతాను భట్టాచార్య పాల్గొన్నారు.

కుటుంబ ఒత్తిడితోనే మళ్లీ వైసిపిలోకి ఆర్‌కె

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ నుంచి మళ్లీ వైసిపిలో చేరడం వెనుక కుటుంబ సభ్యుల ఒత్తిడి ఎక్కువగా ఉన్నట్టు తెలిసింది. ఆయన రాజీనామా తరువాత మంగళగిరిలో వైసిపికి గడ్డు పరిస్థితులు ఏర్పడ్డాయి. పదేళ్ల పాటు ఎమ్మెల్యేగా పనిచేసిన రామకృష్ణారెడ్డి పార్టీని వీడడం వల్ల పార్టీలో ఆయన అనుయాయులు అయోమయంలో పడ్డారు. ఆయన స్థానంలో ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవికి ఇన్‌ఛార్జి బాధ్యతలను వైసిపి అధిష్టానం అప్పగించారు. ఆర్‌కె వెంటనే కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ జిల్లా సమన్వయకర్తగా ఉన్న రాజ్యసభ సభ్యులు అయోధ్యరామిరెడ్డికి ఈ పరిణామం మింగుడుపడలేదు. ఆయన మంగళగిరిలో పార్టీ నేతల మధ్య సమన్వయంలో చాలా ఇబ్బంది పడ్డారు. ఈ పరిస్థితుల్లో జిల్లా సమన్వయకర్తగా ఉన్న ఆయన సోదరుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డిని పార్టీ బాధ్యతల నుంచి తప్పించారు. ఆయన బావ మాజీ ఎంపి మోదుగుల వేణుగోపాలరెడ్డికి ఉమ్మడి జిల్లాలో ఏదో స్థానం నుంచి పోటీకి అవకాశం ఇస్తారని భావించినా ఇంతవరకు ఆయనకు కనీసం సిఎం జగన్ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. దీంతో, సిఎం జగన్‌తో అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్న అయోధ్యరామిరెడ్డి కుటుంబంలో ఏర్పడిన రాజకీయ సంక్షోభం నేపథ్యంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారాయి. కాంగ్రెస్ నుంచి ఆర్‌కె పోటీ చేస్తే మంగళగిరిలో వైసిపికి నష్టం జరుగుతుందని భావించిన అధిష్టానం ఆయనపై కుటుంబ సభ్యుల ద్వారా ఒత్తిడి పెంచినట్లు సమాచారం. దీంతో, ఆయన తిరిగి వైసిపిలోకి వచ్చారని ప్రచారం జరుగుతోంది. అవకాశం ఉంటే ఉమ్మడి జిల్లాలో ఏదో ఒక స్థానం నుంచి పోటీకి అవకాశం లేదా మరో రూపంలో పదవి ఇస్తామని సిఎం జగన్ హామీ ఇచ్చినట్టు తెలిసింది. దీంతో, ఆయన మెత్తపడ్డట్టు సమాచారం.

స్కిల్ డెవలప్‌మెంట్ జిఎంకు సిఎం అభినందనలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

స్కిల్ డెవలప్‌మెంట్ జనరల్ మేనేజర్ గోపినాథ్ యాదవ్‌ను సిఎం అభినందించారు. మంగళవారం తన పుట్టినరోజు సందర్భంగా సిఎం క్యాంపు కార్యాలయంలో జగన్‌మోహన్‌రెడ్డిని గోపినాథ్ కలిశారు. పుష్పగుచ్ఛం అందించారు. గోపినాథ్ అనంతపురం జిల్లా జగనన్న సచివాలయ కన్వీనర్లు, మరియు గృహ సారధుల కన్వీనర్‌గానూ ఉన్నారు.

మిలాన్ వేడుకల్లో భాగంగా డ్యాన్స్‌లతో ఆకట్టుకున్న నేవీ స్కూలు విద్యార్థులు

ఆకట్టుకున్న మిలాన్ ఫుల్ డ్రెస్ రిహార్సల్స్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

నావికాదళాల మధ్య స్నేహపూర్వక వాతావరణం, వృత్తిపరమైన సహకారాన్ని పెంపొందించుకునే క్రమంలో భాగంగా విశాఖ తూర్పు నౌకాదళం వేదికగా జరుగుతున్న మిలాన్ 12వ ఎడిషన్ హార్బర్ ఫేజ్‌లో మంగళవారం నిర్వహించిన ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ వీక్షకులను ఆకట్టుకున్నాయి. సముద్రంలో బాంబింగ్‌తో ప్రారంభమైన ఈ ఎయిర్ డెమోన్‌స్ట్రేషన్ వేడుకలు పాంథర్ ఫార్మింగ్, హాక్ జెట్ విన్యాసాలు, చేతక్ హెలికాప్టర్ల ప్రదర్శనలతో ఆద్యంతం అద్భుతంగా కొనసాగాయి. ఎఎల్‌హెచ్ 3, యుహెచ్3హెచ్ వైమానిక విమానాల ప్రదర్శనలూ ఆకట్టుకున్నాయి. మార్కోస్ ద్వారా వేల అడుగుల ఎత్తు నుంచి ప్యారాచూట్ సాయంతో జాతీయ పతాకాన్ని ఎగురవేయడం పలువురిని సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. దేశంలోనే మొట్టమొదటి సారిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన తేజస్ విమానాల ప్రదర్శనతో మంగళవారం నాటి సెషన్ ముగిసింది. వేడుకల్లో భాగంగా నేవీ చిల్డ్రన్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన కలర్స్ ఆఫ్ లైఫ్ నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మిలాన్ 2024లో పాల్గొనే దేశాల జెండాలతో ప్రారంభమైన కవాతులో ఇండియన్ రక్షక దళాలు పాల్గొన్నాయి. బంగ్లాదేశ్, ఫ్రాన్స్, ఇండోనేషియా, ఇరాన్, మలేషియా, మారిషస్, మయన్మార్ నేవీ బృందాలూ కవాతు చేపట్టాయి. అనంతరం నిర్వహించిన లేజర్ షో వీక్షకులను మంత్రముగ్ధులను చేసింది. వేడుకల్లో తూర్పు నౌకాదళ వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్, విశాఖ సిటీ పోలీసు కమిషనర్ ఎ.రవిశంకర్ పాల్గొన్నారు. వేడుకల్లో ప్రధానమైన ఇంటర్నేషనల్ సిటీ పరేడ్ గురువారం జరగనుంది.

బిజెపికి గట్టి ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

కౌన్సిలర్లను ప్రలోభాల ఎర వేసి మంగళవారం తన వైపు తిప్పుకుంది.

ఆప్ అభినందనలు

సర్వోన్నత న్యాయస్థానం తీర్పుతో మేయర్‌గా ఎన్నికైన కుల్‌దీప్ కుమార్‌కు ఆప్ చీఫ్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అభినందనలు తెలిపారు. భారత ప్రజాస్వామ్యం, గౌరవప్రదమైన సుప్రీం కోర్టు తీర్పు వల్లనే ఇది సాధ్యమైందని సామాజిక మాధ్యమాల్లో ఆయన పోస్టు చేశారు. ప్రజాస్వామ్యంలోని నిష్పాక్షికతను, స్వయంప్రతిపత్తి సంస్థలను ఎలాంటి పరిస్థితుల్లోనైనా పరిరక్షించుకోవాలని ఆయన కోరారు.

శ్రీశైలం ఫారెస్ట్‌కు 37 జింకల తరలింపు

ప్రజాశక్తి - తాళ్లరేవు(కాకినాడ జిల్లా)

కాకినాడలోని ఎన్ఎఫ్‌సిఎల్ గ్రీన్ బెల్ట్ పార్కులో పెంచుతున్న 37 జింకలను నాగార్జున సాగర్‌-శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌కు తరలించినట్లు కోరంగి వన్యప్రాణి విభాగం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్ఎస్ఆర్ వరప్రసాద్ తెలిపారు. ఈ పార్కులో 200 జింకలను పెంచుతున్నామని, సెంట్రల్ జూ అథారిటీ ఆఫ్ ఇండియా అనుమతితో మొదటి విడతగా 37 జింకలను తరలించామని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ టైగర్ పశువైద్యులు అరుణ్ వెస్లీ, తిరుపతి, విశాఖపట్నం జూ పార్కులకు చెందిన వైద్య బృందం ఆధ్వర్యంలో ఈ నెల 16న బొమా టెక్నిక్ ద్వారా వన్యప్రాణులను పట్టుకున్నామని, దేశంలోనే ఇలా పట్టుకోవడం మొదటిసారని తెలిపారు. జింకలను నూరు శాతం సురక్షితంగా తరలించి ఈ నెల 17న శ్రీశైలం టైగర్ రిజర్వు ఫారెస్ట్‌లోకి విడిచి పెట్టామని వివరించారు. ఎన్ఎఫ్‌సిఎల్‌లో నిధుల లేమి కారణంతో సెంట్రల్ జూ అథారిటీ ఆఫ్ ఇండియా జింకల పెంపు అనుమతిని మూడేళ్ల క్రితం రద్దు చేసింది. అప్పటి నుంచి జింకలను తరలించాలని ఎన్ఎఫ్‌సిఎల్ అధికారులు అటవీశాఖ అధికారులకు లేఖ రాశారు. ఈ మేరకు మొదటి విడతగా జింకలను తరలించారు.

భూమిని జాతీయం చేస్తేనే సమప్రాధాన్యం

- చైతన్యవంతమైన సమాజంలో రాజ్య పరిపాలన కష్టం
- రామన్ మెగసెసే అవార్డు గ్రహీత బెజవాడ విల్సన్

ప్రజాశక్తి - ఎఎన్‌యు (గుంటూరు జిల్లా)

పాలకులు తమకు అనుకూలమైన నిర్ణయాలతో పాలన చేస్తూ సమాజంలో అధిక శాతంగా ఉన్న ప్రజలను అణగదొక్కేందుకు విలువలను పతనం చేస్తుంటారని రామన్ మెగసెసే అవార్డు గ్రహీత, సఫాయి కర్మచారి సంఘటన్ కన్వీనర్ బెజవాడ విల్సన్ అన్నారు. మన నిర్లక్ష్యాన్ని, చేతగాని తనాన్ని ఆసరాగా తీసుకొని సమాజాన్ని అట్టడుగు స్థాయిలోకి నెట్టే కుట్రలు సాగుతున్నాయని, భూమిని జాతీయం చేస్తే అందరికీ సమాన ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. 'భారతదేశ ఆర్థికాభివృద్ధి - దేశ నిర్మాణం- అంబేద్కర్ ఆలోచన విధానం' అనే అంశంపై ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ డాక్టర్ అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో రెండ్రోజుల జాతీయ సదస్సు మంగళవారం ప్రారంభమైంది. ప్రారంభ సభకు అంబేద్కర్ చైర్ విభాగాధిపతి ప్రొఫెసర్ వై.అశోక్‌కుమార్ అధ్యక్షత వహించారు. బెజవాడ విల్సన్ కీలకోపన్యాసం చేశారు. విద్య అందరికీ అవసరమని అంబేద్కర్ భావించారని, విద్య ద్వారానే చైతన్యవంతమైన సమాజం నిర్మితమవుతుందన్నారు. చైతన్యవంతమైన సమాజంలో రాజ్య పరిపాలన కష్టసాధ్యంగా భావించిన కొందరు పాలకులు సమాజంలోని విలువలను పతనం చేస్తున్నారని, ఈ కారణంగా దేశానికి ఒక దిశా నిర్దేశం ఇవ్వలేకపోయామని, విలువల పతనాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత అందరిదని చెప్పారు.

రాజ్యం ఎప్పుడూ పెత్తందారుల ఆశలను కాపాడుతుందని విమర్శించారు. వర్సిటీ విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ... బడుగు, బలహీన, పేదవర్గాలు అభ్యున్నతి సాధిస్తేనే దేశ నిర్మాణం జరుగుతుందన్నారు. ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో సామాజిక వివక్ష కొనసాగుతోందని, ఇక్కడి కుల వ్యవస్థను ప్రపంచ దేశాలకు తీసుకెళ్లి అక్కడా కుల సంఘాల పేరుతో అనేక కార్యకలాపాలు చేస్తున్నారని విమర్శించారు. అంబేద్కర్ వారసత్వాన్ని కొనసాగించాల్సిన బాధ్యత నేటి యువత తీసుకోవాలని కోరారు. అనంతరం సదస్సు సావనీర్ విడుదల చేశారు. బెజవాడ విల్సన్‌ను వర్సిటీ అడ్జంక్ట్ ఫ్యాకల్టీగా నియమిస్తున్నట్లు విసి ప్రకటించారు. సదస్సులో రిజిస్ట్రార్ బి.కరుణ, దూరవిద్య కేంద్రం డైరెక్టర్, అధ్యాపక సంఘం అధ్యక్షులు డాక్టర్ బి.నాగరాజు, సిడిసిడీన్ ఆచార్య కె.మధుబాబు, ప్రొఫెసర్ జీవి.రత్నాకర్, సోషల్ సైన్సెస్ డీన్ ఎం.త్రిమూర్తిరావు, అంబేద్కర్ అధ్యయన కేంద్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.అబ్రహం లింకన్, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ సదస్సులో మాట్లాడుతున్న బెజవాడ విల్సన్

సదస్సులో మాట్లాడుతున్న పుణ్యవతి

డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ రుణాలు ఇవ్వాలి

- ఉపాధి అవకాశాలు కల్పించాలి
- ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్ పుణ్యవతి

ప్రజాశక్తి - అనకాపల్లి

డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం సున్నా వడ్డీ రుణాలు ఇవ్వాలని, వారు ఆర్థికంగా ఎదిగేందుకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్ పుణ్యవతి డిమాండ్ చేశారు. విశాఖలో ఈ నెల 22 నుంచి జరగనున్న ఐద్వా జాతీయ కార్యవర్గ సమావేశాలను పురస్కరించుకుని అనకాపల్లి సిఐటియు కార్యాలయంలో మంగళవారం 'స్వయం సహాయక సంఘాలు - మహిళ సాధికారత' అన్న అంశంపై సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన పుణ్యవతి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు బ్యాంకుల్లో దాచుకున్న పొదుపు సొమ్ముకు ప్రభుత్వం కేవలం మూడు శాతం వడ్డీ చెల్లించి, వారికిచ్చే రుణాలపై మాత్రం సుమారు రూపాయి వడ్డీ వసూలు చేయడం దారుణమన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు పాల డెయిరీలు, విస్తరాకులు, కుట్టుమిషన్లు వంటి వ్యాపారాలకు ఇచ్చే రుణాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. విఓఎలకు ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని, సంక్షేమ పథకాలపై రాయితీలు ఇవ్వాలని, ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలని, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని కోరారు. మహిళా సమస్యలపై ఉద్యమించేందుకు సంఘాలు పటిష్టం కావాల్సిన అవసరముందన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి ప్రభావతి మాట్లాడుతూ గతంలో డ్వాక్రా గ్రూపులకు ప్రభుత్వం రివాల్వింగ్ ఫండ్ ఇచ్చేదని, నేడు మహిళలు దాచుకున్న పొదుపు సొమ్మును కూడా తీసుకునేందుకు నిరాకరిస్తోందని అన్నారు. డ్వాక్రా మహిళలను రాజకీయ పార్టీలు తమ రాజకీయ సమావేశాలకు, ఇతర కార్యక్రమాలకు వినియోగించుకుంటున్నాయని, సమావేశాలకు రాకుంటే సంక్షేమ పథకాలు నిలుపుదల చేస్తామని నేతలు బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇది సరికాదని తెలిపారు. సదస్సులో సంఘం జిల్లా అధ్యక్షులు వరలక్ష్మి, నాయకులు ఆర్ లక్ష్మి, మాణిక్యం, సూర్యప్రభ, ఎ వరలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులకు అస్వస్థతపై విచారణ

- నాణ్యమైన ఆహారం అందించకపోతే చర్యలు
- ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ బి లావణ్యవేణి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

ఏలూరు జిల్లా జీలుగుమిల్లిలోని గిరిజన సంక్షేమ బాలుర వసతిగృహంలో విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై విచారణకు ఆదేశించినట్లు జాయింట్ కలెక్టర్ బి లావణ్యవేణి తెలిపారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో అజాగ్రత్తగా ఉంటే సహించేది లేదన్నారు. కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన విద్యార్థులను మంగళవారం ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. అనంతరం వసతి గృహంలోని వంట గదిని పరిశీలించి సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు వంట చేయాల్సిన గదినే పరిశుభ్రంగా ఉంచలేని మీరు వంటలు మంచిగా వండి ఎలా పెడతారని నిలదీశారు. ఆదివారం చికెన్‌ను సరిగ్గా వండకపోవడం, లేదా మంచి చికెన్ తేవకపోవడం వల్లే అంతమంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్డెన్ విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు కొందరు జెసి దృష్టికి తీసుకొచ్చారు. వార్డెన్ తీరు, విద్యార్థుల అస్వస్థతకు గురైన ఘటనపై చర్యలు తీసుకోవాలని ఐటిడిఎ ఎపిఒ పివిఎస్ నాయుడును సూచించారు. కూరగాయలు, కోడిగుడ్లు, చికెన్, నిత్యావసర వస్తువులు సరఫరా చేసే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఎటిడబ్ల్యుఒ కృష్ణమోహన్‌ను ఆదేశించారు. బయట ఫుడ్ ఎట్టి పరిస్థితుల్లో వసతి గృహంలోకి రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జెసి వెంట వైద్యాధికారులు నాగేంద్ర, మేరీ కేథరిన్, రామరాజు, తహశీల్దార్ ఆర్‌వి వెంకటేశ్వరావు, ఎంపిడిఒ కెఎం మంగతాయారు ఉన్నారు. తొలుత జంగారెడ్డిగూడెంలో ఏరియా ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎనిమిది మంది విద్యార్థులను జెసి పరామర్శించారు. వారికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న జెసి లావణ్యవేణి

అవినీతి ఫుల్.. అభివృద్ధి నిల్

- మాట తప్పిన జగన్‌ను ఓడించండి
- శంఖారావం సభల్లో నారా లోకేష్

ప్రజాశక్తి - మాడుగుల, నర్సీపట్నం, కోటవురట్ల విలేకరులు

రాష్ట్రంలో జగన్ హయాంలో అవినీతి పెచ్చుమీరిందని, అభివృద్ధి ఎక్కడా కానరావడం లేదని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. గత ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు గుప్పించి, వేటినీ జగన్ సక్రమంగా అమలు చేయలేదని అన్నారు. టిడిపి శంఖారావం సభలు అనకాపల్లి జిల్లాలోని మాడుగుల, నర్సీపట్నం, పాయకరావుపేట నియోజకవర్గాల్లో మంగళవారం జరిగాయి. ఆయా సభల్లో ఆయన మాట్లాడుతూ విశాఖకు రైల్వేజోన్, మెట్రో రైలు వంటి అంశాలను జగన్ విస్మరించారన్నారు. మూతబడిన సుగర్ ఫ్యాక్టరీలను తెరిపించలేదని, దీంతో చెరుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విశాఖకు పరిశ్రమలు, ఐటి కంపెనీలు తీసుకొస్తానని, ఉద్యోగాలు కల్పిస్తానని.. ఎన్నో మాయ మాటలు చెప్పిన జగన్ వాటిలో ఏ ఒక్కదాన్నీ నెరవేర్చలేదన్నారు. వైసిపి ప్రభుత్వం విద్యను పిల్లలకు దూరం చేస్తోందని, 117 జిఒతో పాఠశాలలను విలీనం చేసి విద్యార్థుల డ్రాప్‌అవుట్స్‌కు కారణమైందన్నారు. దేశంలోనే ఎపిలో డ్రాప్‌అవుట్లు ఎక్కువ శాతం ఉన్నాయని తెలిపారు. 2022-23లో లక్షా 93 వేల మంది పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యలో చదువును ఆపేశారని పేర్కొన్నారు. టిడిపి - జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తే 117 జిఒను రద్దు చేసి విద్యను ప్రతి గడపకూ తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఆయా సభల్లో టిడిపి మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, నాయకులు వంగలపూడి అనిత, పివిజి కుమార్, బుద్ద నాగజగదీష్, గవిరెడ్డి రామానాయుడు, జనసేన నాయకులు రాయపురెడ్డి కృష్ణ, పంచకర్ల రమేష్‌బాబు, గడ్డం బుజ్జి పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న లోకేష్



పోతుకూరి తనయుడికి సిఎం శుభాకాంక్షలు

మంగళగిరిలో మంగళవారం జరిగిన సాక్షి రెసిడెంట్ ఎడిటర్ పోతుకూరి శ్రీనివాసరావు తనయుడు దుర్గాచరణ్, హరిత సత్యరూపల వివాహానికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి హాజరై, వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఐఎల్‌టిడి ఎన్నికల్లో సిఐటియు ఘన విజయం

ప్రజాశక్తి-చీరాల (బాపట్ల జిల్లా)

ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంట్ (ఐఎల్‌టిడి) కంపెనీ యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో సిఐటియు అనుబంధ వర్కర్స్ ఫెడరేషన్ ఘన విజయం సాధించింది. కంపెనీలో చీరాలలో 1546, రాజమండ్రిలో 37, అనపర్తిలో 470 కలిపి మొత్తం 2053 ఓట్లకు గానూ సిఐటియు అనుబంధ ఫెడరేషన్ 338 ఓట్ల మెజారిటీతో రాష్ట్ర స్థాయి కంపెనీలో గుర్తింపు పొందింది.

ఉదయం నుండి ఉత్కంఠ భరితంగా జరిగిన ఎన్నికల్లో విజయం సాధించడంతో కార్మికులు విజయోత్సవంతో ర్యాలీ నిర్వహించారు. సిఐటియు అనుబంధ ఐఎల్‌టిడి వర్కర్స్ ఫెడరేషన్‌కు, టిఎన్‌టియుసి యూనియన్‌కు మధ్య ప్రధాన పోటీ నెలకొంది. ఇప్పటివరకు గుర్తింపు యూనియన్‌గా ఉన్న ఐఎన్‌టియుసి మూడో స్థానానికి పడిపోయింది. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వాసంశెట్టి వెంకటరావు మాట్లాడుతూ.. కార్మికులందరూ సైనికులుగా పనిచేసి.. ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించి విజయం సాధించారని పేర్కొన్నారు.

కోలాహలంగా ఫెడరేషన్ కార్మికుల విజయోత్సవ ర్యాలీ

ప్రయివేటు పెట్టుబడులే కీలకం : ఆర్‌బిఐ

ముంబయి : భారతదేశ తదుపరి వృద్ధికి ప్రయివేటు పెట్టుబడులు కీలకంగా మారనున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన బులిటెన్‌లో పేర్కొంది. 2023-24 ప్రథమార్థంలో అంచనాలకు అనుగుణంగానే ఆర్థిక వ్యవస్థ నమోదయ్యిందని పేర్కొంది. కార్పొరేట్ రంగంలోని తాజా పెట్టుబడులు తదుపరి వృద్ధికి ప్రధానం కానున్నాయని పేర్కొంది. 2024లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అంచనాల కంటే బలంగానే ఉందని శనివారం విడుదల చేసిన ఆర్‌బిఐ తన బులిటెన్‌లో పేర్కొంది. 2024-25లో భారత వృద్ధి రేటు 7 శాతంగా చోటు చేసుకోవచ్చని సెంట్రల్ బ్యాంక్ అంచనా వేసింది. 2019 అక్టోబర్‌తో పోల్చితే రిటైల్ ద్రవ్యోల్బణం 2024 జనవరి, అంతక్రితం డిసెంబర్, నవంబర్‌లోనూ తక్కువగానే నమోదయ్యిందని తెలిపింది. వచ్చే 2024-25కు గాను రిటైల్ సిపిఐ 4.5 శాతంగా ఉండొచ్చని అంచనా వేసింది.

తెలుగురైతు అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై హత్యాయత్నం

- ఆర్థిక లావాదేవీలే కారణం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో / అమరావతి బ్యూరో

తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిపై ఒంగోలులోని జిమ్స్ ఆస్పత్రిలో సాయంత్రం హత్యాయత్నం జరిగింది. బాధితుడి కథనం ప్రకారం.. జిమ్స్ ఆస్పత్రి యజమాని డాక్టర్ రామచంద్రారెడ్డి, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి పలు వ్యాపారాల్లో భాగస్వాములుగా ఉన్నారు. ఆర్థిక లావాదేవీల విషయంలో ఇద్దరి మధ్య వివాదాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం జిమ్స్ ఆస్పత్రిలో ఇద్దరూ ఆర్థిక లావాదేవీలు మాట్లాడుతుండగా శ్రీనివాసరెడ్డిపై రామచంద్రారెడ్డి, అతని అనుచరులు ఇనుప రాడ్డుతో దాడికి పాల్పడ్డారు. దీంతో శ్రీనివాసరెడ్డి తలకు బలమైన గాయమైంది. ఆయనను శ్రీనివాసరెడ్డి స్నేహితులు వెంటనే స్థానిక కార్పొరేట్ హాస్పిటల్‌కు తరలించారు. ఘటనపై శ్రీనివాసరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డిపై హత్యాయత్నం బాధాకరమని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈనాడు కార్యాలయంపై దాడి దుర్మార్గం

కర్నూలులోని ఈనాడు కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పత్రికా స్వేచ్ఛకు సమాధి కట్టారని, సామాన్యుల నుంచి జర్నలిస్టుల వరకు ప్రభుత్వ వైఫల్యాలు, అరాచకాలను ప్రశ్నించడానికి వీల్లేకుండా పోయిందన్నారు.

ప్రజలే టిడిపిని మడతపెడతారు

- మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కుర్చీ మడతపెట్టేస్తానంటూ శంఖారావం సభల్లో నారా లోకేష్ ప్రచారం చేస్తున్నారని, వాస్తవంగా ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీనే మడత పెట్టేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు సవాళ్లు విసురుతున్నారని, సంక్షేమ పాలనలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న జగన్ చర్చకు అవసరం లేదని స్థలం, టైమ్ చెబితే తానే వస్తానంటూ సవాల్ చేశారు. రా.. కదిలిరా, శంఖారావం సభలకు ప్రజల నుంచి స్పందన లేదన్నారు. సిద్ధం సభలకు హాజరైన ప్రజలను చూసి టిడిపికి వణుకు పుట్టిందని విమర్శించారు.

ఎసూస్ రిటైల్ విస్తరణ

హైదరాబాద్ : ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులు, గేమింగ్ బ్రాండ్ ఎసుస్ ఇండియా మంగళవారం హైదరాబాద్‌లో తమ రెండవ ఆర్‌ఒజి స్టోర్‌ను ప్రారంభించింది. కొండా పూర్‌లో దాదాపు 525 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ స్టోర్‌లో నోట్‌బుక్‌లు, ఆర్‌ఒజి పిసిలు, ల్యాప్‌టాప్‌లు, ఆల్ ఇన్‌వన్ పిసిలు, యాక్సెసరీస్, క్రియేటర్ సిరీస్‌లను అమ్మకానికి అందుబాటులో ఉంచింది. ఇది హైదరాబాద్‌లో తమకు 4వ స్టోర్ కాగా, తెలుగు రాష్ట్రాలలో మొత్తం 13 ఎఐఎస్ అండ్ ఒర్‌ఒజి స్టోర్లకు విస్తరించినట్లయ్యిందని ఏసుస్ ఇండియా నేషనల్ సేల్స్ మేనేజర్ జిగ్నేష్ భావ్‌సర్ తెలిపారు. దేశంలో 19 ఆర్‌ఒజి ప్రత్యేక అవుట్‌లెట్‌లను కలిగి ఉందన్నారు. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలపై దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు.

నేటి నుంచి బ్రిటన్‌తో స్వేచ్ఛా వాణిజ్య సంప్రదింపులు

న్యూఢిల్లీ: బ్రిటన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి (ఎఫ్‌టిఎ) వీలుగా మరిన్ని సంప్రదింపులు జరుగుతున్నాయి. ఇందుకోసం భారత అధికారులు ఫిబ్రవరి 21-24 తేదిల్లో లండన్ పర్యటనకు వెళ్తున్నారు. ఈ ప్రతినిధి బృందానికి వాణిజ్య సెక్రటరీ సునీల్ కుమార్ బర్త్వాల్ నాయకత్వం వహిస్తున్నారు. ఇరు దేశాల మధ్య ఎఫ్‌టిఎకు సంబంధించి ఎప్పటి నుంచో అనేక అంశాలు పెండింగ్‌లో ఉన్నాయని.. ఏప్రిల్-మేలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ముందే దీనిపై ఓ స్పష్టత కోసం ప్రయత్నిస్తున్నామని ఓ ఉన్నతాధికారి పేర్కొన్నారు.

మరిన్ని రాష్ట్రాలకు డ్రోగో డ్రోన్స్ విస్తరణ

హైదరాబాద్ : వచ్చే కొన్ని మాసాల్లో మరిన్ని రాష్ట్రాలకు విస్తరించనున్నట్లు డ్రోగో డ్రోన్స్ తెలిపింది. విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రాజెక్ట్ (విబిఎస్‌వై) కోసం అనేక రాష్ట్రాలలో డ్రోన్‌లను విజయవంతంగా వాడినట్లు తెలిపింది. ఐఎఫ్ఎఫ్‌సిఒ, ఎఫ్ఎసిటి, ఎన్ఎఫ్ఎల్ భాగస్వామ్యంతో తెలంగాణ, ఉత్తరప్రదేశ్, బీహార్ ఛత్తీస్‌గఢ్‌లలో 300కి పైగా డ్రోన్‌లను విజయవంతంగా ఉపయోగించినట్లు డ్రోగ్ డ్రోన్స్ సిఇఒ యశ్వంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల్లో డ్రోగో తన డ్రోన్ సర్వీస్ సెంటర్లను ఏర్పాటు చేసిందన్నారు. ఇవి రైతులకు సేవలను అందించేలా క్రిమిసంహారక మందులను స్ప్రే చేస్తున్నాయన్నారు.



సభలో మాట్లాడుతున్న వైసిపి మండల కన్వీనర్ బుగ్గం మురళీకృష్ణ

గిరిజన ప్రాంతాలు కలుపుతూ పోలవరం జిల్లా ఏర్పాటు చేయాలి

- జిల్లా సాధన ఐక్యకార్యాచరణ సమితి ఆధ్వర్యాన ఆందోళన

ప్రజాశక్తి - పోలవరం

గిరిజన ప్రాంతాల అభివృద్ధి జరగాలంటే ప్రత్యేక గిరిజన జిల్లా ఏర్పాటు చేయాలని పోలవరం జిల్లా సాధన ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యాన ఏలూరు జిల్లా పోలవరం ఏటిగట్టు సెంటర్లో మంగళవారం గ్రామస్తులు ఆందోళన నిర్వహించారు. తొలుత విద్యార్థులతో కలిసి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర జీవనాడైన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఎంతోమంది గిరిజనులు, మైదాన ప్రాంత ప్రజలు, పోలవరం మండల కేంద్ర ప్రజలు నష్టపోయారన్నారు. వర్తక వాణిజ్య వ్యాపారాలు పూర్తిగా కుంటుపడ్డాయని, అభివృద్ధి, ఉపాధి లేక వలసలు పోయే పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. వీటన్నింటినీ అధిగమించాలంటే గిరిజన జిల్లా ఏర్పాటు అత్యవసరమన్నారు. పోలవరం జిల్లా ఏర్పాటు చేసేలా ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్, టిడిపి నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కరిబండి నాగరాజు, జనసేన నియోజకవర్గ కన్వీనర్ చిర్రి బాలరాజు, వైసిపి మండల కన్వీనర్ బుగ్గం మురళీకృష్ణ మాట్లాడారు. జిల్లా సాధన ఐక్య కార్యాచరణ సమితి నేతలు, కాంగ్రెస్, సిపిఐ, సిఐటియు నాయకులు, శ్రీ సాయి హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

కారు ఆటో ఢీకొని ముగ్గురు దుర్మరణం

- రూ.8 లక్షల నగదు అగ్నికి ఆహుతి

ప్రజాశక్తి-బేస్తవారిపేట (ప్రకాశం జిల్లా)

కారు ఆటో ఢీకొనడంతో ముగ్గురు దుర్మరణం చెందారు. ఆటోలో మంటలు చెలరేగి ఇద్దరు సజీవ దహనం కాగా.. మరో వ్యక్తి తీవ్రగాయాలతో మృతి చెందారు. ఈ ఘటన ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం పూసలపాడు గ్రామ సమీపంలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బేస్తవారిపేట మండలం బార్లకుంట గ్రామానికి చెందిన వరసకు అన్నదమ్ములైన చిత్తారు వెంకటేశ్వర్లు (52), చిత్తారు వెంకటరాములు (46) వ్యవసాయ పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. తమకున్న పొలంలో దిగుబడి అయిన మిర్చి పంటను గుంటూరు మిర్చి యార్డులో సోమవారం అమ్ముకొని ఎనిమిది లక్షల నగదుతో బార్లకుంటకు తిరిగి వెళుతూ కొమరోలులో దిగారు. అక్కడ అదే గ్రామానికి చెందిన బిల్లా చిన్న వెంకటేశ్వర్లు నాయుడు (22) కనిపించడంతో ముగ్గురు ఆటోలో బయలుదేరారు. బేస్తవారిపేట మండలం పూసలపాడు సమీపానికి రాగానే ఎదురుగా వస్తున్న కారు ఆటోను వేగంగా ఢీ కొట్టింది. దీంతో కారు ముందుభాగం పూర్తిగా దెబ్బతినగా ఆటో నుజ్జునుజ్జయింది. ఆటో డీజిల్ ట్యాంకు పేలి.. మంటలు వ్యాపించడంతో వెంకటేశ్వర్లు, వెంకటరాములు ఆ మంటల్లో కాలి.. సజీవ దహనమయ్యారు. వారి దగ్గర ఉన్న రూ. ఎనిమిది లక్షల నగదు కాలి బూడిదైంది. వెంకటేశ్వర్లునాయుడు, ఆటో డ్రైవర్ ఖాసిం సాహెబ్ రోడ్డుపై పడి తీవ్ర గాయాలయ్యాయి. వారిని కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో వెంటేశ్వర్లు నాయుడు మృతి చెందారు. ఆటో డ్రైవర్‌కు డాక్టర్లు చికిత్స అందిస్తున్నారు. బిల్లా వెంకటేశ్వర్లు నాయుడు సిఎస్‌పురం మండలం నల్లమడుగు గ్రామ వెల్‌ఫేర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు ఇంకా వివాహం కాలేదు. వెంకటేశ్వర్లుకు భార్య, ఇద్దరు కుమారులు, వెంకటరాములుకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఘటనా స్థలాన్ని కంభం సిఐ రామకోటయ్య, బేస్తవారిపేట ఎస్ఐ బి నరసింహారావు సందర్శించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎఐసిటిఇతో సర్వీస్‌నౌ జట్టు



హైదరాబాద్ : ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎఐసిటిఇ)తో భాగస్వామ్యం కుదర్చుకున్నట్లు ప్రముఖ డిజిటల్ వర్క్‌ఫ్లో కంపెనీ సర్వీస్‌నౌ ప్రకటించింది. దీంతో తమ సర్వీస్‌నౌ వేదికపై తొలి ఏడాదిలో 10వేల మంది విద్యార్థులను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొంది. ఇందుకోసం ఎఐసిటిఇతో అవగాహన ఒప్పందం (ఎంఒయు)పై సంతకం చేసినట్లు పేర్కొంది. దీంతో వచ్చే మూడేళ్లలో 25,000 మంది విద్యార్థులను నైపుణ్య వంతులుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సర్వీస్‌నౌ చీఫ్ స్ట్రాటజీ, కార్పొరేట్ వ్యవహారాల అధికారి నిక్ ట్జిట్జోన్ పేర్కొన్నారు. టెక్, డిజిటల్ రంగంలో శిక్షణ ఇవ్వనున్నామన్నారు.

GREATER VISAKHAPATNAM MUNCIPAL CORPORATION

'e'Procurement Tender Notice

No.104/2023-24/SE(W-IV)/EE-VIII/DB/GVMC **Dt.19.02.2024**

Name of works	:	02
Value of works	:	Rs.224.40 Lakhs
Tender Opening Date	:	20.02.2024
Closing Date	:	06.03.2024

O/o the EE-VIII, Cell No. 8187897572

Sd/- For Commissioner

సంపాదకీయం

జలం.. గరళం..!

ప్రాణం నిలిపే జలమే గరళమై సామాన్యుల ఉసురు తీస్తోంది. కాలుష్య సమస్యను ముందుగా గుర్తించి నివారించడంలో సర్కారు వైఫల్యం నిండు ప్రాణాలను బలిగొంటోంది. గుంటూరు నగరంలో డయేరియా మహమ్మారి విజృంభించి నలుగురిని బలిగొంది. వెయ్యి మందికిపైగా ఆసుపత్రుల పాలయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లోనో, గిరిజన ప్రాంతాల్లోనో అప్పుడప్పుడు వచ్చే డయేరియా... గుంటూరు, విజయవాడ, విశాఖ లాంటి వందల కోట్ల ప్రాజెక్టులతో నీటి పథకాలు నిర్వహించే నగర పాలక సంస్థల్లోనూ నెలకొనడం పాలకుల వైఫల్యానికి నిదర్శనం. గుంటూరు జిల్లా కేంద్రంలో రోజూ వందలమంది వాంతులు, విరేచనాలతో ఆసుపత్రుల్లో చేరుతున్నా... కల్తీ ఆహారం వల్లే ప్రజలు అస్వస్థతకు గురయ్యారంటూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సమస్యను కప్పిపుచ్చేందుకే ప్రయత్నించారు. వారంతా ఒకే కుటుంబమూ కాదు, సామూహిక భోజనాలు చేయలేదు. ఆహారం కల్తీ ఎలా అయిందన్న ప్రశ్నకు మాత్రం సమాధానం దాటవేశారు. నగర వాసులకు స్వచ్ఛమైన నీరే అందిస్తున్నామంటూ మేయర్, కమిషనర్ బుకాయించారు. వారు మీడియా సమావేశం ఏర్పాటుచేసిన 24 గంటల్లోనే మరొకరు మరణించారు. 80 శాతం వ్యాధులు నీటి కాలుష్యం వల్లే వస్తాయి. పరిశుభ్రమైన నీరు అందించాల్సిన ప్రభుత్వం, కార్పొరేషన్ ఆ పని సక్రమంగా చేయకపోగా... తప్పించుకునే ప్రయత్నమే చేస్తున్నారు. మృతుల్లో ఒకరు మినహా మిగిలిన వారంతా డయేరియాతో చనిపోలేదని చెబుతున్నారు. కలుషితమైన తాగునీటి వినియోగంతో వాంతులు, విరేచనాలకు గురైనవారి శరీరంలోని కీలక అవయవాలన్నీ దెబ్బతింటాయని అందరికీ తెలిసిందే. ఊపిరితిత్తులు, కిడ్నీలు చెడిపోయాయని, వయసై పోయిందని... ఇలా వేరే కారణాలు చెబుతూ... నీటి కాలుష్య మరణాల సంఖ్యను తగ్గించేందుకే ప్రయత్నించారు. ఒక మహిళ కుటుంబానికి మాత్రం రూ.5 లక్షలు పరిహారం ఇచ్చి చేతులు దులుపుకున్నారు. మరణించిన మిగతా ముగ్గురి కుటుంబాలకు, ఆసుపత్రి పాలైన వారి కుటుంబాలకు ఎటువంటి సహాయమూ అందించలేదు. హైకోర్టు జోక్యం చేసుకుని, నివేదిక ఇవ్వాలని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థను ఆదేశించడం, జిల్లా లీగల్ సర్వీసెస్ కార్యదర్శి సందర్శన నేపథ్యంలో తీరిగ్గా రెండు వారాల తరువాత బాధ్యులపై చర్యలకు ఉపక్రమించడం కుంభకర్ణుడ్ని తలపిస్తోంది.

ఏళ్ల తరబడి గుంటూరులో నీటి కాలుష్య సమస్య తిష్టవేసుకు కూర్చుంది. 2018లో డయేరియా మహమ్మారికి 24 మంది బలవ్వగా, మూడు వేల మందికిపైగా ఆసుపత్రుల పాలయ్యారు. ఇంత జరిగినా... తాగునీటి కాలుష్యానికి కారణమవుతున్న ప్రధాన సమస్యలను నివారించడంలో పాలకుల వైఫల్యం కొనసాగుతుండడం దారుణం. తాగునీటి పైపులైన్ వ్యవస్థ లోపభూయిష్టంగా ఉంది. పాత ఐరన్ పైపుల స్థానంలో ఫైబర్ పైపులను ఏర్పాటు చేసినా, పాత పైపులను డమ్మీ చేయకుండా తుప్పు పట్టిన వాటి ద్వారా కూడా నీటి సరఫరా కొనసాగిస్తున్నారు. చాలాచోట్ల ఇవి మురుగునీటిలోనే ఉండటం, లీకేజీలు కొనసాగుతూనే ఉండటంతో నీరు కలుషితమవుతోంది. ప్రకాశం బ్యారేజి నుంచి నీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన ఐదు పంపుల్లో రెండు ఏడాదిగా పనిచేయడం లేదు. కొన్ని పంపులు, ఫిల్టర్ బెడ్లు పనిచేయడం లేదు. ప్రతిరోజూ నగరంలో 20 చోట్ల నీటి నమూనాలు సేకరించి, క్లోరినేషన్, పిహెచ్ తదితర అంశాలపై పరీక్షలు జరపాలి. ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే ట్యాంకర్ల ద్వారా రక్షిత నీటిని అందించాలి. ఈ యంత్రాంగమంతా గాడితప్పడంతో కలుషిత నీటి సరఫరా జరిగిపోతూనే ఉంది. పర్యవసానంగా అప్పుడప్పుడు ప్రజలు పదుల సంఖ్యలో అస్వస్థతకు గురవడం, ఆసుపత్రుల్లో చేరడం సర్వసాధారణమైపోయింది. నీళ్లు వాసన వస్తున్నాయని, కాల్వల నుంచి మురుగు వెళ్లడం లేదని మొత్తుకున్నా వినిపించుకునేవారే కరువయ్యారు. నీటి వ్యాపారాన్ని ప్రోత్సహించే ప్రపంచబ్యాంకు విధానాలను తలకెత్తుకున్న కేంద్ర, రాష్ట్రాలు ఇప్పటికైనా ప్రజల ప్రాణాలను కాపాడేందుకు సురక్షితమైన తాగునీటిని అందించేందుకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రాణం పోయాక... హడావిడి మాని... ప్రాణాలు నిలబెట్టే చర్యలకు ఉపక్రమించాలి. పటిష్ట చర్యలు చేపట్టాలి.

మహనీయుల మాట



రాజకీయాలలోనూ నైతికార్థాలను విస్మరిస్తే ముప్పు తప్పదు. ప్రజా ప్రాతినిధ్యం, మంత్రి పదవులు లాభసాటి వ్యాపారం కాకూడదు. ప్రజా ప్రాతినిధ్యం అంటే కోటి కోటి ప్రాణాలతో వ్యవహరించడం. సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో నీతిని నిజాయితీని కాపాడాలని ప్రతిజ్ఞ చేస్తే మన సమాజ భవిష్యత్తు ఉజ్వలం కాగలదు.

- హిపోక్రటీస్,
వైద్యశాస్త్ర పితామహుడు.

సందర్భం

లెనిన్ బాటలో...అధ్యయనంతో... రెడ్ బుక్ డే

శాస్త్రీయ కమ్యూనిజం ఊహాత్మకమైంది కాదని, ఎవరి బుర్ర లోనో పుట్టిన ఊహ కాదనీ, మానవ జ్ఞానం అన్ని పార్శ్వాలకూ చెందిన కచ్చితమైన శాస్త్రీయ వాస్తవాల మీద ఆధారపడి రూపొందిన సమగ్ర దృక్పథం అని నొక్కి చెప్పాడు. మానవ జాతి జ్ఞానాగార ఖజానాలన్నిటి నుంచి నీ ఆలోచనాశక్తిని పరిపుష్టం చేసుకుంటేనే నీవు కమ్యూనిస్టువు కాగలవని స్పష్టం చేశాడు. చదవడం అంటే ఊరికే చదవడం కాదు. కేవలం అక్షరాస్యుడు కావడం కమ్యూనిస్టుకు చాలదన్నాడు లెనిన్. ఊరికే విజ్ఞాన శాస్త్రాలు పోగేసుకుని చదివేయడం సరిపోదు. కృషి లేకుండా పోరాటం లేకుండా కమ్యూనిజం గురించిన పుస్తకాల జ్ఞానం అంటూ వుండదన్నాడు. ఆ విధంగానే బోల్షివిక్ విప్లవం సాధించాడు. ఇది ఆయన శత వర్ధంతి సందర్భం. ఈ సారి ఎంపిక చేసిన పుస్తకం కూడా లెనిన్ జీవిత చరిత్రకు సంబంధించినది కావడం విశేషం.

ఫిబ్రవరి 21. రెడ్ బుక్స్ డే. ప్రపంచీకరణ ప్రవేశపెట్టిన వాలంటైన్స్ డే తర్వాత వారం రోజులకే వస్తుంటుంది. ఇందులో గొప్ప విశేషం వుంది. మహత్తరమైన మానవ ప్రేమ సందేశాన్ని మార్కెట్‌తో ముడిపెట్టే మాయాజాలం అద్వైతే సమాజాన్ని సమూలంగా మార్చే విజ్ఞాన ప్రస్థానం ఇది. రెడ్ బుక్స్ డే అని గూగుల్‌లో కొడితే చాలా పేజీలు, వీడియోలు దర్శనమిస్తున్నాయి.

విజ్ఞానం అనేది జీవన పోరాటంలోనూ రాజకీయ రంగంలోనూ ఒక సాధనం ఒక ఆయుధం. యథాతథ స్థితిని కొనసాగించాలని తమ పాలనను శాశ్వతం చేసుకుని సంపన్న వర్గాల పంట పండించాలని కోరుకునే వారు ప్రజల చైతన్యం పెంచాలనుకోరు. మరింత వెనక్కు వెనక్కు తీసుకుపోవాలని చూస్తారు. ప్రగతిశీల భావజాలంపై దాడి జరుపుతారు. హిట్లర్ కూడా మైన్ కాంఫ్ రాశాడు. ఏ రాజ్యానికైనా కావలసిన చదువు ఒకటుంటుంది. బొత్తిగా నచ్చని చదువు మరొకటి. సైద్ధాంతికంగా ప్రత్యర్థులను ఢీకొనడం, అందుకు అవసరమైన సాహిత్యం ప్రచురించడం, ఆ అవగాహనతో ప్రజలను కదిలించి పోరాడటం ఒక త్రిముఖ కర్తవ్యం. కమ్యూనిస్టులు మాత్రమే ఈ పని చేస్తారు. విధేయత, ఆర్భాటం వంటి వాటిపై ఆధారపడిన పాలక పార్టీల విధానానికి భిన్నంగా సిద్ధాంతం, అధ్యయనం, విమర్శ, ప్రజా చైతన్యం, ప్రతిఘటనపై ఆధారపడి విప్లవ సాధన వరకూ గమనం సాగించే ప్రజాపక్షం వారిది.



తెలకపల్లి రవి

వాస్తవానికి మార్క్స్, ఏంగెల్స్ లనే కమ్యూనిజానికి లేట్ కమర్స్ అంటాడు ప్రసిద్ధ చరిత్రకారుడు ఎరిక్ హాబ్స్‌వామ్. ఈ సూత్రాలన్నీ అప్పటికే వివిధ రూపాల్లో వున్నాయి. కమ్యూనిజం అనే పదం కూడా వుంది. దాని లోతుపాతులు అధ్యయనం చేసి అసలు సంగతి సమాజాన్ని మార్చడం అనీ అందుకు శాస్త్రీయ సిద్ధాంతం అవసరమనీ గుర్తించి కమ్యూనిస్టు ప్రణాళికతో శంఖారావం చేశారు. అహరహం బ్రిటిష్ మ్యూజియంలో అధ్యయనం చేసి అమూల్య సిద్ధాంత సంపద సృజించిన మార్క్స్ కోసం వారు గొప్ప స్మారక చిహ్నం ఏర్పాటు చేశారు. ఆయనతోపాటు ఏంగెల్సు, తర్వాత లెనిన్ ఈ సిద్ధాంతాన్ని సుసంపన్నం చేసే క్రమంలో ఎన్నో గొప్ప పాఠాలు అందించారు. వాటిని జయప్రదంగా అమలు చేయడం ద్వారా నిజంగా మరో ప్రపంచం ఏర్పడింది. మానవాళి విముక్తికి మార్గం తెలిసింది. ఆ కర్తవ్య సాధనలో అందరికన్నా ముందు విజయం సాధించి తొలి సమసమాజాన్ని స్థాపించిన లెనిన్ ఉద్యమ నిర్మాణాన్ని గురించి చెబుతూ విప్లవ సిద్ధాంతాన్ని సృజనాత్మకంగా అధ్యయనం చేయాలని అన్వయించాలనీ పిలుపునిచ్చారు. శాస్త్రీయ కమ్యూనిజం ఊహాత్మకమైంది కాదని, ఎవరి బుర్ర లోనో పుట్టిన ఊహ కాదనీ, మానవ జ్ఞానం అన్ని పార్శ్వాలకూ చెందిన కచ్చితమైన శాస్త్రీయ వాస్తవాల మీద ఆధారపడి రూపొందిన సమగ్ర దృక్పథం అని నొక్కి చెప్పాడు. మానవ జాతి జ్ఞానాగార ఖజానాలన్నిటి నుంచి నీ ఆలోచనాశక్తిని పరిపుష్టం చేసుకుంటేనే నీవు కమ్యూనిస్టువు కాగలవని స్పష్టం చేశాడు. చదవడం అంటే ఊరికే చదవడం కాదు. కేవలం అక్షరాస్యుడు కావడం కమ్యూనిస్టుకు చాలదన్నాడు లెనిన్. ఊరికే విజ్ఞాన శాస్త్రాలు పోగేసుకుని చదివేయడం సరిపోదు. కృషి లేకుండా పోరాటం లేకుండా కమ్యూనిజం గురించిన పుస్తకాల జ్ఞానం అంటూ వుండదన్నాడు. ఆ విధంగానే బోల్షివిక్ విప్లవం సాధించాడు. ఇది ఆయన శత వర్ధంతి సందర్భం. ఈ సారి ఎంపిక చేసిన పుస్తకం కూడా లెనిన్ జీవిత చరిత్రకు సంబంధించినది కావడం విశేషం.

ప్రతికూల భావజాలం ఓ సవాలు

మార్క్స్, ఏంగెల్స్‌లు మౌలిక సిద్ధాంత సూత్రాలు అందించారే గాని పిల్లలకు గైడ్ రాసిపెట్టినట్టు చేయలేదు. నిర్దిష్ట పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకోవాలన్న ఉద్దేశంతోనే వారు కొన్ని ఖాళీలు అట్టిపెట్టారు. ముందు వారు రాసింది చదివి తర్వాత మన పరిస్థితులను మథించి ఆ సూత్రాల అన్వయం, బాధ్యత మన పైనే వుంటుంది. ఎవరూ పుట్టుకతో చదువరులు కాదు. వందల పుస్తకాలు చదివేవారు కూడా సమకాలీన సమాజ పరిస్థితుల సారం చెప్పే విషయాలు చదువుతున్నారా అనేది ప్రశ్న. ఎవరో ఎందుకు? మహా నాయకుడు సుందరయ్య కూడా దేశబంధు చిత్తరంజన్ దాసు మరణించినప్పుడు ఆయనెవరని ప్రశ్న వేసి స్నేహితుడు మందలించాకే మారిపోయారు. అంతకు ముందూ ఆయన పుస్తకాలు విపరీతంగా చదివేవారు. కాని ఏది చదవాలి ఎలా చదవాలన్నది అప్పుడు తెలుసుకున్నారు. సుందరయ్య మద్రాసులో మొదట హెచ్.డి రాజా తెచ్చి ఇచ్చిన 'కమ్యూనిస్టు ప్రణాళిక'తోనే సిద్ధాంత గ్రంథాల అధ్యయనం మొదలెట్టారు. కమ్యూనిస్టు ఉద్యమం నిర్మాణంలో ఇంగ్లీషు పుస్తకాల అనువాదం అందుబాటు ఒక తొలి కర్తవ్యంగా తీసుకున్నారు. అప్పటికి తీవ్ర నిషేధం వున్నా విదేశాల నుంచి పుస్తకాలు రావడం దుస్సాధ్యమైనా ఎంతో పెనుగులాడుతూ నాటి బృందం అనువాదాలు తీసుకొచ్చింది. తెలుగునాట ప్రజాశక్తి తర్వాత విశాలాంధ్ర ప్రచురణాలయాలు అలాగే నెలకొన్నాయి. అవంతీ, ఆదర్శ గ్రంథమండలి వంటివి కూడా అలాంటి సేవలే చేశాయి.. అప్పటితో పోలిస్తే ఇప్పుడు పుస్తకాల అందుబాటు పెరిగింది. కంప్యూటర్ల దెబ్బకు ముద్రణ కొంత తగ్గు ముఖం పట్టినా వివిధ రూపాలలో సమాచారం ప్రవహిస్తున్నది. అదే సమయంలో కమ్యూనిస్టు సూత్రాలకు సంబంధించిన ప్రతి ఒక్క పుస్తకానికి పది వ్యతిరేక ప్రచురణలు కూడా వుండొచ్చు. సోవియట్ విచ్ఛిన్నం తర్వాత వర్గ పోరాటానికి భిన్నమైన లేదా వ్యతిరేకమైన భావజాలాలను ప్రోత్సహించడం ప్రచారంలో పెట్టడం బాగా పెరిగింది. ప్రజలకు జరిగేది కనిపిస్తూనే వుంటుంది. కాని వాటిని ఆవరించి వున్న భ్రమలు పటాపంచలు చేయాలంటే మౌలిక విషయాలతో సోదాహరణంగా చెప్పగలగాలి.

అవగాహనతోనే ఆచరణ

ఆసక్తితో చదివితేనే అవగాహన కలుగుతుంది. యాంత్రికంగా ఏదో నివేదిక కోసమో పాఠం చెప్పడం కోసమో లేక తప్పనిసరి తంతుగానో చదివితే ప్రయోజనం వుండదు. చదివే వాటిని ఎన్నుకునేప్పుడు వ్యక్తిగత ఆసక్తితో పాటు సమాజ అవసరాలను కూడా ప్రధానంగా గమనంలో వుంచుకోవాలి. తక్షణ సమస్యలకే పరిమితమైపోయినా లేక మక్కికి మక్కిగా మౌలిక సూత్రాలే వల్లెవేస్తున్నా పొరబాటే. రెండింటి మేళవింపు జరగాలి. మన అవగాహన పెంచుకుని జనరాశులకు బోధించడానికి, గందరగోళాలు



తొలగించడానికి, శత్రువులను ఖండించడానికి చదవాలి. అవగాహనకూ అవహేళనకూ పొంతన కుదరదు. కొంతమంది సర్వజ్ఞులైన సిద్ధాంత కోవిదులమనుకొని అంతగా చదివే అవకాశం దొరకని వారిని చిన్నబుచ్చుతుంటారు గాని అది పొరబాటు. అజ్ఞానం అవమానించవలసిన విషయం కాదు. చదువనే దీపంతో దాన్ని పోగొట్టాలి, తెలియని వారికి కూడా ఎరుకపర్చేలా చెప్పి అధ్యయనం వైపు ఆకర్షించాలి. పురాణం, చరిత్ర, విజ్ఞానశాస్త్రం, రాజకీయ ఆర్థికాంశాలు సామాజిక శాస్త్రాలు దేనిని ఎలా చూడాలనే స్పష్టత వుండాలి. ఉదాహరణకు రామాయణ భారతాల వంటి వాటిని ఇప్పుడు అవహేళన చేయడం వల్ల ఉపయోగం వుండదు. వాటి నేపథ్యం సమాజ గమనంలో ఎలా ఉద్భవించాయి. అందులో అంతర్గర్భితంగా వున్న సమాజ పరిణామ సంకేతాలేమిటి తెలుసుకోవాలి గాని దేశ కాల పరిస్థితులకు అతీతంగా ఇప్పటి కొలతలతో తమ చదివిన పుస్తకాల పరిమితితో హేళన చేయడం ప్రతికూలమే అవుతుంది. నిర్దిష్ట పరిస్థితులలో తీసుకోవాల్సిన నిర్ణయాలుగా మార్క్స్, ఏంగెల్సు వంటి వారు వదలిపెట్టిన అంశాలను తలకు ఎక్కించుకుని అప్పటివే తుచ తప్పకుండా వల్లె వేయడం కూడా శాస్త్రీయం కాదు.

అవగాహన పెరిగే కొద్దీ కఠినమైన విషయాలను కూడా సరళంగా వివరించే శక్తి పెంచుకోవాలి తప్ప మనకు కలిగిన ప్రాథమిక అవగాహననే అంతిమమన్నట్టు అన్నిటినీ అక్కడకు తీసుకువెళ్లి చెప్పడం మొదలెడితే మనం 2024ను అందుకోవడం అసాధ్యమవుతుంది. ప్రజల తరపున పోరాడే శక్తులతో చేతులు కలపకుండా, కార్యాచరణను గౌరవించకుండా గట్టు మీద కూచుని పాఠాలు చెబితే వాస్తవాలను అర్థం చేసుకోవడం దుస్సాధ్యం. మార్క్స్ చెప్పిన కార్మిక శక్తి, దోపిడీ వంటి మాటలకు కాలం చెల్లిందన్నవారు కోవిడ్ తర్వాత కోట్లాది మంది శ్రామికులు పనులు కోల్పోవడం, పని గంటల పెంపు వంటి పద్ధతుల పునరావృతం, నిపుణత గలవారే నిస్ప్రహ పాలవడం చూశారు. వ్యవసాయాన్ని తక్కువ చేసి మాట్లాడిన వారే రైతాంగ పోరాటాలకు తల వంచారు. మతతత్వ రాజకీయాల మంటలు మొదట గమనించలేకపోయిన వారు ఇప్పుడు కళ్లు తెరుస్తున్నారు. ఇందులో ప్రతి విషయం మీద ప్రతిఘట్టంలో ప్రజాశక్తి వంటి సంస్థలు పుస్తకాలు ప్రచురించాయి. వ్యాసాలు వేస్తూనే వున్నాయి. వాటిని ప్రచారంలో పెట్టడానికి ప్రయత్నించాయి. ఉద్యమం లోపల బయిటా వాటిని మరింత మందికి చేర్చవలసే వుంటుంది. ఈనాటి రాజకీయ సవాలుతో పోలిస్తే జరుగుతున్న సైద్ధాంతిక కృషి, అధ్యయనం ప్రచారం చాలవు. పైగా ఎదురుదాడి మరింత తీవ్రంగా వుంది. సోషల్ మీడియా ఎంత ఉపయోగకరంగా వుందో అంతగానూ ప్రతీప శక్తుల చేతిలో దుర్వినియోగమవుతున్నది. ఇప్పుడు ఎ.ఐ అనే కృత్రిమ మేధతో ముప్పు మరింత పెరగొచ్చు. ఎందుకంటే పాలక వర్గాలు నిస్సందేహంగా ప్రతి సాధనాన్ని దుర్వినియోగపరుస్తాయి. దాని సాంకేతిక ప్రక్రియలను మనం పట్టుకుంటేనే రేపు దాని ద్వారా జరిగే దాడిని తట్టుకోగలం.

కనుక అధ్యయనమే ఆయుధంగా ఆలోచనలకు పదును పెట్టుకోవాలి. ఆచరణకు వేగం పెంచుకోవాలి. అవగాహన విస్తృతపర్చుకోవాలి. చదవడం అంటే మొక్కుబడి కాదు. కట్టుబడి అంతకన్నా కాదు. పుస్తకం హస్త భూషణమో ఇంట్లో కార్యాలయంలో అలంకారమో కాదని కూడా గుర్తించాలి. అది మానవ చైతన్యంలో భాగం. పురోగమనానికి చిహ్నం. ప్రణాళిక కోసం చదవడమే కాదు, చదవడానికీ ప్రణాళిక వుండాలి. దానికి ఈ బుధవారం మరో అడుగు పడాలి. రెడ్ బుక్ డే అరుణారుణ అక్షర చైతన్యం నింపాలి.

★

అంతర్జాతీయం

మూడవ ఏడాదిలో ఉక్రెయిన్ సంక్షోభం!

ప్రస్తుత పరిస్థితిని చూస్తుంటే ఏ పక్షమూ గెలిచే లేదా ఓడిపోయే స్థితి లేదని మరికొంత కాలం కొనసాగుతుదంటున్నవారు కొందరు. గత ఏడాది ఆర్భాటం చేసి ప్రారంభించిన ఎదురుదాడిలో మొత్తంగా చూసినపుడు ఉక్రెయిన్‌కు మరిన్ని నష్టాలు, కొత్త ప్రాంతాలను కోల్పోవటం, ఆత్మరక్షణలో భారీ సంఖ్యలో ప్రాణాలను బలిపెడుతున్నది. మరోవైపు రష్యా కూడా ప్రాణాలను పెద్ద సంఖ్యలో కోల్పోవటంతో పాటు యుద్ధ సామగ్రిని కూడా భారీగా నష్టపోతున్నది. ఉక్రెయిన్ లొంగుబాటు తప్ప మరే చర్చలూ లేవని పుతిన్ తెగేసి చెప్పాడు. పదేళ్ల నాడు కోల్పోయిన క్రిమియాతో సహా అన్ని ప్రాంతాలను తిరిగి తమకు అప్పగిస్తే తప్ప రాజీ లేదని జెలెన్‌స్కీ చెప్పటం, ఈ ఏడాది అమెరికా ఎన్నికలు ఉన్నందున ఏడాది పొడవునా పోరు కొనసాగవచ్చు.



ఉక్రెయిన్‌పై రష్యా ప్రారంభించిన సైనిక చర్య మూడవ ఏడాదిలోకి ప్రవేశించింది. 2022 ఫిబ్రవరి 24న దాడులు ప్రారంభమైనప్పటికీ 21వ తేదీనే వ్లదిమిర్ పుతిన్ అధికారికంగా ఆదేశాలు జారీ చేశాడు. ఉక్రెయిన్ సరిహద్దుల వైపు రష్యా దళాల అసాధారణ కదలిక ఉన్నట్లు 2021 నవంబరు పదవ తేదీన అమెరికా వెల్లడించింది. ఒకవేళ దాడికి దిగితే బలమైన ఆర్థిక, ఇతర చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని డిసెంబరు ఏడున అమెరికా అధినేత జో బైడెన్ బెదిరించాడు. నాటో కూటమిలో ఉక్రెయిన్ చేరకుండా నిషేధం విధించాలని పుతిన్ డిసెంబరు 17న ప్రతిపాదించాడు. దాన్ని జెలెన్‌స్కీ తిరస్కరించాడు. జనవరి 17న తన మిత్ర దేశమైన బెలారస్‌తో సైనిక విన్యాసాలు జరిపేందుకు రష్యా ఆరు వేల మంది సైనికులు, 60 జెట్ విమానాలను పంపింది. తన దళాలను సన్నద్ధం చేసినట్లు జనవరి 24న నాటో ప్రకటించింది. ఫిబ్రవరి 10న పది రోజుల పాటు సాగే మిలిటరీ విన్యాసాలు 2014లో రష్యా స్వాధీనం చేసుకున్న క్రిమియా, ఉక్రెయిన్ సరిహద్దులో ప్రారంభమయ్యాయి. స్వాతంత్ర్యం ప్రకటించుకున్న రెండు తూర్పు ప్రాంతాలపై ఫిబ్రవరి 17న ఉక్రెయిన్ మిలిటరీ విరుచుకుపడింది. అదే నెల 21న పుతిన్ సైనిక చర్యకు ఉత్తర్వులు ఇవ్వటంతో పాటు రెండు ఉక్రెయిన్ తిరుగుబాటు ప్రాంతాలు డాన్‌టెస్క్, లుహాన్స్క్‌లకు స్వతంత్ర దేశాలుగా గుర్తింపు ఇస్తున్నట్లు కూడా ప్రకటించాడు. 24వ తేదీన దాడులు ప్రారంభమయ్యాయి.

ఎం.కోటేశ్వరరావు

రెండు సంవత్సరాల ఈ సంక్షోభాన్ని స్థూలంగా చూసినపుడు ఉక్రెయిన్‌పై రష్యా పట్టు మరింత బిగిసింది. భారీ ఎత్తున ఆయుధాలు ఇచ్చిన పశ్చిమ దేశాలు ప్రచారం చేసిన మాదిరి ఉక్రెయిన్ ఎదురు దాడులు ఎలాంటి ఫలితాన్ని ఇవ్వలేదు. రెండు వైపులా ఎందరు మరణించిందీ ఇంతవరకు విశ్వసనీయమైన ఆధారాలు లేవు. లక్షల్లో ప్రాణ నష్టం ఉంటుందని భావిస్తున్నారు. రష్యా మీద ప్రకటించిన ఆర్థిక, ఇతర ఆంక్షలు దేనికీ కొరగాకుండా పోయాయి. ఈ సంక్షోభం ఇంకా ఎంతకాలం కొనసాగుతుందో తెలియదు. అటు అమెరికా, ఇటు రష్యాలోనూ ఎన్నికల్లో ఇది ఒక ప్రధాన అంశంగా మారనుంది. దీంతో రెండింటికీ ఈ సంక్షోభం ప్రతిష్టాత్మకంగా మారింది. ఈ సంక్షోభానికి ఎప్పుడు, ఎలా తెరపడుతుంది అన్న చర్చ జరుగుతున్నది.

తాజా పరిణామాలను చూద్దాం. తూర్పు ఉక్రెయిన్‌లోని అడీవికా ప్రాంతాన్ని రష్యన్ దళాలు స్వాధీనం చేసుకున్నాయి. జన నష్టాన్ని నివారించేందుకు తామే ఖాళీ చేసినట్లు ఉక్రెయిన్ ప్రకటించుకుంది. గత ఏడాది మే నెల తరువాత రష్యన్లకు ఇది పెద్ద విజయంగా చెబుతున్నారు. తగిన సంఖ్యలో మిలిటరీ ఉన్నా వారి దగ్గర మందుగుండు లేకనే ఇది జరిగిందని వార్తలు. అడీవికా పతనం కాగానే తమ వద్ద ఉన్న శతఘ్నులను మొత్తం ఇస్తామని డెన్మార్క్ ప్రకటించింది. మీరు ఇచ్చినా వాటిని వెంటనే వినియోగించే స్థితిలో లేమని ఉక్రెయిన్ చేతులెత్తేసింది. గత రెండు రోజులుగా రష్యా మరిన్ని దాడులకు పూనుకుంది. మ్యూనిచ్ నగరంలో జరుగుతున్న భద్రతా సమావేశంలో జెలెన్‌స్కీ మాట్లాడుతూ 'దయచేసి యుద్ధం ఎప్పుడు ముగుస్తుందని మమ్మల్ని అడగకండి, మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి, పుతిన్ ఇప్పటికీ కొనసాగించటానికి ఎలా వీలవుతున్నదో చూడండి' అని ఐరోపా సమాఖ్యతో అన్నాడు. ఈ సంక్షోభంలో తాము తటస్థంగా ఉన్నామని చైనా మరోసారి స్పష్టం చేసింది. ఐరోపాకు రష్యా ముప్పు కొనసాగుతూనే ఉందని, అది కొన్ని నెలలు, సంవత్సరాలు, ఒక తరం వరకు ఉండవచ్చని బ్రిటన్ లేబర్ పార్టీ నేత డేవిడ్ లామీ అన్నాడు. ఉక్రెయిన్ ఇప్పుడు జీవన్మరణ స్థితిలో ఉందని, దాని భవితను నిర్ణయించేది తామేనని పుతిన్ ప్రకటించాడు. మరో పద్దెనిమిది నెలల పాటు ఉక్రెయిన్ పౌరులకు వీసాలను పొడిగిస్తున్నట్లు బ్రిటన్ తెలిపింది. దీన్నిబట్టి పశ్చిమ దేశాలకు ఈ సమస్య పరిష్కారం పట్ల ఆసక్తి లేదన్నది స్పష్టమౌతోంది.

రెండు సంవత్సరాల తరువాత రష్యాను శత్రు దేశంగా చూస్తున్నప్పటికీ ఐరోపాలో యుద్ధ ఆయాసం కనిపిస్తోంది. ఉక్రెయిన్‌కు రానున్న రోజుల్లో విజయాలు సంభవిస్తే ఫరవాలేదు. లేకుంటే మరింత నీరసం, దాన్నుంచి ఎందుకీ తలనొప్పి అనే భావం కూడా తలెత్తవచ్చు. మొత్తం మీద ఎన్ని మల్లగుల్లాలు పడినా నాటో కూటమి ఐక్యంగానే ఉంది. ఫిన్లండ్ కొత్తగా చేరగా స్వీడన్ ఆ బాటలో ఉంది. ఉక్రెయిన్‌లో రష్యా గెలిస్తే అంతర్జాతీయ రాజకీయ వ్యవస్థ వైపు తిరిగే మలుపు పశ్చిమ దేశాల ప్రయోజనాల ఫణంగా జరుగుతుందని భావిస్తున్నారు. బాల్టిక్ దేశాలు ఉక్రెయిన్‌కు గట్టి మద్దతు ఇవ్వాలని కోరుతుండగా నాటోలోని హంగేరి, స్లోవేకియా పెదవి విరుస్తున్నాయి. నెదర్లాండ్స్, స్లోవేకియాలో గతేడాది జరిగిన ఎన్నికలు నాటో ఐక్యత మీద ప్రశ్నలను ముందుకు తెచ్చాయి. ఉక్రెయిన్‌కు యాభై నాలుగు బిలియన్ డాలర్ల అదనపు సాయం అందించాలన్న ప్రతిపాదనను అడ్డుకొనేందుకు హంగేరీ ప్రయత్నించింది. ఇప్పటి వరకు చూస్తే జెలెన్‌స్కీ దళాలకు తాము ఇచ్చిన ఆధునిక ఆయుధాలను ఉపయోగించటంలో నాటో దేశాలు శిక్షణ ఇస్తున్నాయి తప్ప ముందే చెప్పినట్లు ప్రత్యక్షంగా పాల్గొనటం లేదు. అంతర్జాతీయ వేదికల మీద రాజకీయ మద్దతు, రష్యాను ఒంటరి చేసేందుకు వీలైనదంతా చేస్తున్నాయి.

నాటో దేశాలు పైకి బింకంగా కనిపిస్తున్నప్పటికీ ఉక్రెయిన్ సంక్షోభం నుంచి ఎలా బయటపడాలో వాటికి తోచటం లేదు. నష్టదాయకమైన షరతులతో రష్యాతో రాజీకి అంగీకరించటమా లేక పోరును పొడిగించి ఓటమిని మూటగట్టుకోవటమో ఏదో ఒకటి జరుగుతుందని అనేక మంది నమ్ముతున్నారు. ఏది జరిగినా ప్రపంచ రాజకీయాల్లో అమెరికా, దాని మిత్ర దేశాలకు ప్రతికూలత మరింత పెరుగుతుంది.

కొందరు కొరియా నమూనాలో పోరు ముగియవచ్చని చెబుతున్నారు. 1950 దశకంలో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరి ఒకే దేశంగా ఉండాల్సిన కొరియా రెండు భూభాగాలుగా ఉంది తప్ప సాంకేతికంగా యుద్ధ విరమణ ఒప్పందం ఇప్పటికీ లేదు. దక్షిణ కొరియా రక్షణకు హామీ ఉన్నట్లుగా ఉక్రెయిన్‌కు నాటో రక్షణ హామీని రష్యా ఎట్టి పరిస్థితిలో అంగీకరించదు గనుక అది కూడా జరగకపోవచ్చన్నది మరొక వాదన. ఉక్రెయిన్ సంక్షోభం మొదలైన తరువాత చైనా-రష్యా సంబంధాలు మరింత బలపడటమే గాక రెండూ దగ్గరయ్యాయి. అంటే ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో మాదిరి రెండు శిబిరాలుగా ప్రపంచం చీలిందని సూత్రీకరించేవారు కూడా లేకపోలేదు. తటస్థంగా ఉన్నా, ఆయుధాలను సరఫరా చేయకున్నా, పశ్చిమ దేశాల ఆంక్షల ప్రభావం నుంచి తప్పించేందుకు చైనా ఇటీవలి కాలంలో రష్యా నుంచి తన దిగుమతులను పెంచుకొన్నది. ఈ పరిణామంతో అట్లాంటిక్ ప్రాంత దేశాలు వీటికి వ్యతిరేకంగా దగ్గర అవుతున్నాయి. రక్షణ బడ్జెట్లను, మిలిటరీని పెంచుతున్నాయి. గత ప్రచ్ఛన్న యుద్ధానికి ఇప్పటిదానికి చాలా తేడా ఉన్నది. సోవియట్-చైనా బంధం కంటే ఇప్పుడు చైనా-రష్యా బంధం ఎంతో ప్రాధాన్యత కలిగింది. నాడు చైనా ఆర్థికంగా మిలిటరీ రీత్యా నేటి మాదిరి బలంగా లేదు. గతంలో సోవియట్-చైనా మధ్య ఉన్న విబేధాలను అమెరికా వినియోగించుకుంది, ఇప్పుడు అలాంటి అవకాశం లేదు.

ప్రస్తుత పరిస్థితిని చూస్తుంటే ఏ పక్షమూ గెలిచే లేదా ఓడిపోయే స్థితి లేదని మరికొంత కాలం కొనసాగుతుదంటున్నవారు కొందరు. గత ఏడాది ఆర్భాటం చేసి ప్రారంభించిన ఎదురుదాడిలో మొత్తంగా చూసినపుడు ఉక్రెయిన్‌కు మరిన్ని నష్టాలు, కొత్త ప్రాంతాలను కోల్పోవటం, ఆత్మరక్షణలో భారీ సంఖ్యలో ప్రాణాలను బలిపెడుతున్నది. మరోవైపు రష్యా కూడా ప్రాణాలను పెద్ద సంఖ్యలో కోల్పోవటంతో పాటు యుద్ధ సామగ్రిని కూడా భారీగా నష్టపోతున్నది. రానున్న ఎన్నికల కారణంగా పెద్ద సంఖ్యలో మిలిటరీ రిక్రూట్‌మెంట్లు కూడా చేసే పరిస్థితి లేదు. జనాభా రీత్యా తక్కువ సంఖ్య ఉన్న ఉక్రెయిన్‌కు ఇంకా కష్టం. పశ్చిమ దేశాలు ఊహించినదానికి భిన్నంగా పుతిన్ తనకు కావాల్సిన ఫిరంగి గుండ్లు తదితరాలను ఇరాన్, ఉత్తర కొరియా నుంచి పొందుతున్నాడు. ఉక్రెయిన్‌కు నాటో సరఫరాలు సరేసరి. ఉక్రెయిన్ లొంగుబాటు తప్ప మరే చర్చలూ లేవని పుతిన్ తెగేసి చెప్పాడు. పదేళ్ల నాడు కోల్పోయిన క్రిమియాతో సహా అన్ని ప్రాంతాలను తిరిగి తమకు అప్పగిస్తే తప్ప రాజీ లేదని జెలెన్‌స్కీ చెప్పటం, ఈ ఏడాది అమెరికా ఎన్నికలు ఉన్నందున ఏడాది పొడవునా పోరు కొనసాగవచ్చు.

★

సామాజిక న్యాయమేది?

అంతరాలతో కూడుకున్న భారత దేశంలో సామాజిక న్యాయం ఆమడ దూరంలో వుంది. పేద బడుగు బలహీన వర్గాల జీవితాలలో ఆశించిన స్థాయిలో మార్పు రాలేదు. ఆక్స్‌ఫామ్ సంస్థ 'సర్వైవల్ ఆఫ్ ది రిచెస్ట్' పేరిట భారత్‌లోని ఆర్థిక అసమానతలపై నివేదిక విడుదల చేసింది. ఈ నివేదిక సారాంశం సామాజిక అసమానతలను బహిర్గతం చేస్తుంది. తద్వారా దేశంలో అభద్రతా భావం పెరిగి సంఘర్షణలకు దారి తీసే అవకాశం ఉంది. సామాజిక, ఆర్థిక అంతరాలతో నిమిత్తం లేకుండా పౌరులందరికీ సమాన అవకాశాలు, వనరులు అందాలని ఉద్ఘాటిస్తూ భారత రాజ్యాంగం సామాజిక న్యాయానికి పట్టం కట్టింది. సామాజిక న్యాయ సాధనకు చేసే చట్టాలన్నింటికీ రాజ్యాంగమే మూలాధారం. ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు పౌరులందరికీ సమానంగా వర్తిస్తాయి. విద్యా ఉద్యోగాల్లో బడుగు వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడం, షెడ్యూల్డ్ కులాలు, తెగలపై అత్యాచారాల నిరోధానికి 1989లో చట్టం చేయడం సామాజిక న్యాయ సాధనకు గొప్ప పునాది. పౌర హక్కుల రక్షణ చట్టం (1955) మరో కీలక మలుపు. ఉచితంగా చదువు నేర్పడానికి తెచ్చిన విద్యా హక్కు చట్టం (2009) సైతం సామాజిక న్యాయ సాధనలో భాగమే. సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన వర్గాల పిల్లలకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు 25 శాతం సీట్లు కేటాయించాలని ఈ చట్టం నిర్దేశిస్తోంది. కావున ప్రభుత్వాలు గట్టి సంకల్పంతో ఆ దిశగా ముందడుగు వేయాలి. ప్రాదేశిక, సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో అసమానతలకు తావు లేకుండా చూస్తూ సమానావకాశాలు కల్పించడం ద్వారా సామాజిక న్యాయం సాధించాలి. అందుకోసం ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయాలి.

- సంపతి రమేష్ మహారాజ్

కిం కర్తవ్యం?

- రాజమహేంద్రవరం సిటీ, రూరల్‌లో పోటీ లేనట్లేనా?
- టిడిపి నేతల్లో మొదలైన అంతర్మథనం
- పవన్ సమీక్ష అనంతరం మారిన పరిణామాలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కిం. కర్తవ్యం ఏంటి? ఇప్పుడేం చేయాలి? అంటూ రాజమహేంద్రవరం సిటీ, రూరల్ నియోజక వర్గాల టిడిపి శ్రేణుల్లో అంతర్మథనం మొదలైంది. ముఖ్యనేతల నుంచి క్షేత్రస్థాయి కార్యకర్తల వరకూ ఈ ప్రశ్న వెంటాడుతోంది. టిడిపి, జనసేన పొత్తు నేపథ్యంలో అసెంబ్లీ స్థానాల పోటీపై కొంత కాలంగా ఉత్కంఠ నెలకొన్న విషయం విదితమే. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో టిడిపికి క్షేత్రస్థాయి వరకూ బలమైన కేడర్ ఉందని చెబుతుండగా, సామాజిక తరగతుల సమీకరణలతో జనసేన పార్టీ అభ్యర్థులు పోటీకి సై అంటున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇప్పటికే రాజానగరం నుంచి జనసేన పోటీ చేస్తోందని ప్రకటించారు. తాజాగా జిల్లాలోని ముఖ్యనేతలతో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం పవన్ కల్యాణ్ ఎటువంటి ప్రకటనా చేయలేదు. కానీ, రాజమహేంద్రవరం రూరల్ నుంచి తాను బరిలో నిలబడతానని జనసేన జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ ప్రకటించారు. బిజెపి నేత సోము వీర్రాజు రాజమహేంద్రవరం సిటీ నుంచి లేదా ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తానని గతంలో ప్రకటించిన విషయం విదితమే. బిజెపి ఎంపీ అభ్యర్థిగా దగ్గుబాటి పురందేశ్వరి రాజమహేంద్రవరం నుంచి బరిలో ఉంటారనే వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. కొన్ని రోజులుగా టిడిపి అధినేత చంద్రబాబు బిజెపితో సైతం పొత్తు కోసం ప్రయత్నిస్తున్నారు. ఈ మేరకు ఢిల్లీ స్థాయిలో చర్చలు జరుపుతున్నారు. సీట్ల కేటాయింపులు, సర్దుబాట్ల గురించి ప్రకటించడమే ఇక తరువాయి. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం సిటీ నియోజక వర్గం కూడా పొత్తులో భాగంగా బిజెపికి కేటాయిస్తే దాదాపుగా టిడిపి పోటీలో లేనట్లేననే ఆందోళన టిడిపి నేతలను వెంటాడుతోంది. ఆ పార్టీకి కంచుకోట అయిన రాజమహేంద్రవరం సిటీ, రూరల్ స్థానాల్లో పోటీకి దూరమనే సంకేతాలు వినిపిస్తున్నాయి. 2019లో రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి విజయదుందుభి మోగించింది. ఫ్యాన్ గాలిలోనూ రాజమహేంద్రవరం సిటీ, రూరల్ స్థానాల్లో సైకిల్ నిలదొక్కుకుంది. విజయం సొంతం చేసుకుంది. ఈ రెండు నియోజకవర్గాల్లోనూ అభ్యర్థులిద్దరూ సుమారు 15 వేలకు పైగా మెజారిటీతో గెలుపొందారు. ఆదిరెడ్డి అప్పారావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి చొరవతో టిడిపికి క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఉండగంతో విజయం వరించింది. ప్రస్తుతం అధినేత నిర్ణయాలు ముఖ్యనేతల నుంచి క్షేత్రస్థాయి నేతల వరకూ ఆందోళనకు గురి చేస్తున్నాయి. రాజాగనరంలో టిడిపిలో ఇప్పటికే ముసలం మొదలైంది. జనసేనకు సహకరించబోమని అక్కడి టిడిపి శ్రేణులు స్పష్టం చేశాయి. రాజమహేంద్రవరం సిటీ, రూరల్ స్థానాలపై తాత్సార్యం చేయకుండా స్పష్టత ఇవ్వాలని కేడర్ కోరుకుంటున్నారు. అధినేత ప్రకటన కోసం ఎదురు చూస్తున్నారు.

ఇజ్రాయిలీ నౌకలో ఆయుధాల లోడింగ్, అన్‌లోడింగ్‌కు

కార్మికుల తిరస్కృతి

న్యూఢిల్లీ: ఇజ్రాయిల్‌కు మిలిటరీ కార్గో నౌకలోకి ఆయుధాలను లోడింగ్ చేసేందుకు జల రవాణా కార్మికులు నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. పదకొండు ఓడరేవుల్లోని 3,500 కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న వాటర్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు దేశవ్యాపితంగా 11 ప్రధాన ఓడ రేవులకు చెందిన కార్మికులు నౌకలోకి ఆయుధాలను ఎక్కించడం కానీ, దించడం కానీ చేయబోమన్నారు. ఇజ్రాయిల్ గాజాలో సాగిస్తున్న దారుణ మారణకాండకు నిరసనగాను, కాల్పుల విరమణను తిరస్కరించడానికి వ్యతిరేకంగానే తాము ఈ నిర్ణయం తీసుకున్నామని వాటర్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ తెలిపింది. ఇటీవల ఇజ్రాయిల్ గాజాపై జరిపిన దాడిలో వేలాది మంది పాలస్తీనీయులు సర్వస్వం కోల్పోయి వీధిన పడ్డారని, ఇజ్రాయిలీ బాంబుదాడుల్లో పిల్లలు, మహిళల శరీరాలు తునాతునకలయ్యాయని, పిల్లల మృత దేహాలను తల్లిదండ్రులు గుర్తించడానికి కూడా వీలు లేకపోయిందని, ఇలా పాలస్తీనీయులను అనేక కష్ట నష్టాలకు గురి చేస్తున్న ఇజ్రాయిల్ దాష్టీకాలను తాము తీవ్రంగా నిరసిస్తున్నామని వాటర్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు టి నరేంద్రరావు 'ది వైర్' కు తెలిపారు. పాలస్తీనీయులకు ఫెడరేషన్ తమ పూర్తి సంఘీభావాన్ని తెలియజేస్తోందని ఆయన అన్నారు.

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS
బ్రాంచి చిరునామా : 40-5-19/17, 1వ అంతస్తు, సిద్దార్థ కాలేజి బస్టాప్ దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ - 520010. సెల్ : 7625079119
Email: vijaywada@canfinhomes.com. CIN:L85110KA1987LC008699

స్థిరాస్తి అమ్మకం కొరకు వేలం ప్రకటన

అనుబంధం - (రూల్ 8 (6) కి సంబంధించిన నిబంధనలను చూడండి)
సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు నోటీసు

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి "ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు తనఖా / కుదువ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తిని కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, విజయవాడ బ్రాంచి యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనం చేసుకొని కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ కు చెందిన బకాయి మొత్తమును ఋణగ్రహీత శ్రీ ఒగ్గు రాజేష్ (అప్లికెంట్) 2) శ్రీమతి ఒగ్గు దీప్తి (కో-అప్లికెంట్), ల నుండి తేది : 20-02-2024 నాటికి భవిష్య వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలుపుకొని రూ. 38,75,834/- (అక్షరాలా ముప్పై ఎనిమిది లక్షల డెబ్బై ఐదువేల ఎనిమిది వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే) వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని "ఎక్కడ ఎలా ఉన్నదో", "ఏది ఎలా ఉన్నదో" మరియు ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే" ప్రాతిపదిన తేది : 27-03-2024 న అమ్ముటకు నిర్ణయించడమైనది. సదరు ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ. 31,00,000/- (అక్షరాలా ముప్పై ఒక్క లక్ష మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ. 3,10,000/- (అక్షరాలా మూడు లక్షల పది వేల రూపాయలు మాత్రమే) గా నిర్ణయించడమైనది.

స్థిరాస్తి వివరములు :

కృష్ణా జిల్లా, విజయవాడ, నందమూరి నగర్, మున్సిపల్ వార్డు నెం. 16, డి.నెం. 43-106/1-45, ఆర్.ఎస్.నెం. 23/2 వద్ద మొత్తం 799.25 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన చందమామ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్ నందు అవిభక్త వాటా 39.96 చ॥గ॥లతో పాటు ప్లింత్ ఏరియా 788 చ॥అ॥లు, కామన్ ఏరియా 212 చ॥అ॥, స్కూటర్ & కార్ పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥ల విస్తీర్ణంతో రెండవ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. 304కి చెందిన నివాస ఫ్లాట్. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్ మరియు మెట్లు, **పడమర :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము. **స్థలమునకు హద్దులు : తూర్పు :** గులూరు సుబ్రహ్మణ్యం రాజు గారి ఆస్తి, **దక్షిణం :** మున్సిపల్ రోడ్డు, **పడమర :** ఇతరుల ఆస్తి, **ఉత్తరం :** సాగి పరమేశ్వరమ్మ గారి ఆస్తి.

Encumbrance : NIL

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలను అధికారిక వెబ్‌సైట్ కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వద్ద (www.bankeauctionwizard.com) లభించును. క్రింద తెలిపిన లింకు అనగా ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా : https://www.canfinhomes.com/searchauction.aspx ను రిఫర్ చేయండి.

తేది : 20-02-2024
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

మరోసారి తల్లిదండ్రులైన విరాట్ కోహ్లి దంపతులు

ముంబయి: టీం ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పారు. అనుష్క, తాను మరోసారి తల్లిదండ్రులమయ్యామని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ నెల 15న ఈ జంట పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. రెండో సంతానానికి 'అకాయ్' అనే పేరు పెట్టామని తెలిపారు. తమ వ్యక్తిగత గోప్యతను గౌరవించాలని నెటిజన్లు, ఫ్యాన్స్‌ని కోహ్లీ కోరారు. ఈ జంట 2021 జనవరి 11న తొలి సంతానంలో వామిక అనే ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. తాజాగా కుమారుడు జన్మించడంతో వామికకు సోదరుడు వచ్చాడని సంతోషంతో మురిసిపోతూ.. కోహ్లీ తన సంతోషాన్ని సోషల్ మీడియాలో పంచుకున్నారు.

ఉద్యోగుల పట్ల ప్రభుత్వానికి గౌరవం లేదు

- ఎపిఎన్‌జిఒ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వానికి ఉద్యోగుల పట్ల ఏ మాత్రమూ గౌరవం లేదని, జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాలు చాయ్ బిస్కెట్లకే పరిమితమయ్యాయని ఎపిఎన్‌జిఒ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వ ఆర్థిక, ఆర్థికేతర, సామాజిక సమస్యలు పరిష్కారం కోసం జెఎసి ఇచ్చిన పిలుపులో భాగంగా ఎన్‌టిఆర్ జిల్లా జెఎసి అధ్యక్షులు ఎ విద్యాసాగర్ అధ్యక్షతన విజయవాడలో జరిగిన ధర్నాలో బండి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందివున్న అబద్ధాలతో ఉద్యోగులను మోసం చేస్తోందని తెలిపారు. డిఎ బకాయిలు ఇవ్వాలంటే 12వ పిఆర్‌సి వేస్తున్నామన్నారని, ఇప్పటి వరకూ కమిషన్ కోసం కార్యాలయం కూడా కేటాయించలేదని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పడని నిర్ధారించుకున్న తరువాతే తాము కార్యాచరణ రూపొందించుకున్నామని పేర్కొన్నారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు దయనీయ స్థితిలో ఉన్నారని అన్నారు. 27వ తేదీన జరిగే ఆందోళన లోపు సమస్య పరిష్కారం కాకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఎన్‌టిఆర్ జిల్లా జెఎసి కన్వీనర్ విద్యాసాగర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులు దాచుకున్న సొమ్మును కూడా ప్రభుత్వం వాడుకుంటోందని అన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే జెఎసిలో ఉన్న 104 సంఘాలు తీవ్ర ఆందోళనకు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఆందోళనలో పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో ఈడల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడినది)
నమోదిత కార్యాలయం: 5వ ఫ్లోర్, టవర్ 3, వింగ్ బి, కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్, కుర్లా (వెస్ట్), ముంబయి 400070
శాఖా కార్యాలయం : 3వ మరియు 4వ అంతస్తు, శ్రీ ప్రశాంతి సాయి టవర్స్, ప్లాట్ నం.68, మున్సిపల్ నం.8-2-248, నాగార్జున హిల్స్, రోడ్డు నం.1, బంజారా హిల్స్, పంజాగుట్ట వద్ద, హైదరాబాద్-500082.

ఇ-వేలం- చట్టబద్ధమైన 30 రోజుల విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 క్రింద ఇ-వేలం ద్వారా విక్రయం.
సాధారణ ప్రజలకు, ముఖ్యంగా రుణగ్రహీత/హామీదారులకు ఈ నోటీసు ద్వారా తెలియచేయునది ఏమనగా రుణబకాయిల రికవరీ ప్రక్రియ పూర్తయ్యే వరకూ జమ అయ్యే వడ్డీ, ఇతర వర్తించే ఖర్చులు, ఛార్జీల కోసం ఈ దిగువ పేర్కొనబడిన ఆస్తి **'ఎక్కడ ఉందో అలాగే', 'ఉన్నది ఉన్నట్లుగా'** మరియు **'ఏమైనా ఉంది'** ప్రాతిపదికపై విక్రయించబడును. ఈ దిగువ పేర్కొన్న ఆస్తిని రుణగ్రహీత(లు), సహరుణగ్రహీత(లు), హామీదారు(లు) పొందిన రుణ సౌకర్యాల కోసం మెసర్స్ నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఈడల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడినది) కు తనఖా పెట్టబడినవి. ఈ దిగువ పేర్కొనబడిన సెక్యూర్డ్ అస్సెట్స్‌ను సెక్యూర్డ్ క్రెడిటార్ భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు.

క్ర. సం	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారుల పేరు	రికవరీ మొత్తం	రిజర్వ్ ధర, ఇఎమ్‌డి	వేలం తేదీ మరియు సమయం	తనిఖీ తేదీ మరియు సమయం	లాంఛనప్రాయ/ భౌతిక స్వాధీనత తేది
10.	కర్నాల గోవిందరావు (రుణ గ్రహీత) అప్పల నారాయణమ్మ కర్నేన (సహ-రుణగ్రహీత)	లాన్ నెం. LVIJSTH0000017498 కొరకు 20.02.2024 నాటికి రూ. 17,94,831.03/- (పదిహేడు లక్షల తొంభై నాలుగు వేల ఎనిమిది వందల ముప్పై ఒక్క రూపాయల మూడు పైసలు మాత్రమే) + దానిపై తదుపరి వడ్డీ + చట్టపరమైన ఖర్చులు	రూ. 28,56,000/- (ఇరవై ఎనిమిది లక్షల యాభై ఆరువేలు రూపాయలు మాత్రమే). బయానా: రూ. 2,85,600/- (రెండు లక్షల ఎనభై ఐదు వేల ఆరు వందల రూపాయలు మాత్రమే)	26-03-2024 ఉ॥ 11 గంటల నుండి మ॥12 గం.ల మధ్య (5 నిమిషముల అపరిమిత పొడిగింపులతో)	05-03-2024న ఉ॥11.00 నుండి మ॥ 3.00 గం.ల మధ్య	11.09.2023

సెక్యూర్డ్ అస్సెట్ వివరాలు: విజయవాడ 521108, కృష్ణ, ప్రసాదంపాడు గ్రామ పంచాయతీ, ఆర్.ఎస్.నం.76/1, 76/2, డో.నం.7-93/8 లో మొత్తం ఆ భాగం మరియు పార్సిల్ సాయి భవాని ఎన్‌క్లేవ్, గ్రౌండ్ ఫ్లోర్, బేరింగ్ ఫ్లాట్ నం.జి.ఎఫ్-1 కొలత 24.0 చ.గ.లు. లేదా 20.06 చ.మీ.లు. అవిభక్త వాటా బయట 168.0 చ.గ.లు. లేదా 140.46 చ.మీ.లు. **హద్దులు : ఉత్తరం :** కుటుంబ సుబ్బారావు ఆస్తి, **దక్షిణం :** జి.వి.రామారావు ద్వారా ఇతరులకు అమ్మిన ఆస్తి, **తూర్పు :** ఎస్. సౌమ్య ఆస్తి, **పడమర :** 18.0 అ.లు. వెడల్పు బజార్.

గమనిక: 1. వేలం ప్రక్రియ ఆన్‌లైన్‌లో **https://sarfaesi.auctiontiger.net** ద్వారా నిర్వహించబడును. చెల్లుబాటు అయ్యే ఇ మెయిల్‌ఐడి ప్రూఫ్, ఫొటోప్రూఫ్, పాన్‌కార్డ్ ను కలిగి ఉన్న బిడ్డర్లు మాత్రమే ఇఎమ్‌డిని **DEMAND DRAFT/ NEFT/RTGS** ద్వారా చెల్లించిన బిడ్డర్‌దారులు మాత్రమే 'ఆన్‌లైన్ ఇ-వేలం'లో పాల్గొనేందుకు అర్హులు.
2. ఆసక్తి కలిగిన బిడ్డర్‌దారులు తమ ఇఎమ్‌డిని డిమాండ్ డ్రాఫ్ట్/ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చెల్లించాల్సి వుంటుంది.
3. లబ్ధిదారుని పేరు: ఈడిల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్యాంక్ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అకౌంట్ నం.: **65226845199, SARFAESI- Auction, EDELWEISS HOUSING FINANCE LIMITED, IFSC code: SBIN0001593.**
4. ఇఎండితో సహా ఆన్‌లైన్‌లో బిడ్‌ఫారమ్ దరఖాస్తును దాఖలు చేయుటకు చివరి తేదీ 25.03.02024
విక్రయం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కొరకు **https://sarfaesi.auctiontiger.net** లేదా శ్రీ.మౌలిక్ శ్రీమలి ఫోన్ : +91- 6351896643/9173528727 ద్వారా కానీ, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి **Support@auctiontiger.net.** ద్వారా కానీ సంప్రదించగలరు.

మొబైల్ నెం. 8885161710/8885462308
తేదీ: 21.02.2024
సం/- అధీకృత అధికారి
నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో ఈడల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడినది)

9న వికలాంగుల 'చలో అమరావతి'

- పింఛను రూ.6 వేలకు పెంచాలి
: మంద కృష్ణ మాదిగ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

వికలాంగుల సమస్యలపై వచ్చే నెల 9న చలో అమరావతి నిర్వహిస్తున్నట్లు ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు, వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ తెలిపారు. గుంటూరులో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వికలాంగులకు తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా ఎపిలో కూడా పింఛను రూ.6 వేలకు పెంచాలని కోరారు. వికలాంగుల సమస్యలపై సిఎం జగన్ స్పందించాలని విజ్ఞప్తి చేశారు. 2018లో తెలంగాణ ప్రభుత్వం రూ.3 వేలకు పింఛను పెంచగా, ఎపిలో కూడా వైసిపి ప్రభుత్వం రూ.3 వేలు చేసిందని గుర్తు చేశారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పింఛనును రూ.6 వేలకు పెంచేందుకు హామీ ఇచ్చిందని, ఈ మేరకు వచ్చే ఏప్రిల్ నుంచి పెంచేందుకు సన్నాహాలు చేస్తోందని తెలిపారు. జగన్ కూడా ఏప్రిల్ నుంచి పెంచాలని కోరారు. కొత్త జిల్లాల్లో వికలాంగుల సంక్షేమ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, భార్య, భర్తలు ఇద్దరూ వికలాంగులైతే ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వికలాంగుల పింఛన్ల తొలగింపులో నిబంధనలు తొలగించాలని, సదరం సర్టిఫికెట్ ఉన్న వికలాంగులకు కార్పొరేట్ ఆస్పత్రిలో ఉచిత వైద్యం అందించాలని, వికలాంగులకు ప్రయివేటు సంస్థల్లో కూడా ఐదు శాతం రిజర్వేషను అమలు చేయాలని, స్వయం ఉపాధికి రూ.15 లక్షల వరకు రుణం ఇవ్వాలని కోరారు. వికలాంగుల హక్కుల సమితి రాష్ట్ర అధ్యక్షులు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్, కోర్ కమిటీ చైర్మన్ అందె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కృష్ణమాదిగ

జమ్ములో మోడీ పర్యటన

జమ్ము : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంగళవారం పర్యటించారు. జమ్ములో జరిగిన ఒక సభలో వర్చువల్‌గా అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. దేశంలోనే అతి పొడవైన రైలు సొరంగం (టి-50)ను కూడా ప్రారంభించారు. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్ ప్రాజెక్టులో భాగంగా సొరంగంను నిర్మించారు. దీని పొడవు 12.77 కి.మీ. అలాగే ఈ కార్యక్రమంలోనే మోడీ ఆంధ్రప్రదేశ్‌లోని ఐఐఎం-వైజాగ్, తిరుపతిలోని ఐఐటి, ఐఐసిఇఆర్‌లకు శాశ్వత భవనాలను ప్రారంభించారు. కర్నూల్‌లోని ఐఐటిడిఎం, శ్రీసిటీలోని ఐఐఐటిలకు కూడా శాశ్వత భవనాలను వర్చువల్‌గా ప్రారంభించారు. మంగళవారం సుమారు 32 వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బహిరంగ సభలో ప్రసంగిస్తూ కుటుంబ రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. జముకాశ్మీర్ అనేక దశాబ్దాలుగా రాజవంశ రాజకీయాల బాధితురాలిగా ఉందన్నారు. వంశపారంపర్య రాజకీయాలు చేస్తున్న వారు తమ ప్రయోజనాల కోసం మాత్రమే చూసుకున్నారు తప్ప మీ ప్రయోజనాలను పట్టించుకోలేదని అన్నారు. వంశపారంపర్య రాజకీయాల వల్ల ఎక్కువగా నష్టపోయింది యువతేనని వెల్లడించారు. తమ కుటుంబం గురించి మాత్రమే ఆలోచించే వ్యక్తులు మీ కుటుంబం గురించి చింతించరని చెప్పారు.

విద్యుదుత్పత్తి కేంద్రాలను కెఆర్ఎంబి పరిధిలోకి తేవాలి

- రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌పై విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కృష్ణా నదీ పరివాహ ప్రాంతంలో తెలుగు రాష్ట్రాల్లో ఉన్న విద్యుత్ కేంద్రాలను కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కెఆర్ఎంబి) పరిధిలోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సర్వోన్నత న్యాయస్థానం వాయిదా వేసింది. 2021 మొదట్లో అప్పటి తెలంగాణ ప్రభుత్వం అనుమతులు లేకుండా విద్యుదుత్పత్తి కేంద్రాల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని కేంద్రానికి ఫిర్యాదు చేసిన ఎపి ప్రభుత్వం, అదే ఏడాది జులైలో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సంబంధిత అథారిటీ అనుమతి లేకుండా తెలంగాణ ప్రభుత్వం తమ పరిధిలో ఉన్న విద్యుత్ కేంద్రాల నుంచి విద్యుదుత్పత్తి చేస్తోందని పిటిషన్‌లో పేర్కొంది. తెలంగాణ నిర్ణయం వల్ల ప్రాజెక్టుల్లో నీటి వాటా వినియోగంలో తేడాలు వస్తున్నాయని తెలిపింది. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు గతంలో విచారణ చేపట్టి కేంద్రానికి, కెఆర్ఎంబి, తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ జెన్‌కో సిఎమ్‌డిలకు నోటీసులు జారీ చేసింది. కాగా, ఈ పిటిషన్ మంగళవారం మరోసారి జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. ఈ వ్యవహారంపై సుదీర్ఘ వాదనలు వినిపించాల్సి ఉందని తెలంగాణ తరపున సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ విన్నవించారు. స్పందించిన ధర్మాసనం... ఏప్రిల్ 30న తుది వాదనలు వింటామని స్పష్టం చేసింది.

తీవ్ర ముప్పులో వేలాది చిత్తడి నేలలు

- జైరాం రమేష్

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా వేలాది చిత్తడి నేలలు ప్రతిరోజూ తీవ్ర ముప్పును ఎదుర్కొంటున్నాయని, పర్యావరణపరంగా ఎంతో కీలకమైన చిత్తడి నేలలను రక్షించుకోవడం చాలా అవసరమని కాంగ్రెస్ నాయకులు, కేంద్ర పర్యావరణ శాఖ మాజీ మంత్రి జైరాం రమేష్ తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా ఖాతాలో రమేష్ పోస్ట్ చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 80 రామ్‌సర్ క్షేత్రాలు ఉన్నాయని, గరిష్ఠంగా తమిళనాడులో 16, ఉత్తరప్రదేశ్‌లో 10 ఉన్నాయని అన్నారు. చిత్తడి నేలలు రక్షణపై 1971లో ఇరాన్ దేశంలోని రామ్‌సర్ పట్టణంలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో భారత్ సంతకం చేసింది. ఈ సమావేశానికి భారత ప్రతినిధిగా ప్రముఖ పక్షి శాస్త్రవేత్త సలీం అలీని అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ పంపారు. అప్పటి నుంచి చిత్తడి నేలలను 'రామ్‌సర్ క్షేత్రాలు'గానూ పేర్కొంటారు. 'ఇది ఎలా జరిగిందో నా పుస్తకం 'ఇందిరా గాంధీ: ఎ లైఫ్ ఇన్ నేచర్'లో వివరించాను' అని జైరాం రమేష్ తెలిపారు. ఒడిషాలోని చిలికాను 1981 అక్టోబర్ 1న దేశంలో తొలి రామ్‌సర్ క్షేత్రంగా గుర్తించారని ఆయన గుర్తుచేశారు. భారత్ జోడో న్యాయ్ యాత్రకు మంగళవారం విరామం ఇవ్వడంతో ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ జిల్లాలోని రామ్‌సర్ క్షేత్రమైన సమసాపూర్ పక్షుల అభయారాణ్యాన్ని దర్శించినట్లు జైరాం రమేష్ తెలిపారు. ఈ క్షేత్రం సుమారు 2 వేల ఎకరాల్లో విస్తీర్ణంలో విస్తరించి ఉందని, కొంగలతో సహా అనేక రకాల పక్షులకు ఆవాసంగా ఉందని తెలిపారు. దేశవాప్తంగా రామ్‌సర్ సదస్సు పరిధిలోకి రాని వేలాది చిత్తడి నేలలు ఉన్నాయని, వీటి పరిరక్షణ చాలా అవసరమని జైరాం రమేష్ తెలిపారు.

దీక్షల్లో కూర్చున్న స్టీల్‌ప్లాంట్ కార్మికులు

'ఉక్కు' పరిరక్షణ కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచాలి

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ ఉక్కు వంటి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం దేశంలోని ప్రతి ఉద్యోగి బాధ్యతని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు అన్నారు. ఈ నేపథ్యంలో అందరూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కోరారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 1104వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో స్టీల్ ఇఎస్ అండ్ ఎఫ్, ఎఫ్ఎండి, ఇఆర్ఎస్, సేఫ్టీ, టెక్, ఎస్ఎసిడి, ఆగ్రో విభాగాలకు చెందిన ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ చైర్మన్ డి ఆదినారాయణ మాట్లాడారు. ఏకతాటిపై జరుగుతున్న ఉక్కు పరిరక్షణ ఉద్యమాలను మరింత ఉధృతం చేయాల్సి ఉందన్నారు. ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని, పూర్తి స్థాయి సామర్థ్యంతో నడపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేయాలని చూస్తున్న కేంద్ర బిజెపిని రానున్న ఎన్నికల్లో ఓడించాలని కోరారు.

బిఎమ్‌డబ్ల్యూ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
ది ఒబెరాయి కార్పొరేట్ టవర్, బిల్డింగ్ నం.11, 1వ అంతస్తు, డిఎల్‌ఎఫ్ సైబర్ సిటీ, ఫేజ్-2, గురుగ్రామ్ 122002, హర్యాణ, ఇండియా,
టెలి: +91 124 4958600; ఇ-మెయిల్: sarfaesi.bmwfs@bmw.in

అనుబంధం-4-ఎ (రూల్ 8(6)కు నియమాలను చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.
ఏదైతే, బిఎమ్‌డబ్ల్యూ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇకపై **"బిఎమ్‌డబ్ల్యూ ఫైనాన్షియల్ సర్వీసెస్"** గా పేర్కొనబడుతుంది) యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (ఇకపై **"సర్ఫేసీ యాక్ట్"**గా పేర్కొనబడుతుంది) మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (ఇకపై **"రూల్స్"**గా పేర్కొనబడుతుంది) యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది: **13.09.2021** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీత/హామీదారు/ తాకట్టుదారులను నోటీసులో పేర్కొనబడిన మొత్తాలతో పాటు వడ్డీతోసహా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
అయితే, రుణగ్రహీత/హామీదారులు/తాకట్టుదారులు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, బిఎమ్‌డబ్ల్యూ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇక్కడ దిగువ రూల్స్‌తో చదువబడే సర్ఫేసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద **07.12.2021**న భౌతికంగా స్వాధీనం చేసుకోవడమైనది. ఇందుమూలంగా సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ తాకట్టుదారు(లు)కు ప్రకటన ఇవ్వడమేమనగా, ఇందు దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటర్‌కు తాకట్టు/చార్జ్‌చేయబడినది, దానిని ఇక్కడ దిగువ పేర్కొన్నట్లు **"ఎక్కడ ఉందో అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదైనా ఉంది"** ప్రాతిపదికన బిఎమ్‌డబ్ల్యూ ఫైనాన్షియల్ సర్వీసెస్ యొక్క అధీకృత అధికారి ద్వారా ఇ-వేలం పద్ధతిన విక్రయించబడుతుంది.
రుణగ్రహీత, హామీదారు, తనఖాదారుల మరియు రికవర్‌చేయవలసిన మొత్తం వివరాలు :

క్ర.సం.	రుణగ్రహీతలు/ హామీదారులు/ తాకట్టుదారులు	బకాయి మొత్తం (ఐఎన్ఆర్)
1)	**తల్వార్ మొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, (రుణగ్రహీత) గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నం.160 (44/45) సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్-500003.** **అరుణ తల్వార్ (సహ రుణగ్రహీత)** 8-2-293/82/హెచ్‌హెచ్/26, హుడా హైట్స్ రోడ్ నం.12, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. **శ్రీ సరళ్ తల్వార్ (హామీదారు)** 7-2-31/ఎ, బి-31, 1వ అంతస్తు, ఇండస్ట్రియల్ ఎస్టేట్, తల్వార్ టవర్స్, సనత్ నగర్, హైదరాబాద్-500018. **శ్రీ సునిల్ తల్వార్ (హామీదారులు)** 8-2-293/82/హెచ్‌హెచ్/26, హుడా హైట్స్ రోడ్ నం.12, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. **భర్తేపుడి శ్రీనివాస్, (హామీదారులు) గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నం.160 (44/45) సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్-500003.** **శ్రీ సాకేత్ తల్వార్, (హామీదారులు)** 7-2-31/ఎ, బి-31, 1వ అంతస్తు, ఇండస్ట్రియల్ ఎస్టేట్, తల్వార్ టవర్స్, సనత్ నగర్, హైదరాబాద్-500018. **శ్రీ తల్వార్ ఆటో గ్యారేజెస్ ప్రైవేట్ లిమిటెడ్, (హామీదారులు)** 7-2-31/ఎ, బి-31, 1వ అంతస్తు, ఇండస్ట్రియల్ ఎస్టేట్, తల్వార్ టవర్స్, సనత్ నగర్, హైదరాబాద్-500018.	31.08.2021 నాటికి **రూ. 30,67,29,390/-** (ముప్పై కోట్ల అరవై ఏడు లక్షల ఇరువై తొమ్మిది వేల మూడు వందల తొంభై రూపాయలు మాత్రమే), ఏవేని క్రెడిట్స్ ఉన్నా తీసివేసి, రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు బకాయిగా దానిపై వడ్డీ మరియు వ్యయాలు మరియు చార్జ్‌చేయబడని అన్నీ ఇతర చార్జీలతో సహా.

స్థిరాస్తి, రిజర్వు ధర, బయానా మొత్తం (ఇఎండి), ఏవేని, తెలిసిన రుణభారాలు పూర్తి వివరాలు, అమ్మకం యొక్క ఇతర వివరాలు క్రింది విధంగా:

క్ర. సం.	స్థిరాస్తి/ఆస్తి వివరణ	రిజర్వు ధర (ఐఎన్ఆర్)	ఇఎమ్‌డి (ఐఎన్ఆర్)	ఇఎమ్‌డి సమర్పించుటకు చివరి తేది మరియు సమయం	వేలం అమ్మకం తేది మరియు సమయం	తనిఖీ తేది మరియు సమయం	రుణభారాలు
1	తల్వార్ మొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా యజమాని, ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, విజయవాడ, నూజివీడు రోడ్డు, విజయవాడ, కుంద్రావారి కండ్రిక, డో.నం.78-1-15 వద్ద ఉన్న బేరింగ్ ఆర్.ఎస్.నం.73/4, ఖాళీ సైట్ యొక్క స్థలం కొలత 2516.8 చ.గ.లు. లేదా 2104.3 చ.మీ.లు.	Rs. 4,70,70,000/-	Rs. 47,07,000/-	14.03.2024 (Till 05:00 PM)	15.03.2024 (01:00-2:00 PM)	07.03.2024 (10:0004:00 PM)	తెలియవు

స్థిరాస్తి రిజర్వు ధరకు తక్కువకు విక్రయించబడదు.

సర్ఫేసీ యాక్ట్, 2002 క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకపు ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్స్ 8 మరియు రూల్ 9 క్రింది నియమాల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 15 రోజుల్లోగా పై పేర్కొన బడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలు/ హామీదారులు/ తాకట్టుదారులుకు 15 రోజుల నోటీసు ఇవ్వడమైనది. విఫలమైతే, సర్ఫేసీ యాక్ట్, 2002 మరియు దాని క్రింద నియమాలలో నిర్ధేశించబడిన నిబంధన ప్రకారం బిఎమ్‌డబ్ల్యూ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా విక్రయించబడుతుంది.
తేది : 21.02.2024, ప్రదేశం : విజయవాడ **సం/- అధీకృత అధికారి**

చట్టబద్ధమైన ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద 15 రోజుల చట్టబద్ధ విక్రయ నోటీసు.
పై పేర్కొన్న తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు సంబంధించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు, తాకట్టుదారులు మరియు హామీదారులుకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1)కు నియమాలతో చదువుతూ రూల్ 8(5) మరియు 8(6) క్రింద నోటీసుగా కూడా దీనిని భావించగలరు.
నియమాలు మరియు షరతులు:
బిఎమ్‌డబ్ల్యూ ఫైనాన్షియల్ సర్వీసెస్ యొక్క అధీకృత అధికారి యొక్క పర్యవేక్షణలో, వేలం/ బిడ్డింగ్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ అనగా., వెబ్‌సైట్ https://sarfaesi.auctiontiger.net ద్వారా ఇ-వేలం మాత్రమే వేలం వేయబడుతుంది. ఇ-వేలంలో పాల్గొనుటకు ముందు వివరణాత్మక నియమాల కొరకు వెబ్‌సైట్ ను దర్శించవచ్చును లేదా **శ్రీ మౌలిక్ శ్రీమలి ఫోన్: 9173528727/ బల్‌ప్రీత్ సింఘ్ బత్ర ఫోన్: 9654456771** లను సంప్రదించగలరు.
1. ఇ-వేలం **"ఎక్కడ ఉందో అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదైనా ఉంది"** ప్రాతిపదికన జరుగుతుంది. అధీకృత అధికారి యొక్క తెలిసినంత వరకు మరియు వారికి సమాచారం ఉన్నంత వరకు ఆస్తిపై రుణభారాలు లేవు. అయితే, ఆసక్తిగల బిడ్డరుదారులు వారి బిడ్‌ను దాఖలుచేయుటకు ముందు, వేలానికి పెట్టే ఆస్తికి సంబంధించిన రుణభారాలు, ఆస్తుల టైటిల్ మరియు ఆస్తికి సంబంధించిన క్లెయిములు/ హక్కులు/ బకాయిలు పట్ల స్వంతంగా విచారణ జరుపుకోవలెను. ఏదేని థర్డ్ పార్టీ క్లెయిములు/హక్కులు/బకాయిల పట్ల అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్ బాధ్యత తీసుకోరు.
2. పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్ స్వభావం మరియు స్థితిని బిడ్డరుదారు సరిచూసి సంతృప్తి చెందుట వారిదే బాధ్యత. ఆస్తిని పై పేర్కొన్న తేదీ మరియు సమయమున అధీకృత అధికారితో 48 గం.లకు ముందు అపాయింమెంట్‌తో పరిశీలించవచ్చును. ఆస్తి పై ఏవేని ఆస్తిపై పన్నులు, అమ్మకపు పన్ను, ఎక్సైజ్ డ్యూటీ మరియు ఇతర బకాయిలు అనగా., విద్యుత్ బకాయిలు, మెయింటేనన్స్ చార్జీలు మొ॥ వంటి చట్టబద్ధ/ ప్రభుత్వమునకు చెల్లించేవి బిడ్డరుదారుని ద్వారా చెల్లించవలసి ఉంటుంది.
3. రిజర్వుధరకు తక్కువకు ఆస్తులు విక్రయించబడవు మరియు పాల్గొంటున్న బిడ్డరుదారులు ఇ-వేలం సమయంలో వారి ఆఫర్లను మెరుగు పరుచుకోవచ్చును. రిజర్వు ధరకు తక్కువకు కోట్‌చేసిన బిడ్ తిరస్కరించబడుతుంది.
4. ఆసక్తిగల బిడ్డరుదారుల చేత ధరావత్తు ఏదైతే రిజర్వు ధరలో 10%ను ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా **'బిఎమ్‌డబ్ల్యూ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (అకౌంట్ నం. 0017716069, ఐఎఫ్ఎస్‌సి: సిఐటిఐ0000002, సిటీ బ్యాంక్)** ఖాతాలో **14.03.2024**న లేదా ముందుగా డిపాజిట్‌చేయవలెను. **బయానాకు ఎటువంటి వడ్డీ ఇవ్వబడదు.**
5. బయానా చెల్లించిన తరువాత, ఆసక్తిగల బిడ్డరుదారు దిగువ పత్రాలు/వివరాల కాపీలను ఇ-మెయిల్ ఐడి: sarfaesi.bmwfs@bmw.in & maulik.shrimali@auctiontiger.net కు దాఖలుచేయవలెను.
ఎ. ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి మరియు క్యాన్సల్డ్ చెక్ కాపీల యొక్క యుటిఆర్/రిఫరెన్స్ నం.తో బయానాను చెల్లించు రసీదు స్వీకరణ.
బి. పాన్ కార్డు, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ యొక్క స్వంత ధృవీకరణ ఫోటో కాపీలు.
సి. బిడ్డరుదారుల పేరు, చిరునామా, సంప్రదించాల్సిన నం., ఇమెయిల్ ఐడి.
డి. బయానా యొక్క ఆన్‌లైన్ రీఫండ్ కొరకు బ్యాంకు యొక్క ఖాతా వివరాలు
ఇ. ఒకవేళ బిడ్డరుదారు కార్పొరేట్ వ్యక్తి అయిన విషయంలో సరైన బోర్డ్ తీర్మానం.
6. దయచేసి గమనించండి: ఆసక్తిగల బిడ్డరుదారు పాల్గొనుటకు మరియు ఇ-వేలం బిడ్ వేయుటకు మాత్రమే అనుమతించబడుదురు ఒక వేల బిఎమ్‌డబ్ల్యూ ఫైనాన్షియల్ సర్వీసెస్ ద్వారా పత్రాలతో పాటు ధరావత్తు మొత్తాలు స్వీకరించబబడును, ధరావత్తు లేకుండా బిడ్ వేసిన తిరస్కరించబడును.
7. ఆసక్తిగల బిడ్డరుదారులు https://sarfaesi.auctiontiger.net వద్ద వారి పేరు నమోదు చేసుకొని మరియు ఇ-వేలంలో పాల్గొనుట కొరకు వారి యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవలెను.
8. గెలుపొందని బిడ్డరుదారుల ధరావత్తు ఇ-వేలం తేది నుండి 7 పనిదినముల్లోగా వడ్డీ లేకుండా తిరిగి ఇచ్చివేయబడుతుంది.
9. పై పేర్కొన్నట్లుగా ఇ-వేలం రిజర్వుధరతో మొదలగుతుంది. బిడ్డరుదారులు వారి ఆఫర్లను రూ.5,00,000/-ల ద్వారా పెంచుకోవచ్చును, చివరి నిమిషంలో బిడ్ వేయబడినచో, మరో 5 నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది. గరిష్ట ధర (రిజర్వు ధరకు తక్కువ కాకుండా) పలికిన బిడ్డరుదారున్ని గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడుతుంది. సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచే ఆమోదం ప్రాతిపదికన అమ్మకం ఉంటుంది. సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచే ఆమోదం ప్రాతిపదికన గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడుతుంది.
10. గెలుపొందిన బిడ్డరు పేరున అమ్మకం ఆమోదించబడిన 24 గం.లల్లోగా వెంటనే అనగా., అదే రోజున **కొనుగోలు మొత్తాలులో 25% (ఇఎమ్‌డితో సహా)** సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలెను, విఫలం చెందిన ఏదైతే, ఏదేని ముందస్తు నోటీసు ఇవ్వకుండానే ధరావత్తు మొత్తాలు జప్తుచేయబడుతుంది. **కొనుగోలు ధరలో మిగతా 75%ను బిఎమ్‌డబ్ల్యూ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే అమ్మకం ఆమోదించబడిన తేదీ నుండి 15 రోజుల్లోగా చెల్లించవలసి ఉంటుంది** లేదా అట్టి పొడిగింపు కాలవ్యవధి (గెలుపొందిన బిడ్డరు మరియు బిఎమ్‌డబ్ల్యూ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య రాసుకున్న ఒప్పందం ప్రకారం) పొడిగించిన కాలవ్యవధిలోగా అధీకృత అధికారి అభిప్రాయం ప్రకారం, సర్ఫేసీ యాక్ట్ 2002 యొక్క నియమాలు మరియు దాని క్రింది రూల్స్‌లో పొడిగించిన మూడు (3) నెలలు మించిపోయిన విషయంలో గెలుపొందిన బిడ్డరుదారు ద్వారా ఇప్పటికే చెల్లించిన మొత్తాలు బిఎమ్‌డబ్ల్యూ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ జప్తుచేస్తుంది. మరియు ఆస్తిని తిరిగి విక్రయింబడుతుంది. ఈ విషయంలో సెక్యూర్డ్ క్రెడిటర్ పై ఏవేని క్లెయిములకు అవకాశం ఉండదు.
11. కన్వీయన్స్, స్టాంపు డ్యూటీ, జిఎస్‌టి, రిజిస్ట్రేషన్ చార్జీలు మొ॥ వంటి అన్నీ చార్జీలను గెలుపొందిన బిడ్డరుదారు భరించవలసి ఉంటుంది.
12. బిడ్డరుదారులు వారి అభిప్రాయం మేరకు వారి ఆఫీసు/ప్రదేశం నుండే ఇ-వేలంలో పాల్గొనవచ్చును. ఇంటర్నెట్ కనెక్టివిటీ ప్రతి బిడ్డరుదారు స్వంతంగా ఏర్పాటు చేసుకోవలెను. అధీకృత అధికారి మరియు/లేదా సర్వీస్ ప్రొవైడర్ ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ డౌన్, పవర్ ఫెయిలూర్ మొ॥వాటి కొరకు బాధ్యులు కారు.
13. పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్ అధీకృత అధికారి స్వాధీనంలో ఉంది. ఇ-వేలం అమ్మకం ముగిసిన తర్వాత మరియు మొత్తం అమ్మకపు పరిశీలన స్వీకరించిన తర్వాత విక్రయ ధృవీకరణ పత్రం జారీచేయబడుతుంది మరియు సెక్యూర్డ్ అసెట్స్ స్వాధీనం అధీకృత అధికారి ద్వారా గెలుపొందిన బిడ్డరుదారకు సెక్యూర్డ్ అసెట్స్‌ను అప్పటించుట జరుగుతుంది.
14. బిఎమ్‌డబ్ల్యూ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు తెలిసిన వేరే ఏవేని రుణభారాలు లేవు.
15. అధీకృత అధికారి, ఏదేని ముందస్తు నోటీసు మరియు/లేదా ఏ కారణం చూపకుండానే అమ్మకం యొక్క ఏవేని లేదా బిడ్స్ అన్నింటిని ఆమోదించు లేదా తిరస్కరించు లేదా వాయిదావేయు లేదా నిలిపివేయు అధికారాలు కలిగియుంటారు. ఈ విషయంలో అధికారి నిర్ణయమే తుది నిర్ణయము, దానికి కట్టుబడియుండవలెను.
16. ఆస్తులకు సంబంధించి ప్రభుత్వముకు లేదా ఏదేని సంస్థకు ఏవేని చెల్లించాల్సిన బకాయిలు లేదా ఆస్తి పన్ను, ఏవేని రుణభారాలు, చార్జీలు, బకాయిలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్ బాధ్యులు కారు.
17. ఆస్తులకు సంబంధించి చట్టబద్ధ బకాయిలు లేవు. ఒకవేళ వేలం తరువాత ఏదేని స్థితిలో బకాయిలు ఉన్నట్లు కనుగొనబడిన దానిని చెల్లించుట గెలుపొందిన బిడ్డరుదారుదే అవుతుంది.
18. ఆస్తుల అమ్మకం సర్ఫేసీ యాక్ట్‌లో సిఫారసు చేసిన షరతులు మరియు నిబంధనల విషయం మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 మరియు పై పేర్కొన్న షరతుల ఆధారంగా ఉంటుంది, అందువల్ల బిడ్డరుదారులు జాగ్రత్తగా వారి బిడ్స్ దాఖలుచేయుటకు ముందు పేర్కొన్న షరతులు మరియు నిబంధనల ద్వారా ముందుకు సాగవలసిందిగా కోరడమైనది.
ఏవైనా సందేహాలు ఉంటే, దయచేసి బిఎమ్‌డబ్ల్యూ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ యొక్క సంబంధిత అధికారులను, ఈ క్రింది ఇ మెయిల్ ఐడి:sarfaesi.bmwfs@bmw.in & maulik.shrimali@auctiontiger.net **వద్ద సంప్రదించగలరు.**
తేది: 21.02.2024
ప్రదేశం: విజయవాడ.
సం/-
అధీకృత అధికారి

బిల్లులు చెల్లించకుంటే పనులు చేయలేం..!

- అధికారులకు తెగేసి చెప్పిన కాంట్రాక్టర్లు

ప్రజాశక్తి-హిందూపురం

'పనులను పూర్తి చేసి నెలలు గడుస్తోంది.. వీటికి సంబంధించి బిల్లుల ఇవ్వలేదు. ఇప్పుడు మళ్లీ కొత్త పనులు చేయాలని చెబుతున్నారు. పాత బిల్లులు ఇస్తేనే కొత్త పనులు చేస్తాం. లేకపోతే మా వల్ల కాదు' అంటూ గుత్తేదారులు మున్సిపల్ అధికారులకు తెగేసి చెప్పారు. హిందూపురం పురపాలక సంఘం వ్యాప్తంగా ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, పనులకు అగ్రిమెంట్ చేసుకున్న కాంట్రాక్టర్లు పనులను త్వరతగితిన పూర్తి చేయించే విషయంపై మంగళవారం మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెంకటరమణ, డిఈఈ బాల సుబ్రమణ్యంలు కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. అగ్రిమెంట్ చేసుకున్న పనులను ప్రారంభించాలని అధికారులు కోరారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు బిల్లుల చెల్లింపుపై తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. పురపాలక సంఘంలో వివిధ వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తిచేసి నెలలు గడుస్తున్నా బిల్లులు మంజూరు చేయలేదన్నారు. ప్రభుత్వం వివిధ నిబంధనలు తీసుకొచ్చి బిల్లుల మంజూరులో పూర్తి జాప్యం చేస్తోందన్నారు. బిల్లులు రాకపోవడంతో పనులు కోసం చేసిన పెట్టుబడులు కూడా చేతికిరావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టెండర్ పూర్తయిన అనంతరం అభివృద్ధి పనులు ప్రారంభించాడానికి సైతం ఎన్నో నిబంధనలు పెట్టారని, ఆ నిబంధనలు పూర్తిగా పాటించి గడువులోగా పనులను పూర్తి చేశామన్నారు. నిబంధనలతో పాటు ప్రభుత్వం తీసుకొచ్చిన థ్రీ ఆడిట్ వల్ల పూర్తి చేసిన అభివృద్ధి పనుల బిల్లులను ఆన్‌లైన్‌లో ఎక్కించడానికి నెలలు పడుతోందన్నారు. ఆన్‌లైన్‌లో ఎక్కించిన అనంతరం బిల్లులు ఎప్పుడు వస్తాయో తెలియడం లేదన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో 15వ ఆర్థిక సంఘం కింద పూర్తి చేసిన పనులకు సంబందించి రూ. రెండు కోట్లు, మున్సిపల్ సాధరణ నిధుల నుంచి మంజూరు చేసిన పనులకు రూ.కోటి, గడప గడపకు మన ప్రభుత్వం కింద పూర్తి చేసిన పనులకు సంబంధించి రూ.కోటి ప్రకారం మొత్తం రూ.నాలుగు కోట్ల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పూర్తి చేసి ఆన్‌లైన్ చేయని పనులకు సంబంధించి సుమారు రూ.మూడు కోట్ల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఒక్క హిందూపురం పురపాలక సంఘంలోనే దాదాపు రూ.ఏడు కోట్ల వరకు పూర్తి చేసిన పనులకు సంబంధించి బిల్లులు రావాల్సి ఉందన్నారు. ఇన్ని బిల్లులు పెండింగ్‌లో ఉండి మళ్లీ పనులను చేయాలని ఒత్తిడి చేయడం సరికాదన్నారు. పెండింగ్ బిల్లులు మంజూరు చేస్తేనే తాము అభివృద్ధి పనులను ప్రారంభిస్తామన్నారు. పనులు పూర్తయిన వెంటనే చెక్కుల రూపంలో బిల్లులు ఇస్తామనే హామీ ఇస్తే తాము అభివృద్ధి పనులు చేస్తామని అధికారులకు తెగేసి చెప్పారు. కాంట్రాక్టర్లు చెప్పిన ఈ విషయంపై ఇంజినీర్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజతో చర్చించారు. ఆమె అన్ని సమస్యలను విని ప్రస్తుతం మున్సిపల్ కమిషనర్ అందుబాటులో లేరని, ఆయన వచ్చిన అనంతరం ఈ విషయాలపై ఒక రోజు సమావేశం ఏర్పాటు చేసుకుందామని చెప్పారు. కాంట్రాక్టర్లు ఎవరు అధైర్యపడాల్సిన అవసరం లేదని, పూర్తి చేసిన పనులకు సంబంధించి బిల్లులను త్వరతగితిన మంజూరు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఛైర్‌పర్సన్ హామీ ఇచ్చారు. అవసరమైతే స్థానిక ఇన్‌ఛార్జి దీపిక దృష్టికి తీసుకెళ్లి ఆమె ద్వారా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డితో మాట్లాడుదామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

ఈఎస్ఐకి జాగా కరువు!

ప్రజాశక్తి-అనంతపురంప్రతినిధి

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏడాదిన్నరగా ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి జాగా దొరకలేదు. ఆసుపత్రి మంజూరై 18 మాసాలు పూర్తయినా స్థలం దొరక్క నిర్మాణాలు ప్రారంభం అవలేదు. మరోవైపు రెఫరల్ ఆసుపత్రులు కూడా స్థానికంగా లేకపోవడంతో కార్మికులు, వారి కుటుంబాలు అనారోగ్యం బారినపడితే లక్షలు ఖర్చు పెట్టుకుని వైద్య సేవలు పొందాల్సిన దుస్థితి నెలకొంది. ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఖరారు చేయడంలోగాని, రెఫరల్ ఆసుపత్రులను కేటాయించే అంశంపైగాని పాలకులు పట్టించుకుంటున్న పాపానపోలేదు.

ఏడాదిన్నర క్రితం ఈఎస్ఐ ఆసుపత్రి మంజూరు

2022 మార్చిలో రాష్ట్ర వ్యాప్తంగా ఏడు ప్రాంతాల్లో ఆసుపత్రులను మంజూరు చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పెనుకొండ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ధారించారు. ఇప్పటికీ స్థల నిర్ధారణ పూర్తవలేదు. రెండు పర్యాయాలు కేంద్ర ఈఎస్ఐ అధికార బృందం పర్యటించి కూడా వెళ్లింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి చొరవ లేకపోవడంతో ఈ ఆసుపత్రి ఎక్కడ ఏర్పాటు చేయాలన్న దానిపై ఇప్పటికీ స్పష్టత రాలేదు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో మొత్తం అధికారపార్టీకి చెందిన ప్రజాప్రతినిధులే అందరూ ఉన్నప్పటికీ దీనిపై దృష్టి సారించిన దాఖలాల్లేవు. హిందూపురం పార్లమెంటు సభ్యులుగానున్న గోరంట్ల మాధవ్ సైతం దీని ఏర్పాటుకు కృషి చేయాలేదన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

ప్రాథమిక చికిత్సతోనే సరి

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇఎస్ఐ పరిధిలో 40 వేల మందికిపైగా కార్మికులున్నారు. యజమాన్యాల తరుపున ఈఎస్ఐకు కొంత మొత్తాన్ని రెగ్యులర్‌గా చెల్లిస్తున్నారు. వీరికి కార్మిక శాఖ ద్వారా ఈఎస్ఐ నుంచి అవసరమైన వైద్య సేవలందాల్సి ఉంది. ఇందుకుగానూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనంతపురం, హిందూపురంలో రెండు డిస్పెన్సరీలున్నాయి. అక్కడ ప్రాథమిక వైద్యం వరకు అందించడానికి వీలుంది. ఏదైనా క్లిష్టతరమైన ఆరోగ్య సమస్యలొస్తే మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలందించాల్సి ఉంటుంది. దీనికి గతంలో రెండు ప్రయివేటు ఆసుపత్రులకు రెఫర్ చేసేవారు. ఇప్పుడు ఆ రెఫరల్ ఆసుపత్రులను కూడా తొలగించారు. ఏదైనా ఆరోగ్య సమస్య తీవ్రంగా ఉంటే తిరుపతికెళ్లాల్సి ఉంటుంది. అక్కడా పరీక్షించి మెరుగైన వైద్యమందివ్వాలంటే అక్కడి నుంచి వారు రెఫర్ చేయాల్సి ఉంటుంది. దీంతో కార్మికులకు ఈఎస్ఐ ద్వారా వైద్యమందటం ఇబ్బందికరంగా మారింది. కనీసం రెఫరల్ ఆసుపత్రులను అయినా స్థానికంగా ఉండే విధంగా చూడాలని కోరుతున్నారు.

'అన్న క్యాంటీన్ల'ను ఆపేది లేదు

- 'నిజం గెలవాలి' పర్యటనలో నారా భువనేశ్వరి

ప్రజాశక్తి - గుడిపల్లి (చిత్తూరు)

'అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్‌లో ఆకలి అనే పదం వినబడకూడదనే మహోన్నత లక్ష్యంతో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు 2018లో అన్నాక్యాంటీన్లను ప్రారంభించారని, రాష్ట్రవ్యాప్తంగా 364 క్యాంటీన్లను ఏర్పాటు చేశారని, అయితే జగన్ సర్కార్ అన్నా క్యాంటీన్లను నిలిపేసి పేదవాని పొట్టకొట్టింది' అని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో 'నిజం గెలవాలి' పర్యటనలో భాగంగా గుడిపల్లిలో అన్నాక్యాంటిన్‌ను మంగళవారం ఆమె ప్రారంభించారు. అదేవిధంగా 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా ఇటీవల చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుతో తీవ్ర మనోవేదనతో మృతిచెందిన కొడతాంపల్లి వాస్తవ్యుడు వెంకటేష్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. అలాగే యముగానిపల్లికి చెందిన కొండప్ప కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. అన్నా క్యాంటిన్ ప్రారంభించిన అనంతరం నారా భువనేశ్వరి మీడియాతో మాట్లాడుతూ... కుప్పం కుటుంబ సభ్యుల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటిన్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. బుధవారం కుప్పం, రామకుప్పం, శాంతిపురం మండలాల్లో పర్యటించనున్నారు.

బిజెపిని భూస్థాపితం చేద్దాం

- మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్

ప్రజాశక్తి-ఉరవకొండ, రాయదుర్గం

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ పాలన సాగిస్తున్న బిజెపిని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటుతో భూస్థాపితం చేయాలని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన ఉరవకొండ, రాయదుర్గంలో కాంగ్రెస్ నాయకులతో సమావేశం అయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా ప్రజా ప్రయోజనాలను పక్కనపెట్టి స్వార్ధ రాజకీయాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి అనుసరిస్తోన్న విధానాలతో దేశంలో రైతులు, కార్మికులు సామాన్య ప్రజలతోపాటు బడుగు,బలహీన వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇలాంటి పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఈనెల 26వ తేదీన అనంతపురంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల శంఖారావంను ప్రారంభిస్తున్నట్లు శైలజనాథ్ తెలిపారు. ఈ సభలో ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొంటారన్నారు. ఇదే సభలో కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టో, అజెండాను ప్రకటించే అవకాశం ఉందన్నారు. ఇటీవల అనంతపురంలో జరిగిన వైసిపి సిద్ధం సభ గురించి మాట్లాడుతూ.. వైసిపికి ఎలాంటి అజెండా లేదన్నారు. సిద్ధం సభలో అనంతపురం జిల్లాకు వైసిపి ప్రభుత్వం ఏమి చేసిందో.. భవిష్యత్తులో ఏమి చేయబోతోందో చెప్పలేదన్నారు.

కేంద్రీయ విద్యాలయం మూసివేతపై ధర్నా

ప్రజాశక్తి- ఉక్కునగరం (విశాఖ)

కేంద్రీయ విద్యాలయం మూసివేత ప్రతిపాదనను తక్షణం విరమించుకోవాలని సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు డిమాండ్ చేశారు. స్టీల్ సిఐటియు, మిత్రపక్షాల ఆధ్వర్యంలో ఉక్కునగరం కేంద్రీయ విద్యాలయం ఎదుట మంగళవారం నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బయట ప్రచారంలో ఒకరకంగానూ, ఆచరణలో వేరొక రకంగానూ వ్యవహరిస్తోందని విమర్శించారు. నిర్వాసితులు, ఉక్కు ఉద్యోగుల పిల్లలకు విద్య అందించాల్సిన ప్రధాన బాధ్యత నుంచి యాజమాన్యం తప్పుకోవడం అత్యంత దుర్మార్గమని అన్నారు. కనుక ఇటువంటి ప్రతిపాదనలను యాజమాన్యం తక్షణం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ దీనిని 1983లో ప్రారంభించారని, 1050 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. వీరి భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చే యాజమాన్య వైఖరి అత్యంత దుర్మార్గమని వివరించారు. కేంద్రీయ విద్యాలయానికి నేటి వరకు యాజమాన్యం అందిస్తున్న ఆర్థిక సహాయ సహకారాలు ఇకపైనా అందించాలని డిమాండ్ చేశారు.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది)
సిఐఎన్ : L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హర్రింగ్‌టన్ రోడ్, చెట్‌పట్, చెన్నై-600031.
Tel : +91 44 4564 4000 | Fax: +91 44 4564 4022

IDFC FIRST Bank

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్కసెక్షన్ 13(2) క్రింద నోటీసు

ఏదైతే, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) నుంచి దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు దిగువ తెలియపరిచిన సెక్యూర్డ్ లోన్స్‌ను తీసుకొని ఉన్నారు. రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతలు వారు వారి యొక్క ఆస్తులను తనఖా పెట్టి లోన్‌ను తీసుకున్నారు. వారు వారి యొక్క లోన్ అగ్రిమెంట ప్రకారం ఉన్న నియమాలు మరియు నిభందనలు పాటించడంలో విఫలమైనారు మరియు వారి యొక్క లోన్‌ను ఆర్‌బిఐ గైడ్ లైన్స్ ప్రకారం ఎన్‌పిఏ లుగా వర్గీకరించబడినాయి. వారు సదరు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పేర్కొనబడుతుంది) బ్యాంకు వారికి బకాయి ఉన్న మొత్తంను నోటీసులో జారీ చేయబడిన విధంగా దిగువ టేబుల్‌లో వివరింపబడ్డాయి మరియు బకాయిల మీద తదుపరి వడ్డీ కూడా ఉంటుంది మరియు అదే కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తెలిపిన తేదీలలో ఆమోదించబడతాయి.

క్ర. సం	లోను అకౌంట్ నెం	లోను విధానం	రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల యొక్కపేరు	సెక్షన్ 13(2) నోటీసు తేది	సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బకాయి మొత్తం	ఆస్తి చిరునామా
1	30326604 & 30291166	హోమ్ లోన్	1. చోడిశెట్టి యామిని, 2. ఎల్లాల దేవ మహేష్	23.12.2023	INR 24,78,615.13/-	ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్-521212, కృష్ణాజిల్లా, గన్నవరం ఎస్.ఆర్.ఓ. పరిధి మరియు ఆగిరిపల్లి మండలం, కనసనపల్లి గ్రామంలో ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ బేరింగ్ డో.నం.1-69, ఆర్.ఎస్.నం. 194/1లో ఆర్.సి.సి. రూఫ్డ్ భవనం నిర్మాణ పరిధి 212.5 చ.గ.లు. లేదా 177.67 చ.మీ.లు. ఉన్న హద్దులు : **తూర్పు : చోడిశెట్టి విష్ణువర్ధనరావుకు చెందిన పశువుల స్థలం, పడమర : చోడిశెట్టి విష్ణువర్ధన రావు ఆస్తి, ఉత్తరం : ఉమ్మడి మార్గం, దక్షిణం : ఉమ్మడి మార్గం.**
2	48976397 & 55337045	హోమ్ లోన్	1. మామిడిపాక రాజు, 2. మామిడిపాక సంతోషి	27.01.2024	INR 27,84,307.81/-	ఆంధ్రప్రదేశ్-520011, కృష్ణాజిల్లా విజయవాడ (తూర్పు) యొక్క గుణదల ఎస్.ఆర్.ఓ.పరిధి మరియు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మధురానగర్, 5వ లైన్, సాయిబాబా కాలనీ వద్ద ఉన్న ప్రస్తుత మూల్యాంకనం నం.1073239012, డో.నం.21-11/5-6, కొత్త మూల్యాంకనం నం.173996, పాత మూల్యాంకనం నం.18490ఎ/11సి, మున్సిపల్ వార్డు నం.14, ప్లాట్ నం.5, వార్డు నం.16, బ్లాక్ నం.8, ఎన్.టి.ఎస్.నం.23/2 లో మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ "శ్రీ కృష్ణ హోమ్స్" పేరు మరియు శైలి క్రింద నిర్మించబడిన ఆ హౌసింగ్ గ్రూప్‌లోని 3వ అంతస్తులో ఫ్లాట్ నం.302 తో ప్లింత్ ఏరియా 655 చ.అ.లు., 170.0 చ.అ.లు. కామన్ ఏరియా మరియు 100.0 చ.అ.లు. కార్ పార్కింగ్ మరియు అవిభక్త మరియు పేర్కొనబడని ఉమ్మడి హక్కు వాటా పరిధి 30.0 చ.గ.లు. లేదా 25.08 చ.మీ.లు. నిర్మిణం మొత్తం పరిధి 240.0 చ.గ.లు. లేదా 200.67 చ.మీ.లు. మరియు హద్దులు : 3వ అంతస్తులోని ఫ్లాట్ నం.302 యొక్క సరిహద్దులు: **తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : లిఫ్ట్, మెట్లకేస్, కారిడార్ మరియు ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై.**

మీకు తెలియజేయవలసినది ఏమనగా ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువబడుతున్నది) కు బకాయిలను చెల్లిచవలసిందిగా మరియు టేబుల్ లో చూపించిన దాని ప్రకారం కాంట్రాక్టువల్ రేటు ప్రకారం దాని యొక్క తేదీలతో పాటుగా ఇతర ఖర్చులు, చార్జీలు మరియు ఇతరమైనవి ఈ నోటీసు ప్రచురించిన 60 రోజులలోగా చెల్లించవలెను., ఒక వేళ మీరు గనుక చెల్లించడంలో విఫలమైనచో దిగువ సంతకాదారుడు SARFAESI చట్టం యొక్క సెక్షన్ 14 మరియు సెక్షన్ 13(4) ప్రకారం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువబడుతున్నది) బ్యాంకు వారు వారి యొక్క ప్రక్రియ మొదలుపెడతారు. కనుక మీరు సెక్షన్ 13(13) ప్రకారం మీరు మీ యొక్క సెక్యూర్డ్ ఆస్తులను అమ్మడం/లీసు కు ఇవ్వడం గానీ లేదా ఇతర పనులు చేయడానికి మీకు అనుమతి లేదు.

సం/-అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువబడుతున్నది)

తేది: 21.02.2024
ప్రదేశం: కృష్ణ, ఆంధ్రప్రదేశ్

భూములమ్మి స్టీల్‌ప్లాంట్ రక్షణ సాధ్యమేనా

- సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్

'మోడీ ప్రభుత్వం విశాఖ ఉక్కు భూములమ్మి స్టీల్‌ప్లాంట్‌ను రక్షించగలదా.. నడిపించగలదా.. ! ఇది సాధ్యమయ్యే పనేనా..? మనిషికి రోగం ఒకటైతే మందు ఒకటి వేసినట్లు కేంద్రం చర్యలు ఉన్నాయి' అని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు తెలిపారు. మంగళవారం ఆయన పార్టీ జిల్లా కమిటీ తరుపున ఓ ప్రకటన విడుదల చేశారు. ప్లాంట్ నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం ఐదు వేల కోట్లు వర్కింగ్ క్యాపిటల్ ఇవ్వాలని కార్మికుల న్యాయమైన డిమాండ్‌గా ఉందని తెలిపారు. లేనిపక్షంలో బ్యాంకుల నుండి రుణం ఇప్పించాలని కోరుతున్నారన్నారు. మూడు లక్షల కోట్ల విలువగల స్టీల్‌ప్లాంట్ ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉపాధి కల్పిస్తోందని తెలిపారు. దీనికి కేవలం రూ.5000 కోట్లు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు అభ్యంతరమని ప్రశ్నించారు. బ్యాంకులు రుణాలు ఇవ్వకుండా ఎందుకు ఆటంకపరచాలన్నారు. కార్పొరేట్ మిత్రులకు లక్షల కోట్లు రుణాలు, పన్ను రాయితీలను కేంద్రం ఇస్తోందని తెలిపారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు మాత్రం ఏ విధమైన సాయమూ అందించడం లేదన్నారు. ప్లాంటును ఆర్థికంగా దెబ్బతీసి, నష్టాలపాలు చేసి తన కార్పొరేట్ మిత్రులకు కారుచౌకగా కట్టబెట్టాలన్న కుట్ర ఇందులో స్పష్టంగా దాగి ఉందని జగ్గునాయుడు తెలిపారు. ప్లాంటుకు విశాఖ నగరం, ఆటోనగర్ ప్రాంతాల్లోని ఉన్న భూములను ప్రభుత్వం వేలం వేస్తోందని, అలా భూములు వేలం వేసి, ఆస్తులు అమ్ముకుంటూ పోతే ప్లాంటును ఎంతకాలం నడపగలరు.. రక్షించగలరని ప్రశ్నించారు. బ్లాస్ట్ ఫర్నేస్ 3ని జిందాల్‌కు కట్టబెడితే ఉత్పత్తి బాగా పెరుగుతుందని, ఇది సర్వరోగ నివారిణి అని కేంద్ర బిజెపి ప్రభుత్వం, స్టీల్ యాజమాన్యం ఊదరగొట్టాయన్నారు. దీనిని కట్టబెట్టి రెండు నెలలు అయిందని, పూర్తి ఉత్పత్తి చేయగలుగుతున్నారా? అని ప్రశ్నించారు. ఇది జిందాల్ సంస్థకు ప్రయోజనం తప్ప ప్లాంట్‌కు, కార్మికులకు ఏం ప్రయోజమని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం త్యాగాల విశాఖ ఉక్కును బలహీనపరిచే చర్యలను, కుట్రలను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. సంస్థకు వర్కింగ్ క్యాపిటల్ సహా పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిపించేందుకు అన్ని చర్యలు తక్షణమే చేపట్టాలని కోరారు.

బాలీవుడ్ నటుడు రితురాజ్ మృతి

బాలీవుడ్ నటుడు రితురాజ్ సింగ్ (59) సోమవారం అర్ధరాత్రి గుండెపోటుతో మరణించారు. రితురాజ్ కొంత కాలంగా ప్యాంక్రియాస్ (క్లోమం), గుండె సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇటీవలే ఆసుపత్రిలో చేరిన ఆయన చికిత్స అనంతరం ఇంటికి వచ్చారు. రితురాజ్ పలు టీవీ సీరియల్స్‌లో నటించారు. హీరో వరుణ్ ధావన్, అలియా భట్ జంటగా తెరకెక్కించిన 'హంప్టీ శర్మ కీ దుల్హానియా' చిత్రంలోనూ నటించారు. కొన్ని వెబ్ సిరీస్‌ల్లోనూ కనిపించారు. ఆయన మరణంతో చిత్రపరిశ్రమలో విషాదం నెలకొంది. పలువురు నిర్మాతలు, నటులు ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

ఛాంపియన్ హైదరాబాద్

హైదరాబాద్: రంజీ ట్రోఫీ-2024 ప్లేట్ గ్రూప్‌లో హైదరాబాద్ ఛాంపియన్‌గా నిలిచింది. గత ఏడాది పేలవ ప్రదర్శనతో ప్లేట్ గ్రూప్‌కు పడిపోయిన హైదరాబాద్.. ఈ సీజన్ ప్లేట్ గ్రూప్ విజేతగా నిలిచింది. మేఘాలయ జట్టుతో మంగళవారంతో ముగిసిన ఫైనల్లో హైదరాబాద్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ విజయం ద్వారా ఎలైట్ డివిజన్‌కు అర్హత సాధించింది. వచ్చే ఎడిషన్‌లో ఎలైట్ గ్రూప్‌లో తలపడనుంది. రన్నరప్‌గా నిలిచిన మేఘాలయ కూడా ఎలైట్ డివిజన్‌కు అర్హత సాధించింది. ఉప్పల్ స్టేడియం వేదికగా ఫైనల్లో హైదరాబాద్ ఆధిపత్యం చెలాయించింది. 198 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన హైదరాబాద్ జట్టు 5 వికెట్లు కోల్పోయి చేధించింది. కెప్టెన్ తిలక్ వర్మ(64), ఓపెనర్ గహ్లోత్ రాహుల్ సింగ్(62) అర్ధసెంచరీలతో రాణించారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన మేఘాలయ 83 ఓవర్లలో 304 పరుగులకు ఆలౌటైంది. అనంతరం హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 350 పరుగులు చేసింది. నితేశ్ రెడ్డి(122), వికెట్ కీపర్ ప్రజ్ఞయ్ రెడ్డి(102) శతకాలతో రాణించారు. తిలక్ వర్మ(44) కీలక ఇన్నింగ్స్ ఆడారు. ఫలితంగా మేఘాలయ కంటే తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగుల ఆధిక్యం సంపాదించింది. 46 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన మేఘాలయ.. 243 పరుగులకు ఆలౌట్ కాగా.. మేఘాలయ నిర్దేశించిన లక్ష్యాన్ని హైదరాబాద్ 5వికెట్లు కోల్పోయి ఛేదించి విజేతగా నిలిచింది.

జవాన్లకు మా సినిమా అంకితం : వరుణ్‌తేజ్

'తెలుగులో మొట్టమొదటి ఏరియల్ ఫిల్మ్ 'ఆపరేషన్ వాలెంటైన్. చాలా కొత్తగా, ఎడ్జ్ ఆఫ్ ది సీట్ కూర్చుని గూస్ బంప్స్ మూమెంట్స్‌ని ఎంజాయ్ చేసే చాలా సీన్లు ఇందులో ఉన్నాయి. చాలా గర్వంగా గుండెల నిండా దేశభక్తితో చూసి మన జవాన్లకు ప్రేక్షకులు సెల్యూట్ కొడతారు. మన జవాన్ల త్యాగాలను గుర్తుచేసుకుంటూ వారి ధైర్య సాహసాలను మీ ముందుకు తీసుకురావటానికే ఈ సినిమా' అని వరుణ్‌తేజ్ అన్నారు. హిందీలో సల్మాన్‌ఖాన్, తెలుగులో రామ్‌చరణ్ లాంచ్‌చేసిన 'ఆపరేషన్ వాలెంటైన్' గ్రిప్పింగ్ ట్రైలర్‌ను ఇటీవల ఆవిష్కరించారు. ప్రమోషన్‌లో భాగంగా హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వరుణ్‌తేజ్ మాట్లాడారు. హీరోయిన్ మానుషి చిల్లర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సినిమాకు దర్శకుడు శక్తి ప్రతాప్‌సింగ్ హడా. హరి కె వేదాంతం సినిమాటోగ్రఫీ, మిక్కీ జె మేయర్ సంగీతాన్ని అందించారు. సోనీ పిక్చర్స్, సందీప్ ముద్దా నిర్మించారు. గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్మెంట్ నందకుమార్ అబ్బినేని సహనిర్మాత. తెలుగు-హిందీ ద్విభాషా చిత్రంగా మార్చి 1న ఈ సినిమా విడుదల కానుంది.

'సాహసాల యాత్ర.. ఆగదిక' సాంగ్ వైరల్

వెన్నెల కిశ్కర్ కథానాయకుడిగా నటించిన సినిమా 'చారి 111'. కథానాయిక సంయుక్తా మీనన్. టీజీ కీర్తికుమార్ దర్శకత్వం వహించారు. బర్కత్ స్టూడియోస్ పతాకంపై అథితి సోనీ నిర్మిస్తున్నారు. మురళీశర్మ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. తాజాగా 'చారి 111' థీమ్ సాంగ్ విడుదల చేశారు. 'చక చక మొదలిక...సాహసాల యాత్ర ఆగదిక...ఇది ఆపరేషన్ రుద్రనేత్ర' అంటూ పాట సాగుతుంది. ఇప్పుడు యూ ట్యూబ్‌లో ఈ సాంగ్ వైరల్ అవుతోంది. రామజోగయ్య శాస్త్రి ఈ పాటను రాశారు. సంజీత భట్టాచార్య ఆలాపించారు. సైమన్ కింగ్ సంగీతాన్ని అందించారు. స్టైలిష్‌గా డిజైన్ చేసిన లిరికల్ వీడియో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. బ్రహ్మాజీ, సత్య, రాహుల్ రవీంద్రన్, పావనిరెడ్డి, తాగుబోతు రమేష్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.

'ముఖ్యగమనిక' సక్సెస్ అవుతుంది: విశ్వక్‌సేన్

విరాన్ ముత్తంశెట్టి, లావణ్య జంటగా నటించిన తాజా చిత్రం 'ముఖ్య గమనిక' ఖచ్చితంగా సక్సెస్ అవుతుందని హీరో విశ్వక్‌సేన్ అన్నారు. ఈనెల 23న విడుదల కానున్న 'ఈ సినిమా ప్రీరిలీజ్ వేడుక హైదరాబాద్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా విశ్వక్‌సేన్ హాజరై మాట్లాడారు. 'విరాన్ నేను జిమ్ ఫ్రెండ్స్. చాలా మంచి వ్యక్తి. వెనుక ఎంతో బ్యాక్‌గ్రౌండ్ ఉన్నా తన సొంత కష్టం మీద పైకి రావాలనుకుంటున్నాడు. ఈ సినిమా సూపర్‌హిట్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని అన్నారు. శివిన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజశేఖర్, సాయికృష్ణ నిర్మాతలుగా, వేణు మురళీధర్.వి. దర్శకత్వం వహిస్తున్నారు. కిరణ్ సంగీతాన్ని అందించారు.

వైవా హర్ష కామిక్ యాక్టర్ : సిద్ధూ

వైవా హర్ష కీలక పాత్రలో నటించిన 'సుందరం మాస్టర్' చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ చిత్రంలో దివ్య శ్రీపాద కథానాయిక. కళ్యాణ్ సంతోష్ దర్శకత్వం వహించారు. ఆర్‌టీ టీం వర్క్స్, గోల్ డెన్ మీడియా పతాకాలపై రవితేజ, సుధీర్ కుమార్ కుర్రు నిర్మిస్తున్న ఈ చిత్రం ఫిబ్రవరి 23న విడుదల కాబోతోంది. తాజాగా ఈ చిత్రం ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్ధూ జొన్నలగడ్డ అతిథిగా హాజరై బిగ్ టికెట్‌ను లాంచ్ చేశారు. 'వైవా హర్షను ఓ కమెడియన్ అని చెప్పాడం నాకు నచ్చదు. అతను కామిక్ యాక్టర్. తనకంటూ ఓ కామెడీ టైమింగ్ ఉంటుంది. హర్ష ఎప్పటికప్పుడు నటుడిగా నిరూపించుకుంటూ వస్తున్నారు. దర్శకుడు కళ్యాణ్ సంతోష్ చేస్తున్న తొలి ప్రయత్నం మంచి ఫలితాన్ని ఇవ్వాలి' అని ఈ సందర్భంగా సిద్ధూ మాట్లాడారు.

ADITYA BIRLA CAPITAL

ప్రొటెక్టింగ్ ఇన్వెస్టింగ్ ఫైనాన్స్ అడ్వైసింగ్

ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వెరావల్, గుజరాత్ 362266
బ్రాంచ్ ఆఫీస్: ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.40-2-5ఏ, సి.వి.ఆర్.ఛాంబర్, 6వ అంతస్తు, కళానికేతన్ పక్కన, ఎం.జి.రోడ్, విజయవాడ-520010
1. ABHFL అధీకృత అధికారి శ్రీ రవి కుమార్ యాదవ్, సంప్రదించు నెం-7899965229 మరియు చిరాగ్ లోఖండే సంప్రదించు నెంబరు-9773758208
2. ఆక్షన్ సర్వీస్ ప్రొవైడర్ (ఎఎస్‌పి): మెసర్స్ గ్లోబ్ టెక్ ఇన్ఫోసిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్- శ్రీ.సమీర్ చక్రవర్తి.

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు)మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల నుండి దిగువ పేర్కొన్న బకాయి మొత్తాలు, తదుపరి చార్జీలు మరియు దానిపై ఖర్చులతో సెక్యూర్డు క్రెడిటార్ యొక్క సెక్యూర్డ్ డెట్ రికవరీ కొరకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (సర్ఫేసి చట్టం)లోని సెక్షన్ 13(2)క్రింద జారీచేసిన నోటీసును అనుసరించి దిగువ సెక్యూర్డు అసెట్‌ను **ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**/ సెక్యూర్డు క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి స్వాధీనంలోకి తీసుకున్నారు, **ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క బకాయిలను రాబట్టుటకు దిగువ పేర్కొన్న ఆస్తిని "ఎక్కడ ఎలాఉన్నది మరియు అక్కడ అలాగే" ప్రతిపాదికన ఇ-వేలం నిర్వహించబడును.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)	ఆస్తులు/ సెక్యూర్డు అసెట్స్ వివరణ	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర (ఆర్‌పి)	ఈఎండి	ఈఎండి చివరి తేది	తనిఖీచేయు తేది & సమయం	ఇ-వేలం తేది
1.	పాచిగొల్ల సాయికుమార్, పాచిగొల్ల సత్యవతి,పాచిగొల్ల పరమేశ్వరరావు, ఎస్ఎస్ టిఫిన్ సెంటర్	శ్రీ సాయి కపర్ధి ఆర్కేడ్, పాయకాపురం, మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, విజయవాడ జిల్లా రిజిస్ట్రీ, కృష్ణా జిల్లాలోని ఆర్.ఎస్.నెం.18/1 గల గ్రౌండ్ ఫ్లోర్ లోని 234.66చ.గ.లకుగాను 33చ.గ.ల విస్తీర్ణపు ఫ్లాట్ నెం.జిఎఫ్-2, అసెస్‌మెంట్ నెం.107324 6891, ఫ్లాట్ నెం.19 మొత్త భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఒపెన్ టు స్కై, దక్షిణం: ఒపెన్ టు స్కై, తూర్పు: మెట్లు మరియు ఉమ్మడి కారిడార్, పడమర: ఒపెన్ టు స్కై.	11.01.2023 నాటికి రూ.29,17,393.37/- (రూపాయలు ఇరవైతొమ్మిది లక్షల పదిహేడువేల మూడువందల తొంబైమూడు & ముప్పైఏడు పైసలు మాత్రమే)	Rs. 23,74,596/- (రూపాయలు ఇరవైమూడు లక్షల డెబ్భైనాలుగువేల ఐదువందల తొంబైఆరు మాత్రమే)	Rs. 2,37,459.6 /- (రూపాయలు రెండులక్షల ముప్పైఏడువేల నాలుగువందల యాభైతొమ్మిది &ఆరు పైసలు మాత్రమే)	11-03-2024.	08.03.2024న ఉ.11.00గం.ల నుండి సా.04.00గం.ల వరకు	12-03-2024
2.	సెనగపాటి సోమ శేఖర్, సెనగపాటి కుమారస్వామి, సెనగపాటి ధన లక్ష్మి, సోమ శేఖర్ కాంట్రాక్ట్ వర్క్స్, సనగపాటి కుమారస్వామి మరియు సెనగపాటి ధన లక్ష్మి.	నందిగామ టౌన్, ఆర్.ఎస్ నెం.834/3, నందిగామ మండలం, నందిగామ నగర పంచాయతీ ఏరియా, నందిగామ రిజిస్ట్రేషన్ ఉప-జిల్లా, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని పూర్తి ఏరియా 730చ.అ.ల విస్తీర్ణపు "టెండ్‌సెంట్ టవర్స్"గా పేరుగల బిల్డింగ్‌లోని 1161.6చ.గ.లకుగాను 17చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని & పేర్కొనబడని ఉమ్మడి వాటా యొుక్క పూర్తి 900చ.అ.ల విస్తీర్ణపు మొదటి అంతస్తులోని బి-బ్లాక్, ఫ్లాట్ నెం.101 మొత్తం భాగం మరియు సరిహద్దులు: తూర్పు: ఒపెన్ టు స్కై, పడమర: ఒపెన్ టు స్కై, ఉత్తరం: ఉమ్మడి కారిడార్, దక్షిణం: ఒపెన్ టు స్కై.	Rs. 20,08,498/- (రూపాయలు ఇరవైలక్షల ఎనిమిదివేల నాలుగువందల తొంబైఎనిమిది మాత్రమే)	Rs. 19,21,320 /- (రూపాయలు పందొమ్మిది లక్షల ఇరవైఒకవేల మూడువందల ఇరవై మాత్రమే)	Rs. 1,92,132 /- (రూపాయలు ఒకలక్ష తొంబైరెండువేల ఒకవంద ముప్పైరెండు మాత్రమే)	11-03-2024.	08.03.2024న ఉ.11.00గం.ల నుండి సా.04.00గం.ల వరకు	12-03-2024

అమ్మకపు వివరణాత్మక నియమ నిబంధనలు, దయచేసి **ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**/ సెక్యూర్డు క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ అనగా https://homefinance.adityabirlacapital.com/properties-for-auction-under-sarfaesi-act or https://BestAuctionDeal.com లో ఇచ్చిన లింక్‌ను పరిశీలించండి.

ప్రదేశం: విజయవాడ
తేది: 21-02-2024

అధీకృత అధికారి
ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టు అరెస్టుపై ఎడిటర్స్ గిల్డ్ ఆందోళన

న్యూఢిల్లీ : విధి నిర్వహణలో ఉన్న ఒక టెలివిజన్ జర్నలిస్టును పశ్చిమ బెంగాల్ పోలీసులు అరెస్టు చేయడం 'ఆందోళనకరం' అని ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా పేర్కొంది. రిపబ్లిక్ బంగ్లా అనే వార్తా సంస్థకు చెందిన జర్నలిస్టు సంతు పాన్ లైవ్ రిపోర్టింగ్ చేస్తుండగా పోలీసులు ఆయన్ను అరెస్టు చేశారు. 'విధి నిర్వహణలో ఉండగా జర్నలిస్టు అరెస్టు ఆందోళకరం' అని ఎడిటర్స్ గిల్డ్ ఒక ప్రకటనలో తెలిపింది. జర్నలిస్టుపై ఆరోపణలు వచ్చినట్లయితే పోలీసులు ఖచ్చితంగా దర్యాప్తు చేయాలని, అయితే రిపోర్టింగ్ చేస్తున్నప్పుడు జర్నలిస్టును అరెస్టు చేయడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని పేర్కొంది. పశ్చిమ బెంగాల్‌లోని పరిపాలన యంత్రాంగం విచారణను తక్షణమే పూర్తి చేసి సంతు పాన్‌కు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాలని కోరింది. పత్రికా స్వేచ్ఛను రక్షించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని తెలిపింది. కొల్‌కతా ప్రెస్‌క్లబ్ కూడా జర్నలిస్టు అరెస్టును ఖండించింది. సంతుని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసింది.

క్రిమినల్ చట్టాలపై యుజిసి ప్రచారం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వానికి, ప్రత్యేకించి బిజెపి అనుకూల ప్రచారాలు నిర్వహించే ఒక ప్రచార కార్యాక్రమాల సంస్థగా యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) మారిపోయిందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. మోడీ సర్కార్‌కు భజన చేసేలా ఇప్పటికే అనేక కార్యాక్రమాలు నిర్వహించిన యుజిసి తాజాగా కేంద్రానికి సంకటంగా మారిన కొత్త క్రిమినల్ చట్టాలపై 'అపోహాలు' తొలగించే బాధ్యతను కూడా భుజానికెత్తుకుంది. ప్రధానంగా 'భారతీయ న్యాయ సంహిత'లో పొందు పర్చిన కఠిన శిక్షలపై దేశవ్యాప్తంగా రవాణా రంగ కార్మికులు తీవ్రస్థాయిలో ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కొత్త క్రిమినల్ చట్టాలను విస్తృతంగా ప్రచారం చేయా లని, వాటిపై ప్రజల్లో 'అపోహలను' తొలగిం చాలని దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యా సంస్థ (హెచ్‌ఇఐ)లకు యుజిసి ఆదేశాలు జారీ చేసింది. వ్యక్తి స్వేచ్ఛను హరిం చేవిగా, పోలీసు రాజ్యాన్ని స్థాపించేవిగా ఉన్నాయంటూ వస్తున్న అపోహలను తొలగించా లని నిర్దేశించింది. ఈ సందర్భంగా యుజిసి కార్యదర్శి మనీష్ జోషి మాట్లాడుతూ, భారతీయ న్యాయ సంహిత- 2023 గురించి ప్రచారం చేయాలని, ప్రత్యేక ప్రదర్శలు, కరపత్రాలు పంపిణీ చేయాలని విద్యా సంస్థలను కోరా మన్నారు. అలాగే న్యాయవాదులు, విద్యార్థుల కోసం ప్రత్యేక సెమినార్లు, చర్చలు చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ వివరాలను విద్యా సంస్థలు తమకు పంపితే వాటిని కేంద్ర హోంశాఖకు పంపిస్తామని విద్యాశాఖ తమను ఆదేశించినట్లు మనీష్ తెలిపారు.

భారతీయ సాక్ష్యా సంహిత (బిఎస్ఎస్)-2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బిఎన్ఎస్ఎస్)-2023, భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)-2023 శీతాకాల సమా వేశాల సందర్భంగా పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదించిన సంగతి తెలిసిందే. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం ముద్ర తరువాత అవి చట్టాలుగా రూపొందాయి. ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ (ఐఇఎ) -1872, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సిఆర్‌పిసి)-1973, ఇండియన్ పీనల్ కోడ్ (ఐపిసి)ల స్థానంలో వీటిని తీసుకొచ్చిన సంగతి విదితమే.

యూనిక్స్ కుంభకోణం కేసు.. కోల్‌కతాలో సిబిఐ సోదాలు

న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్ నేతల ప్రమేయమున్న 2021 నాటి చిట్‌ఫండ్స్ కుంభకోణాల్లో (పొంజి స్కామ్స్)లో ఒకటైన యూనిక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రయివేటు లిమిటెడ్ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా మంగళవారం కొల్‌కతాలోని రెండు ప్రాంతాల్లో సిబిఐ సోదాలు చేపట్టింది. యూనిక్స్ సంస్థ కార్యాలయంలోనూ, ఆ సంస్థ అధినేత అమల్ భట్టాచార్య నివాసంలోనూ సోదాలు చేపట్టింది. అమల్ భట్యాచార్యకు వత్యిరేకంగా 2022 డిసెంబరులో సిబిఐ ఛార్జిషీట్ దాఖలు చేసిన సంగతి విదితమే. రిజర్వుబ్యాంకు నుంచి అనుమతులు లేకుండానే యూనిక్స్ సంస్థ ప్రజల నుంచి భారీ మొత్తంలో నగదు రూపంలో డిపాజిట్లు స్వీకరించి ఎగవేసినట్లు ఫిర్యాదులొచ్చాయి. భూముల విక్రయాల పేరిట ఈ నిధులు స్వీకరించినట్లు ఆరోపణలున్నాయి. యూనిక్స్ సంస్థకు ఏజెంట్లుగా పనిచేసి మోసంపోయిన బాధితులు జిల్లా డిప్యూటీ మేజిస్ట్రేట్‌ను ఆశ్రయించడంతో ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో పశ్చిమ బెంగాల్ పోలీసుల నుంచి ఈ కేసు విచారణను సిబిఐ స్వీకరించిన సంగతి తెలిసిందే.

ఎంఎస్‌పి చట్టం చేయాల్సిందే

- ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహించాలి
- చర్చలు విఫలమైన నేపథ్యంలో రైతన్నల పోరుబాట
- 'శంభూ' వద్ద పోటెత్తిన కర్షకలోకం
- నేడు 'ఢిల్లీ చలో' పాదయాత్ర

ఢిల్లీ సరిహద్దులోని శంభూ వద్ద భారీ యంత్రాలతో చేరుకున్న రైతులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వంతో పలు దఫాలుగా నిర్వహించిన చర్చలు విఫలమైన నేపథ్యంలో అన్నదాతలు తమ ఆందోళనలను మరింత ఉధృతం చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. ప్రధానంగా మూడు రకాల పప్పు ధాన్యాలు, మొక్కజొన్న, పత్తి పంటలను పాత ఎంఎస్‌పికి కొనుగోలు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని రైతు సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. తక్షణమే అన్ని పంటలకు కనీస మద్దతు ధర చట్టం తీసుకురావాలని, ఇందుకోసం ప్రత్యేక పార్లమెంటు సమావేశాలను నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాయి. చర్చల విఫలం నేపథ్యాన కేంద్రంపై మరింత నిరసనాగ్రహంతో రైతన్నలు తమ మలి విడత పోరాటాన్ని మునపటి కంటే ఉధృతంగా చేపట్టేందుకు కంకణం కట్టుకున్నట్లు కనిపిస్తోంది. ఇదే దిశగా ఢిల్లీ సరిహద్దుల్లో రైతాంగం తమ ఆందోళలను బుధవారం పునఃప్రారంభించింది. ఢిల్లీ సరిహద్దు ప్రాంతమైన 'శంభూ'కు మంగళవారం సాయంత్రం రైతులు వేలాదిగా తరలివచ్చారు. వందలాది ట్రాక్టర్లు, ట్రాలీలు చేరుకున్నాయి. పోలీసులు కూడా ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో మోహరించారు. పంజాబ్, హర్యానా నుంచి పెద్ద సంఖ్యలో రైతులను, వ్యవసాయ కార్మికులను సమీకరించడంతో పాటు అణిచివేత చర్యలను కూడా ఎదుర్కొనేందుకు కర్షకలు మరింత సంసిద్ధమయ్యారు. భాష్పవాయు గోళాలను ప్రతిఘటించేందుకు ఇనుప కవచాలను ధరించిరావడం విశేషం. శంభు సరిహద్దులో పంజాబ్, హర్యానా రైతులు భారీగా చేరుకున్నారు. పోలీసు బారికేడ్లు, ఇనప చువ్వలను తొలగించేందుకు రైతులు భారీ యంత్రాలను కూడా సిద్ధం చేశారు. శాంతియుతంగా ఢిల్లీ వైపు పాదయాత్ర కొనసాగిస్తామని రైతులు చెబుతున్నారు. రైతుల పోరాటాన్ని అణిచివేసే చర్యలు మానుకోవాలని, శాంతియుత నిరసనలకు అనుమతించాలని రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ నెల 21న బుధవారం ఉదయం 11 గంటలకు 'ఢిల్లీ చలో' పాదయాత్ర కొనసాగుతుందని రైతు సంఘాల నేత సర్వన్ సింగ్ పందేర్ ప్రకటించారు. కాగా రైతుల 'ఢిల్లీ చలో' పిలుపు నేపథ్యంలో సామాజిక మాధ్యమాలపై కేంద్ర ప్రభుత్వం పలు ఆంక్షలు విధించింది. ఇప్పటికే 177 సోషల్ మీడియా ఖాతాలను, రైతుల ఆందోళనలతో అనుబంధంగా ఉన్న లింక్‌లను కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ నిషేధించింది.

స్వామినాథన్ ఫార్ములాలోనే ఎంఎస్‌పి ఇవ్వాలి..

కనీస మద్దతు ధర విషయంలో కేంద్ర ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోందని రైతు సంఘాల నాయకులు విమర్శించారు. దేశవ్యాప్తంగా రైతులు ప్రధానంగా పండించే 23 పంటలకు కనీస మద్దతు ధరను ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ ప్రతిపాదనకు అనుగుణంగా ప్రకటించాలని భారతీ కిసాన్ యూనియన్ (ఏక్తా సిద్ధూపూర్) చీఫ్ జగ్జిత్ సింగ్ దల్లేవాల్, పంజాబ్ కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ ప్రధాన కార్యదర్శి సర్వన్ సింగ్ పంధేర్ డిమాండ్ చేశారు. రైతులు లేవనెత్తిన డిమాండ్లన్నిటినీ నెరవేర్చాలని, ఒట్టి హామీలు, వాగ్దానాలను తాము విశ్వసించబోమని, కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస మద్దతు ధర చట్టం తీసుకొచ్చేందుకు ప్రత్యేకంగా ఒకరోజు పార్లమెంట్ సమావేశాన్ని నిర్వహించాలని కోరారు. పార్లమెంట్‌లో కేంద్రం ఎంఎస్‌పి చట్టం తెస్తే దానికి ఓటు వేస్తామని ప్రతిపక్షాలన్నీ వైఖరిని స్పష్టం చేయాలని ఆయన కోరారు.

ఎంఎస్‌పి నిరాకరించడం స్వామినాథన్‌ను అవమానించడమే: రాహుల్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు కనీస మద్దతు ధర నిరాకరించడమంటే హరితవిప్లవపితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌ను అవమానించడమేనని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. రైతుల ఆందోళనలను అణిచివేస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును మంగళవారం ఆయన సామాజిక మాధ్యమాల్లో తప్పుబట్టారు. ఎంఎస్‌పిపై అబద్ధాలను వ్యాప్తి చేస్తూ బిజెపి, దాని అనుకూల మీడియా ఎంఎస్ స్వామినాథన్‌ను అవమానిస్తున్నారని విమర్శించారు. ఎంఎస్‌పి చట్టబద్ధం చేస్తే ప్రభుత్వంపై రూ.21 వేల కోట్ల అదనపు భారం పడుతుందంటూ అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని, అయితే ఇది మొత్తం బడ్జెట్‌లో 0.4 శాతం మాత్రమేనని రాహుల్ అన్నారు. ఎంఎస్‌పికి చట్టబద్ధమైన హామీతో వ్యవసాయ రంగ పెట్టుబడులు పెరుగుతాయని, విభిన్న పంటలను సాగు చేసేలా అన్నదాతల్లో విశ్వాసం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బడా వ్యాపారవేత్తలకు రూ.14 లక్షల కోట్ల బ్యాంకు రుణాల మాఫీ, రూ.1.8 లక్షల కోట్ల కార్పొరేట్ ట్యాక్స్ మినహాయింపు ఇచ్చిన బిజెపి ప్రభుత్వం దేశంలో రైతుల కోసం చిన్నపాటి ఖర్చుకు ప్రభుత్వం ఎందుకు చికాకుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎంఎస్‌పి హామీకి చట్టబద్ధత కల్పిస్తామని పేర్కొన్నారు.

పరువునష్టం కేసులో బెయిల్

అమిత్‌షాపై వ్యాఖ్యలకు సంబంధించిన పరువునష్టం కేసులో రాహుల్‌గాంధీకి ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్‌లో ప్రత్యేక కోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. 2018 కర్ణాటక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓ సభలో రాహుల్ మాట్లాడుతూ 'నీతి, నిజాయితీల గురించి గొప్పలు చెప్పే బిజెపికి..హత్య కేసులో నిందితుడైన వ్యక్తి అధ్యక్షుడిగా ఉన్నాడు' అని రాహుల్ పరోక్షంగా విమర్శ లు గుప్పించారు. ఇవి నాటి బిజెపి జాతీయాధ్యక్షుడు అమిత్ షాను ఉద్దేశించినవే నంటూ ఆ పార్టీ నేత ఒకరు రాహుల్‌పై పరువునష్టం కేసు దాఖలు చేశారు.

కాల్పుల విరమణకు మళ్లీ మోకాలడ్డిన అమెరికా

న్యూయార్క్: గాజాలో తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని కోరుతూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో అరబ్ దేశాల మద్దతుతో అల్జీరియా మంగళవారం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అమెరికా వీటో చేసింది. దీంతో బైడెన్ ప్రభుత్వ అసలు నైజం మరోసారి బయటపడింది. కాల్పుల విరమణ పాటించాలని తాను చెబుతున్నా నెతన్యాహు వినడం లేదన్నట్టు పోజు పెట్టిన బైడెన్ ప్రభుత్వం భద్రతా మండలిలో ఈ తీర్మానాన్ని అడ్డుకోవడం ద్వారా తన అసలు రంగును బయటపెట్టుకుంది. ఇందుకు అది చెప్పిన కారణం చాలా విడ్డూరంగా ఉంది. సున్నితమైన చర్చలను అనిశ్చితిలోకి నెట్టడం ఇష్టం లేకనే ఈ తీర్మానానికి తాము మద్దతు ఇవ్వలేమని చెప్పింది. అంతటితో ఆగలేదు. తీర్మానం ఓటింగ్‌కు పెట్టిన తీరు బాధ్యతారాహిత్యమని ఐరాసలో అమెరికా రాయబారి లిండా థామస్ గ్రీన్‌ఫీల్డు పేర్కొన్నారు. అల్జీరియా ప్రతిపాదించిన ఆ తీర్మానంలో ఏమున్నదంటే, గాజాలో పౌరుల ప్రాణాలను కాపాడేందుకు అంతర్జాతీయ చట్టాలను ఇజ్రాయిల్, హమాస్ రెండూ పాటించాలని, పాలస్తీనా పౌరులను బలవంతంగా ఖాళీ చేయించడాన్ని తిరస్కరించాలని చెప్పింది. అలాగే అక్టోబర్7న హమాస్ దాడి చేసి బందీలుగా పట్టుకెళ్లిన వారిని బేషరతుగా విడుదలజేయాలని కోరింది. ఇజ్రాయిల్ ఏకపక్షంగా సాగిస్తున్న దురాక్రమణపూరిత యుద్ధంలో ఇంతవరకు 29,092 మంది చనిపోయారు. వీరిలో మూడింట రెండొంతుల మంది మహిళలు, పిల్లలేనని గాజా ఆరోగ్య మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

గాజాలో పోషకాహార సంక్షోభం: యునిసెఫ్

గాజా : గాజాలోని ఉత్తర ప్రాంతంలో ప్రతి ఆరుగురు పిల్లల్లో ఒకరు తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్నారని ఐక్యరాజ్య సమితి బాలల సంస్థ యునిసెఫ్ జరిపిన అధ్యయనంలో వెల్లడైంది. గాజా వ్యాప్తంగా ఈ పరిస్థితులు మరింత తీవ్రంగా వున్నాయని తెలిపింది. ఇజ్రాయిల్ సైన్యం జరుపుతున్న దాడుల్లో ఇప్పటివరకు 29వేల మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారు. మొత్తంగా నివాస ప్రాంతాలన్నీ తుడిచిపెట్టుకుపోయాయి. 80శాతానికి పైగా జనాభా నిర్వాసితులయ్యారు. యునిసెఫ్ నేతృత్వంలో గ్లోబల్ న్యూట్రిషన్ క్లస్టర్ నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. గాజాలో ఐదేళ్లలోపు చిన్నారుల్లో 90శాతానికి పైగా పిల్లలు రోజుకు రెండు లేదా అంతకంటే తక్కువ ఆహార రకాలు తింటున్నారని పేర్కొంది. ఇది తీవ్ర ఆహార దారిద్ర్యం కిందకు వస్తుందని పేర్కొంది. అంటువ్యాధులతో బాధపడుతున్న పిల్లలు కూడా దాదాపు 90శాతం మంది వున్నారని తెలిపింది. గత రెండు వారాల్లో 70శాతం మంది డయేరియాతో బాధపడుతున్నారని పేర్కొంది.

గాజాలో 80శాతానికి పైగా ఇళ్లకు పరిశుద్ధమైన, సురక్షితమైన నీరు అందుబాటులో వుండడం లేదు. సగటున ఒక కుటుంబానికి ఒక వ్యక్తికి ఒక రోజుకు ఒక లీటరు నీరు లభ్యమవుతోందని ఆ నివేదిక తెలిపింది. మానవతా సాయం చాలావరకు అందుతున్న దక్షిణ ప్రాంత నగరమైన రఫాలో తీవ్రమైన పోషకాహార సమస్య 5శాతంగా వుంది. అదే సమయంలో ఉత్తర గాజాలో 15శాతంగా వుంది. యుద్ధానికి ముందు గాజా వ్యాప్తంగా పోషకాహార సమస్య ఒక శాతం కన్నా తక్కువగానే వుందని నివేదిక పేర్కొంది.

పాక్‌లో తొలగిన ప్రతిష్టంభన

- ప్రధానిగా మళ్లీ షెబాజ్
- అధ్యక్షుడిగా అసిఫ్ జర్దారి
- కుదిరిన ఒప్పందం

ఇస్లామాబాద్ : పాకిస్తాన్‌లో గత కొన్నిరోజులుగా నెలకొన్న అనిశ్చితి తొలగిపోయింది. పాకిస్తాన్ ముస్లిం లీగ్(పిఎంఎల్-ఎన్), పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీ(పిపిపి) మధ్య చర్చలు కొలిక్కి వచ్చాయి. పాక్ ప్రధానిగా నవాజ్ షరీఫ్ సోదరుడు షెబాజ్ షరీఫ్ మరోసారి బాధ్యతలు చేపట్టనున్నారు. ఒప్పందంలో భాగంగా పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీ నాయకుడు అసిఫ్ జర్దారిని అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇటీవల జరిగిన పాక్ ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాని నేపథ్యంలో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటు అనివార్యమయ్యింది. పిఎంఎల్-ఎన్ సీనియర్ నేత, సెనెటర్ ఇషాక్ డర్ నివాసంలో మంగళవారం ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఎన్నికల అనంతరం ఏర్ప డిన ప్రతిష్టంభనను పరిష్కరించేం దుకు ఇప్పటికి ఇరు పార్టీల సమన్వ య కమిటీల మధ్య ఐదుసార్లు చర్చలు జరిగాయి. సోమవారం మూడు గంటల పాటు చర్చలు జరిగిన తర్వాత మంగళవారం జరిగిన తుదివిడత చర్చలు ఫలించాయి. పిపిపిని మంత్రివర్గంలోకి తీసుకోవడానికి సంబంధించిన అంశాలపై కొన్ని నిర్ణయాలు తీసుకున్నట్లు పిఎంఎల్-ఎన్ నేత ఆజం నజీర్ విలేకర్లకు తెలిపారు. ఇదిలావుండగా, ముత్తెహిదా క్వామి మూవ్‌మెంట్ (పాకిస్తాన్) పిఎంఎల్-ఎన్‌కు మద్దతునిస్తామని సోమవారం ప్రకటించింది. ఈ పార్టీకి 17సీట్లు వున్నాయి.

మదర్ ఆఫ్ ఆల్ రిగ్గింగ్

ఎన్నికల ఫలితాలపై ఇమ్రాన్ వ్యాఖ్య

ఇస్లామాబాద్ : ఫిబ్రవరి8న జరిగిన ఎన్నికలు 'అన్ని రిగ్గింగ్‌లకు తల్లి' (మదర్ ఆఫ్ ఆల్ రిగ్గింగ్) వంటివని పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ (పిటిఐ) పార్టీ చీఫ్ ఇమ్రాన్ ఖాన్ విమర్శించారు. జైలు నుంచి ఆయన మంగళవారం ఈ మేరకు ఒక సందేశం పంపారు. అడియాలా జైలులో ఉన్న ఇమ్రాన్‌ను కలుసుకున్న అనంతరం ఆయన సోదరి అలీమా మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు, ఎన్నికల తరువాత పెద్దయెత్తున రిగ్గింగ్, అక్రమాలు చోటు చేసుకున్నాయని అన్నారు. ప్రజా తీర్పును వారు దొంగిలించారని, నిజమైన తీర్పును వెలువరించాలని ఇమ్రాన్ డిమాండ్ చేశారని అలీమా తెలిపారు.

మార్చి 22నుంచి ఐపిఎల్

- భారత్‌లోనే ఈ సీజన్ మ్యాచ్‌లన్నీ
- రెండు దఫాలుగా నిర్వహణ
- ఐపిఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్

ముంబయి: భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) మార్చి 22నుంచి 2024 ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్-17ను ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఐపిఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ మంగళవారం ఓ న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రెండు సెషన్స్‌లో ఈ సీజన్ ఐపిఎల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఒక సెషన్‌ను ఎన్నికలకు ముందు.. రెండో సెషన్‌ను ఎన్నికల తర్వాత నిర్వహిస్తామని సూచన ప్రాయంగా తెలియజేశారు. 'ప్రస్తుతం మేం మార్చి 22నుంచి చెన్నైలో టోర్నమెంట్ ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. అదే క్రమంలో ఎన్నికల తేదీల ప్రకటన కోసం ఎదురు చూస్తున్నాం... ఇప్పటివరకు పార్లమెంట్ ఎన్నికల తేదీలను ప్రకటించని దృష్ట్యా ఐపిఎల్ తొలి సెషన్‌ను ముందే ప్రకటించాలని అనుకుంటున్నా మని, ఎన్నికల తేదీలు వెల్లడించాక దానికి అనుగుణంగా తర్వాత ప్లాన్ చేస్తాం' అని ఆయన తెలిపారు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా చెన్నై సూపర్‌కింగ్స్-గుజరాత్ జెయింట్ల మధ్య ఎంఎ చిదరం స్టేడియంలో తొలి మ్యాచ్‌తో ఈ సీజన్ ఐపిఎల్ ప్రారంభం కానుందన్నారు.

రాజ్యసభకు సోనియా ఏకగ్రీవం



జైపూర్ : రాజస్థాన్ నుంచి రాజ్యసభకు కాంగ్రెస్ నాయకులు సోనియాగాంధీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు మంగళవారం ప్రకటించారు. అలాగే ఇదే రాష్ట్రం నుంచి బిజెపి అభ్యర్థులు చున్నీలాల్ గరసియా, మదన్ రాథోర్ కూడా ఏకగ్రీవంగా ఎన్నికైట్లు తెలిపారు. రాజసభ్య ఎన్నికల్లో నామినేషన్ల ఉపసంహరణ గడవు మంగళవారంతో ముగిసింది. దీంతో ఈ ఫలితాలను అధికారులు వెల్లడించారు. ప్రస్తుత రాజ్యసభ సభ్యులు మన్మోహన్ సింగ్ (కాంగ్రెస్), భూపేంద్ర యాదవ్ (బిజెపి) పదవీ కాలం ఏప్రిల్ 3తో ముగియనుంది. అలాగే డిసెంబరు అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎన్నికకావడంతో కిరోడి లాల్ మీనా (బిజెపి) తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దీంతో రాజస్థాన్‌లో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ అయ్యాయి. ప్రస్తుత ఫలితాలతో రాజస్థాన్ నుంచి కాంగ్రెస్‌కు ఆరుగురు, బిజెపికి నలుగురు రాజ్యసభ సభ్యులు ఉన్నారు.

అలాగే బీహార్ నుంచి కూడా ఆరుగురు రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బిజెపి నుంచి ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు భీం సింగ్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షులు ధర్మశీల గుప్తా, ఆర్‌జెడి నుంచి మనోజ్ ఝా, పార్టీ నేత తేజస్వీ యాదవ్‌కు రాజకీయ సలహాదారు అయిన సంజయ్ యాదవ్ ఎన్నికయ్యారు. కాగా కాంగ్రెస్ నుంచి పిసిసి అధ్యక్షులు అఖిలేశ్ ప్రసాద్ సింగ్ (సిట్టింగ్ ఎంపీ కూడా), జెడియు నుంచి ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు అత్యంత సన్నిహితుడైన సంజయ్ ఝా ఎన్నికయ్యారు. సంజయ్..గత మహాఘట్బంధన్ ప్రభుత్వంలో కేబినెట్‌లోనూ మంత్రిగా ఉన్నారు.

దేశంలో ప్రయివేటు అణు కుంపట్లు !

- రూ.2.16 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆహ్వానం
- బరిలో రిలయన్స్, టాటా, అదానీ, వేదాంత

న్యూఢిల్లీ : దేశంలో ప్రయివేటు అణు కుంపట్లు రాజేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చాప కింద నీరులా కసరత్తు చేస్తోంది. అణు విద్యుత్ రంగంలో ఏకంగా 2.16 లక్షల కోట్ల (2600 కోట్ల డాలర్ల) మేర ప్రయివేటు పెట్టుబడులను ఆహ్వానించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇప్పటికే రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా పవర్, అదానీ పవర్, వేదాంత లిమిటెడ్ తదితర సంస్థలతో మోడీ సర్కార్ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. అణు విద్యుత్ రంగంలో ఈ సంస్థలు ఒక్కొక్కటి రూ.44 వేల కోట్లు మేర పెట్టుబడులు పెట్టేందుకు అంగీకారం తెలిపినట్లు తెలిసింది. అణు విద్యుత్ రంగంలో భారత్ ప్రైవేటు పెట్టుబడులను ఆహ్వానించడం తొలి సారి. కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను వెలువరించని వనరుల నుండి విద్యుత్ ఉత్పత్తిని పెంచడమే లక్ష్యమని సంబంధిత అధికారులు తెలిపారు. దేశంలో మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో అణు విద్యుత్ ఉత్పత్తి కేవలం 2 శాతం కన్నా తక్కువగానే వుంది. 2030 కల్లా శిలాజయేతర ఇంధనాలను ఉపయోగించి ప్రస్తుతమున్న 42 శాతం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 50 శాతానికి పెంచాలన్న లక్ష్య సాధన పేరుతో ప్రయివేటు అణు విద్యుత్ క్షేత్రాలను ఏర్పాటు చేయాలని మోడీ సర్కార్ భావిస్తోంది. ఈ పెట్టుబడులతో 2040 కల్లా 11 వేల మెగావాట్ల కొత్త అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిసింది.

మహిళకు వివాహమైతే విధుల నుండి తొలగిస్తారా ?

- ఆ నిబంధనలు లింగ వివక్షే, రాజ్యాంగ విరుద్ధం కూడా
- సైన్యానికి తలంటిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : మహిళా ఉద్యోగులకు సంబంధించి సైన్యానికి అనుబంధంగా పనిచేసే మిలటరీ నర్సింగ్ సర్వీసెస్‌లో ఇటీవల తీసు కొచ్చిన నిబంధనలపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. వివాహం చేసుకుంటు న్నందుకు లేదా ఇంట్లో సమస్యలున్నందుకు మహిళా ఉద్యోగులను వారి ఉద్యోగాల నుండి తొలగించాలన్నది ఆ నిబంధనల సారాంశం. ఇవి రాజ్యాంగ విరుద్ధమైన నిబంధనలని, తీవ్రమైన లింగ వివక్ష కిందకు వస్తాయని సుప్రీంకోర్టు సైన్యానికి తలంటింది. మహిళకు పెళ్లైందనే కారణంతో ఆమెను ఉద్యోగం నుండి తొలగించడం దారుణమైన లింగ వివక్షకు, అసమానతలకు నిదర్శనమని కోర్టు ఇటీవల జారీ చేసిన ఒక ఉత్తర్వుల్లో వ్యాఖ్యానించింది. ఇటువంటి పితృస్వామ్య నిబంధనను ఆమోదించడం మానవ గౌరవాన్ని దెబ్బతీస్తుందని పేర్కొంది. లింగ ప్రధానమైన పక్షపాతాల ప్రాతిపదికన చట్టాలు, నిబంధనలు రూపొందించడం రాజ్యాంగపరంగా అనుమతి యోగ్యం కాదని స్పష్టం చేసింది. మిలటరీ నర్సింగ్ సర్వీస్‌లో మహిళా పర్మినెంట్ కమిషనర్ ఆఫీసర్ హక్కులను పరిరక్షిస్తూ జారీ చేసిన ఉత్తర్వుల్లో భాగంగా ఈ వ్యాఖ్యలు వెలు వడ్డాయి. ఆమె వివాహం చేసుకుంటోందన్న కారణంగా ఆమెను విధుల నుండి తొలగించారు. మాజీ లెఫ్టినెంట్ సెలీనా జాన్‌కు 8 వారాల్లోగా పూర్తిగా రూ.60 లక్షలను నష్టపరిహారంగా చెల్లించాలని జస్టిస్ సంజయ్ ఖన్నా నేతృత్వంలోని బెంచ్ కేంద్రాన్ని ఆదేశించింది. ఆమెకు అనుకూలంగా రూలింగ్ ఇచ్చిన సాయుధ బలగాల ట్రిబ్యునల్ లక్నో బెంచ్ నిర్ణయానికి వ్యతిరేకంగా కేంద్రం అప్పీల్ చేసింది. ఆమెను సర్వీసు నుండి తొలగించడమనేది 'తప్పు, అక్రమం' అని స్పష్టం చేసింది.

ఇండియన్ కోస్ట్ గార్డ్‌ల్లో మహిళలను సమానంగా చూడాలి

మహిళా ఆఫీసర్లకు పర్మినెంట్ కమిషన్‌ను తిరస్కరించినందుకు కేంద్రం, ఇండియన్ కోస్ట్ గార్డ్ (ఐసిజి)లపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. మహిళలను కూడా సమానంగా చూసేలా ఒక విధానాన్ని రూపొందించాలని కోస్ట్ గార్డ్ బలగాలను ఆదేశించింది. ఐసిజిలో అర్హత గల వుమెన్ షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్లకు శాశ్వత నియామకాన్ని మంజూరు చేయాలని కోరుతూ మహిళా అధికారి ప్రియాంక త్యాగి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం విచారణ జరిపింది. ఈ సందర్భంగా పై వ్యాఖ్యలు చేసింది. మహిళా శక్తి గురించి మాట్లాడతారు కదా, ఇప్పుడు అది చూపించండి అని చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ పేర్కొంది.

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలకు లండన్‌కు భారత ప్రతినిధి బృందం

న్యూఢిల్లీ : స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ)పై చర్చల కోసం భారత అధికార ప్రతినిధి బృందం లండన్ బయలుదేరనుంది. ఇరు దేశాలకు చెందిన ప్రతినిధులు వస్తువులు, సేవలు, నిబంధనలు వంటి పలు అంశాలపై చర్చలు జరుపుతారు. ఈ చర్చల పురోగతిని ప్రధాన మంత్రి కార్యాలయం గత వారం సమీక్షించడంతో ఈ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ విషయాలన్నింటినీ పరిష్కరించాలన్నదే ఈ పర్యటన ఉద్దేశ్యమని సంబంధిత వర్గాలు తెలిపాయి. 2022 జనవరిలో భారత్, బ్రిటన్‌లు ఈ చర్చలను ప్రారంభించాయి. ఇప్పటివరకు 13 దఫాలుగా చర్చలు జరిగాయి. గత నెల్లో 14వ దఫా చర్చలు మొదలయ్యాయి. ప్రతిపాదిత ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందం(బిఐటి)పై చర్చలు కూడా సాగుతున్నాయి. ఈ ఒప్పందంలో 26 చాప్టర్లు వున్నాయి. వాటిల్లో వస్తువులు, సేవలు, పెట్టుబడులు, మేథో సంపత్తి హక్కులు వంటివి వున్నాయి.

అరబ్ ప్రాంతంలో పెచ్చరిల్లుతోన్న నిరుద్యోగం !

- 9.8 శాతానికి చేరుతుందంటూ ఐఎల్‌ఓ హెచ్చరిక

International Labour Organization

బీరుట్ : అరబ్ ప్రాంతంలో నిరుద్యోగం పెచ్చరిల్లుతోందని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఓ) పేర్కొంది. 2024లో ఈ నిరుద్యోగం రేటు 9.8 శాతంగా వుండగలదని భావిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు మంగళవారం ఒక నివేదికను విడుదల చేసింది. ఈ నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు అరబ్ లేబర్ మార్కెట్‌లో పరిస్థితులు అత్యంత 'సంక్లిష్టం'గా వున్నందున అత్యవసరంగా చర్యలు తీసుకోవాలని పిలుపిచ్చింది.

అరబ్ జాతీయులు, శరణార్థుల మధ్య తేడాలు చూపడం, గల్ఫ్ సహకార మండలి (జిసిసి) దేశాల్లో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల మధ్య తేడాలుండడం వంటి కారణాలు ఇందుకు కారణమని నివేదిక పేర్కొంది. జిసిసియేతర దేశాలకు, అస్థిరత, ఘర్షణలు, సంక్షోభాలు, బలహీనమైన ప్రైవేటు రంగం, జనాభా ఒత్తిళ్ళు వంటి ఇతర కారణాలు కూడా వున్నాయని నివేదిక పేర్కొంది. అరబ్ దేశాల ఉపాధి, సామాజిక దృక్పథం - ధోరణులు 2024 పేరుతో ఐఎల్‌ఓ ప్రాంతీయ డైరెక్టర్ జరదత్ ఈ నివేదికను విడుదల చేశారు.

లేబర్ మార్కెట్లలో అవకాశాలను పెంచడానికి అనుసరించాల్సిన పరిష్కారాలను గుర్తించడంలో ఈ నివేదిక ఉపయోగపడుతుందని భావిస్తున్నట్లు జరదత్ తెలిపారు. అంతేకాకుండా అరబ్ ప్రాంత వ్యాప్తంగా శాంతి, సుస్థిరతలు నెలకొనడానికి కూడా దోహదపడుతుందని అన్నారు. ఉపాధి కావాలనుకునేవారికి అత్యంత నాణ్యమైన ఉద్యోగాలను ఉత్పత్తి చేయడంలో ఆర్థిక వ్యవస్థల అశక్తత వల్లనే ఉపాధి రంగానికి పలు సవాళ్ళు ఎదురవుతున్నాయని నివేదిక పేర్కొంది. పర్యవసానంగా సగానికి పైగా కార్మికులు అనియత, అభద్రత కలిగిన ఉద్యోగాల్లో వుంటున్నారని, వారికి ఎలాంటి సామాజిక భద్రత లేదా ఇతర ప్రయోజనాలు లేవని ఆ నివేదిక పేర్కొంది.

మతోన్మాద బిజెపి, దానికి మద్దతిచ్చే టిడిపి - జనసేన కూటమి, నిరంకుశ వైసిపిలను ఓడించండి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్రంలో బిజెపిని సాగనంపాలంటే రాష్ట్రంలో టిడిపి, జనసేన కూటమిని, నిరంకుశ వైసిపిని ఓడించాలని సిపిఎం, సిపిఐ రాష్ట్ర సదస్సులో వక్తలు పిలుపునిచ్చారు. మంగళవారం విజయవాడలో సిపిఎం, సిపిఐ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యాన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అధ్యక్షత వహించారు. బిజెపిని వ్యతిరేకించే రాజకీయ పార్టీలూ ఈ సదస్సుకు హాజరయ్యాయి. బిజెపికి, దానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు ఇస్తున్న పార్టీలకు వ్యతిరేకంగా ప్రజాతంత్ర, లౌకికవాదులు, సంస్థలు ముందుకు రావాలని కోరుతూ రాజకీయ తీర్మానాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రవేశపెట్టగా సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది.

సదస్సులో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ

వారు ఉత్సవ విగ్రహాలు : కె.నారాయణ

రాష్ట్రంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, ప్రతిపక్ష నేత చంద్రబాబు ఉత్సవ విగ్రహాలుగా మారారని, బిజెపి నేరుగా పాలన చేస్తోందని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. మోడీ, అమిత్‌షాల అడుగులకు మడుగులొత్తడానికి ఇద్దరు అలవాటు పడ్డారన్నారు. దేశాన్ని హోల్‌సేల్‌గా దోచుకుంటూ రాజ్యాంగాన్ని మోడీ ప్రమాదంలో నెట్టారని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని తెలిపారు. ఎలక్టోరల్ బాండ్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మోడీ ప్రభుత్వానికి పెద్ద ఎదురుదెబ్బ అని అన్నారు. రాష్ట్రపతిని సైతం మోడీ గౌరవించడం లేదని చెప్పారు. రాష్ట్రంలో 'సిపిఐ - చంద్రబాబుకు ఫెవికాల్ సంబంధం ఉందనుకుంటున్నారు. రాజకీయాల్లో విభేదిస్తాం. విమర్శిస్తాం' అని చెప్పారు. 'తెలుగు ప్రజలకు మోడీ శత్రువు. అలాంటివారితో ఎవరు సంబంధం పెట్టుకున్న వారూ మాకు శత్రువులే. వారితో రాజీ పడే ప్రసక్తే లేదు' అని అన్నారు. అయితే, సిపిఐ దృష్టిలో జగన్, చంద్రబాబు సమానం కాదని చెప్పారు. 'జగన్ శత్రుత్వ వైఖరి అనుసరిస్తున్నాడు' అని అన్నారు. రూ.45 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిన ముఖ్యమంత్రి జగన్ బయట తిరుగుతున్నాడని, చిన్న చిన్న కుంభకోణాల్లో ప్రతిపక్ష ముఖ్యమంత్రులను జైల్లో పెట్టిస్తున్నారని అన్నారు. పార్లమెంటులో పెట్టే బిల్లుకు సంబంధించి డ్రాఫ్ట్ కాపీలు రాగానే వాటి ఆమోదానికి తాము ముందుంటామంటూ వైసిపి, టిడిపి ఎంపిలు మోడీ ప్రభుత్వ కాళ్లముందుపడుతున్నారన్నారు. ఇంతకంటే లొంగుబాటు మరొకటి లేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో బిజెపి, వైసిపి, టిడిపికి వ్యతిరేకరంగా వామపక్షాలు జరిపే ఉమ్మడి కృషికి ఈ సదస్సు దోహదపడుతుందని అన్నారు.

బిజెపి, దాని మద్దతు పార్టీలతో ప్రమాదం : వి. శ్రీనివాసరావు

రాష్ట్రానికి బిజెపితో ప్రమాదమని, ఇప్పుడు దానికి మద్దతు ఇచ్చే పార్టీలతోనూ ప్రమాదం వచ్చిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. . బిజెపి, టిడిపి-జనసేన కూటమికి, నిరంకుశ వైసిపికి వ్యతిరేకంగా రాష్ట్రంలో ఎవరున్నారో వారందరినీ ఏకతాటిపైకి తీసుకురావడం, రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపిని అడుగు పెట్టనీయకుండా చేయడమే సదస్సు ఉద్దేశమని పేర్కొన్నారు. చొక్కాలు, కుర్చీలు మడత పెట్టాలని ఉత్తర కుమార ప్రగల్భాలు పలికే నాయకులకు బిజెపిని మడతపట్టే ధైర్యం, దమ్ములేదన్నారు. రాష్ట్రంలో వైసిపిని ఓడించాలని ప్రజలు పట్టుదలతో ఉన్నా, తెలుగుదేశాన్ని గెలిపించాలనే ఆలోచన వారిలో కనిపించడం లేదని చెప్పారు. చట్టసభల్లో కమ్యూనిస్టులు లేని లోటు స్పష్టంగా కనిసిస్తోందని, ప్రజల తరపున ప్రశ్నించేవారు లేక పోవడంతో రాష్ట్రానికి ప్రస్తుత దుస్థితి దాపురించిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు ఉద్యమాల ప్రభావం పెరుగుతోందని తెలిపారు. రాబోయే రోజులు ఎర్రజెండా రోజులని తెలిపారు.

రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలను బిజెపి నెరవేర్చలేదని తెలిపారు. స్టీలు ప్లాంటు అమ్ముతున్నారని, కడప ఉక్కులేకుండా చేశారని, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతున్నారని తెలిపారు. కార్పొరేట్ల నిధులు తీసుకోకుండా ప్రజల నిధులతో వారికోసం పనిచేస్తున్న పార్టీలు వామపక్షాలు మాత్రమేనని తెలిపారు. ప్రజల సొమ్మును ప్రజలకు ఇచ్చి తన సొమ్ములా ప్రచారం చేసుకుంటున్న జగన్మోహన్‌రెడ్డి 100లో 90 శాతం దోచుకుంటున్నారని, ఇప్పుడు టిడిపి కూడా 15 శాతం ఇస్తామంటోందని, మిగిలిన సొమ్ము గురించి మాట్లాడటం లేదని తెలిపారు. సిఎం వారానికి ఒకసారి ఢిల్లీకి వెళతారని, కానీ ఏమీ సాధించలేకపోగా మోడీ ఆజ్ఞ లేకుండా చీమ కూడా కదలని పరిస్థితిని సృష్టించారని తెలిపారు. కేంద్రానికి అంశాల వారీ మద్దతు ఇస్తున్నామని సిఎం చెబుతున్నారని, దేనిమీద మద్దతు ఇవ్వలేదో చెప్పాలని డిమాండు చేశారు. ఐదేళ్లలో 2.28 లక్షల కోట్లు పంచామని చెబుతున్నారని, ప్రజల జేబుల్లో నుండి ఎంత లాక్కున్నారో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రశ్నించడానికి, విమర్శించడానికి, ఉద్యమించడానికి, భిన్నాభిప్రాయం చెప్పడానికి లేకుండా నిరంకుశ, నిర్బంధం పాలన సాగిస్తున్నారని అన్నారు. 2019 ఎన్నికల్లో బిజెపి తీరును ఎండగట్టిన చంద్రబాబు ఎన్నికల తరువాత బిజెపిని ఒక్కమాట కూడా అనలేదని తెలిపారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ఢిల్లీ ప్రజల మోకాళ్ల ముందు తాకట్టు పెట్టారని అన్నారు. ఈ విషయంలో జగన్‌కు, చంద్రబాబుకు తేడా లేదని చెప్పారు.

ఒకేవేదికపైకి రావడం అభినందనీయం : గిడుగు రుద్రరాజు

దేశంలో బిజెపిని వ్యతిరేకించే శక్తులు, మిత్రులు ఒకే వేదికపైకి రావడం అభినందనీయమని సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్రరాజు అన్నారు. ఇలాంటి వేదికను ఏర్పాటు చేసిన సిపిఎం, సిపిఐలను ఆయన అభినందించారు. సదస్సులో ప్రవేశపెట్టిన తీర్మానాలకు కాంగ్రెస్ తరపున ఆయన మద్దతు ప్రకటించారు. రాష్ట్రాన్ని కార్పొరేట్లు దోచుకుంటున్నాయని, వాటికి వ్యతిరేకంగా సమాజంలో బాధ్యత కలిగిన వ్యక్తులు పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు, స్టీలు ప్లాంటు రక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని తెలిపారు. విభజన హామీలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, రాజధానిపై కాంగ్రెస్ ఒకే నిర్ణయంతో ఉందని పేర్కొన్నారు. బిజెపికి వ్యతిరేకంగా రాష్ట్రంలో వామపక్షాలు నిర్వహించే కార్యక్రమాలకు తమ మద్దతు ఉందని పేర్కొన్నారు.

వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకున్నారు : రామకృష్ణ

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ మోడీ వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకుని అన్ని రాష్ట్రాల్లో నాయకులను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే పరిస్థితులు ఉన్నాయని అన్నారు. జగన్, మోడీ, షా కలిసే చంద్రబాబును జైల్లో పెట్టారని, అయినా బాబు వారి సంకే ఎక్కుతున్నారని విమర్శించారు.

రైతులపై దాడులా...? గఫూర్

రైతాంగ సమస్యలను పరిష్కరించడానికి బదులు మోడీ ప్రభుత్వం వారిపై దాడులకు దిగుతోందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ అన్నారు. డ్రోన్లు, సూపర్‌సోనిక్ పరికరాలతో రైతులను భయపెడుతున్నా రన్నారు. యువకులకు ఉద్యోగాలు లేవన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.

ఎస్‌కెఎం నాయకులు వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ మోడీ అనుసరిస్తున్న తీరుపై ప్రజలు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఒకప్పుడు తెలుగుప్రజల ఆత్మగౌరవం నినాదంతో కేంద్రం మెడలు వంచిన చరిత్ర రాష్ట్రానికి ఉందని, అటువంటి చోట నాయకులు మోడీ కాళ్ల వద్ద సాగిలపడటం అన్యాయమని పేర్కొన్నారు.

బిజెపితో కలవడం వల్ల రాష్ట్రంలో వైసిపి, టిడిపి పార్టీల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని, వాటికి ముప్పు పొంచి ఉందని విసికె పార్టీ నాయకులు బాలసింగం అన్నారు. 2024 తరువాత దేశంలో మోడీ అధికారంలోకి వస్తే తరువాత ఎన్నికలు ఉండవనే అంశాన్ని అందరూ గుర్తించాలని హెచ్చరించారు. మత పరమైన ఏజెండాతో ముందుకు వెళుతున్న బిజెపిని అడ్డుకోవాలంటే లెఫ్ట్ పార్టీల అవసరం ఉందని తెలిపారు.

జైభారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు వి.వి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని మోడీ నాశనం చేశారని అన్నారు. అన్ని అంశాల్లోనూ దేశం వెనుక్కుపోతుంటే కేవలం ప్రచారంతో మోడీ ఎన్నికల్లోకి వెళుతున్నారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేసిన తరువాత దేశం ఎటువైపు వెళుతుందో ఊహించుకోవడమే కష్టమని తెలిపారు



ప్రత్యేక హోదా సాధన సమితినాయకులు చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపికి వ్యతిరేకంగా నిలబడిన వామపక్షాల ఆధ్వర్యాన జరిగే పోరాటాలకు మద్దతు ప్రకటించారు. ఆర్‌పిఐ నాయకులు అంజయ్య మాట్లాడుతూ బిజెపి వ్యతిరేక శక్తులను ఒకతాటిపైకి తీసుకొచ్చి దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎంసిపిఐ నాయకులు ఖాదర్‌భాషా, కాంగ్రెస్ నాయకులు సుంకర పద్మశ్రీ, సమాజ్‌వాదీ పార్టీ నాయకులు పాశం వెంకటేశ్వర్లు, సిపిఐఎంఎల్ లిబరేషన్ నాయకులు మూర్తి, తెలుగుసేన అధ్యక్షులు మూర్తి, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బండ్ల శ్రీనివాస్, నవతరం పార్టీ నాయకులు రావు సుబ్రహ్మణ్యం, భారత్ బచావో నాయకులు సిహెచ్.భాస్కరరావు, అమ్‌ఆద్మీ పార్టీ నాయకులు బాలసుబ్రహ్మణ్యం తదితరులు మాట్లాడారు. తొలుత సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు వక్తలను వేదిక మీదకు ఆహ్వానించారు. సిపిఐ రాష్ట్ర నాయకులు అక్కినేని వనజ వందన సమర్పణ చేశారు. సదస్సులో ఢిల్లీలో జరుగుతున్న రైతు ఉద్యమానికి మద్దతుగా ఒక తీర్మానాన్ని మెగా డిఎస్‌సి కోసం నిరుద్యోగులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా మెగా డిఎస్‌సి నిర్వహించాలని కోరుతూ మరో తీర్మానాన్నీ ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఒకే వేదికపైకి బిజెపి వ్యతిరేక శక్తులు

రాష్ట్రంలో సరికొత్త చరిత్ర ఆవిష్కృతమైంది. బిజెపిని, దానికి మద్దతు ఇస్తున్న టిడిపి, జనసేన కూటమి, నిరంకుశ వైసిపిని వ్యతిరేకించే శక్తులు మంగళవారం ఒకే వేదికపైకి చేరాయి. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైసిపి.. బిజెపికి ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు ఇస్తోంది. జనసేన ఎన్‌డిఎ కూటమిలోనే ఉంది. ఇప్పుడు బిజెపి చెంతకు టిడిపి చేరేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. దీనిలో భాగంగా ఇప్పటికే అమిత్‌షా, నడ్డాను కలిసి వచ్చారు. అనంతరం ఎన్‌డిఎలో చేరతారనే ప్రచారం వుంది. కేంద్రం పెట్టే బిల్లులన్నిటికీ టిడిపి, వైసిపి మద్దతు ఇచ్చి పార్లమెంటులో ఓటు కూడా వేశాయి. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు రెండూ బిజెపికి కాళ్ల ముందు మోకరిల్లాయి. ఈ నేపథ్యంలో వాటికి వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ ఉమ్మడిగా నిర్వహించిన సభకు పెద్దయెత్తున మద్దతు వచ్చింది. రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా కాంగ్రెస్‌తో సహా అనేక పార్టీలు, సంస్థలు ఐక్యంగా గళం విప్పాయి. సిపిఎం, సిపిఐ చొరవను అభినందించడంతోపాటు భవిష్యత్‌లో చేపట్టే కార్యక్రమాల్లో కలిసి వస్తామని ప్రకటించాల్సి వచ్చింది. నూతనంగా ఏర్పాటైన జైభారత్ నేషనల్ పార్టీ, అమ్‌ఆద్మీ, ఆర్‌పిఐ, ఫార్వార్డ్‌బ్లాక్, ఆర్‌ఎస్‌పి, ప్రజా కాంగ్రెస్, నవతరం, తెలుగు సేన, విసికె పార్టీలూ కలిసి వచ్చాయి. అలాగే రైతుల సమస్యలపై సుదీర్ఘపోరాటం చేస్తున్న ఎస్‌కెఎం రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు కూడా ఈ సదస్సులో పాల్గొని బిజెపిని ఓడిస్తేనే రాష్ట్రానికి, దేశానికి భవిష్యత్తని స్పష్టం చేశారు. ప్రఖ్యాత ఇంజినీరు కెఎల్‌రావు కుమారుడు విజయరావు కూడా తన సంపూర్ణ మద్దతు ప్రకటించడంతోపాటు కార్యక్రమంలో పాల్గొన్నారు. యువజన, విద్యార్థి, మహిళా, కార్మిక, సంఘాల నాయకులు కూడా ఈ వేదికలో పాలు పంచుకున్నారు. దీంతో గతంలో ఎన్నడూ లేని విధంగా బిజెపికి వ్యతిరేకంగా బలమైన వాణిని వినిపించే శక్తులన్నీ ఒకవేదికపైకి వచ్చినట్లయింది.

మీ కోసం

కుక్కర్ అడుగుభాగం నల్లగా అయితే రెండు చిన్న బంగాళాదుంప ముక్కల్ని వేసి కాసిన్ని నీళ్లు పోసి వేడి చేయాలి. ఆ నీటితో బాగా రుద్ది కడిగితే నలుపు పోతుంది.

జీవన సౌరభం

సక్సెస్ స్టోరీలను చదవకండి. అందులో కేవలం మెసేజ్‌లు మాత్రమే ఉంటాయి. ఫెయిల్యూర్ స్టోరీలను చదవండి. అందులో విజయానికి కావాల్సిన ఐడియాలు దొరుకుతాయి.

JEEVANA జీవన the family

తెలుగు భాష

మధురమైన తెలుగు భాష
అమృతము వంటి తెలుగు భాష
తేనెలొలుకు తెలుగు భాష
చిలుక పలుకుల తెలుగు భాష
పల్లెటూరి అందము తెలుగు భాష
ప్రకృతి పరిమళము తెలుగు భాష
ప్రాచీనమైనది తెలుగు భాష
ప్రపంచం మెచ్చినది తెలుగు భాష
సంస్కృతిని నేర్పినది తెలుగు భాష
మంచి నడవడి చూపునది తెలుగు భాష
కన్నతల్లిలా లాలించునది తెలుగు భాష
కలకాలం కాపాడుకోవాలి తెలుగు భాష..

- ఎం. వెంకట సుప్రజ,
7వ తరగతి, జి.ప.ఉ.పా.నర్సింహుల పల్లి,
పెద్దపల్లి జిల్లా.

మన భాష ఘనత

ఉగ్గుపాలతో అబ్బిన అమృత భాష
అమ్మఒడిలో అలవడిన నుడుల భాష
బడిలో భవితను దిద్దిన చదువుల భాష
మధుర మధురమగు భాష మన అమ్మ భాష

పలుకుపలుకులో తేనెలు చిలికేటి కమ్మనైన భాష
అజంత పదాల అలంకృత భాష
పలు యాసలతో కులికేటి జానపద భాష
మమతలు పంచెడి భాష మన మాతృభాష

వేలయేండ్ల చరితగల వారసత్వ భాష
రాయలు వారిచే కీర్తింపబడిన రసరమ్య భాష
దేశదేశాల్లో వినుతికెక్కిన ఘనమైన భాష
నిత్యచైతన్యమై విలసిల్లెడి భాష మన తెలుగు భాష

అమ్మభాషలో అధ్యయనం
బాలల బంగారు భవితకు సోపానం!
తెలుగు నుడికారం
తెలుగుజాతికి దర్పం!

ఓ తెలుగు చిన్నారులల్లారా..!
తెలుగుభాష ఘనతను తెలుసుకోండి
తెలుగుభాషపై మమకారాన్ని పెంచుకోండి
తెలుగుభాషను ఎంచుకోండి
తెలుగుభాషను నేర్చుకోండి

- పి.వి.ప్రసాద్,
9440176824.

నేను గీసిన బొమ్మ

పిల్లి స్వాతి,
5వ తరగతి,
మండల ప్రజా పరిషత్
ప్రాథమిక పాఠశాల,
జె. తిమ్మాపురం, పెద్దాపురం
మండలం, కాకినాడ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

మలి సంధ్యలో 'హ్యాపీ సీనియర్స్'

కుటుంబం, పిల్లల చదువులు, ఉద్యోగాలు, పెళ్ళిళ్లు, మనవరాళ్లు, మనవళ్లతో మూడొంతుల జీవితం అనుభవించేసిన పెద్దలను ప్రేమగా పలకరించే వారే ఈ రోజుల్లో కరువవుతున్నారు. ముఖ్యంగా జీవితభాగస్వామిని కోల్పోయిన వారి పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. జీవితకాలం తోడుగా నిలిచిన ఆ సాహచార్యం లేక ఎంతోమంది మానసికంగా కృంగిపోతారు. తీవ్ర ఒత్తిడితో సతమతమవుతుంటారు. ఒక పక్క అనారోగ్య సమస్యలు, మరోపక్క భాగస్వామి లేని లోటు వారిని తీవ్రంగా బాధిస్తుంది. అయితే అలా ఉండాల్సిన అవసరం లేదంటున్నారు 'హ్యాపీ సీనియర్స్' నిర్వాహకులు మాధవ్ దామ్లే. పూనెకి చెందిన మాధవ్ 2010లో వృద్ధుల కోసం ఓ ఆశ్రమం ప్రారంభించారు. కాలక్రమేణా అది వృద్ధుల సహజీవన కేంద్రంగా మారిపోయింది. ఈ విషయం వినడానికే చాలామంది ఇష్టపడరు. యువతీయువకులు సహజీవనం చేస్తుంటే చాటుగానైనా విమర్శలు చేస్తారు గానీ, అదే వృద్ధాప్యంలో ఆ పని చేస్తే.. మొహం మీదే అవమానిస్తారు. కానీ మాధవ్ ఈ పెద్దవాళ్లకి ఆ పరిస్థితులు రానివ్వరు. సమాజంలో వారు గౌరవంగా జీవించే సదుపాయాలు కల్పిస్తారు. పెద్దవాళ్ల సాహచర్యంలో ఉన్న ప్రేమను ఉన్నతంగా చూపిస్తారు.



అనిల్ యార్డి, అశ్వారీ కులకర్ణి 60 ఏళ్లు దాటిన వారు. భాగస్వాములను కోల్పోయి, మాధవ్ స్థాపించిన వృద్ధాశ్రమంలో చేరారు. అక్కడే ఒకరికొకరు ఇష్టపడ్డారు. పెళ్లి చేసుకున్నారు. 2015లో జరిగిన వీరి పెళ్లి అప్పట్లో పెద్ద సంచలనం. దీనికంతటికీ కారణం మాధవ్.

ఆధునిక పోకడకి అద్దం పట్టిన సంఘటనగా ఈ విషయంపై మీడియా కోడై కూసింది.

సర్వీస్ ఇంజినీర్‌గా గౌరవప్రదమైన వృత్తిలో ఉన్న మాధవ్‌కి సామాజిక సేవ ఇష్టమైన వ్యాపకం. అందులో భాగంగానే ప్రతి రోజూ అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు వెళ్లేవారు. 'నేను ఎన్నో వృద్ధాశ్రమాలకు వెళ్లాను. వాళ్లకి కావాల్సిన ఆహారం, దుప్పట్లు, బట్టలు, వస్తువులు వంటివి ఇచ్చేవాళ్లం. వాటిని అందించేటప్పుడు వాళ్ల ముఖాలు సంతోషంతో వెలిగిపోయేవి. అయితే అదంతా ఆ ఒక్క క్షణమే. ఆ తరువాత ఏదో వెలితి వాళ్లల్లో కనిపించేది. అదేంటో నాకు అర్థమయ్యేది కాదు. వాళ్లు సంతోషంగా ఉండేందుకు ఏదైనా చెయ్యాలని అప్పుడే నిర్ణయించుకున్నాను' అని సంస్థ ఆవిర్భావ రోజులని మాధవ్ గుర్తు చేసుకున్నారు. అనుకోవడమే తరువాయి, తాతముత్తాతల కాలం నుంచి వస్తున్న శతాబ్దం చరిత్ర ఉన్న ఇంటిని వృద్ధాశ్రమంగా మార్చేశారు.

వృద్ధాశ్రమం ప్రారంభించిన తొలి రోజుల్లో మా బంధువుల్లో ఒకాయన, కొడుకుతో గొడవపడి, నిద్రమాత్రలు మింగేశాడు. ఆస్పత్రిలో చేర్పించామని చెప్పినా కొడుకు రాలేదు. చాలా రోజులు ఆయన కోలుకోలేదు. మేమే అన్నీ దగ్గరుండి చూసుకున్నాం. ఆ సంఘటనే నన్ను 'హ్యాపీ సీనియర్స్'కు ప్రేరేపించింది. సాహచర్యం వల్ల వృద్ధుల్లో నెలకొన్న అనేక రుగ్మతలను పారద్రోలవచ్చని నిర్ణయించుకున్నాను. అయితే అదంత తేలికైన విషయం కాదు. సాహచర్యం గురించి నేను ప్రస్తావించిన ప్రతిసారీ చాలా మంది విముఖత చూపించారు. మాట్లాడగా, మాట్లాడగా ఒప్పుకున్నారు. తగిన భాగస్వామిని వెతికి పెట్టడం నాదే బాధ్యతని వాళ్లకి చెప్పాను. ఏడాది తరువాత ఓ ఇద్దరు వృద్ధులు కొత్త జీవితాన్ని ప్రారంభించారు. అలా మొదలైన ఈ ప్రయాణంలో ఇప్పటి వరకు 75 జంటలు కొత్త జీవితాన్ని మొదలుపెట్టారు.

'మళ్లీ పెళ్లి సమస్యకు పరిష్కారం కాదు. కానీ సాహచర్యం వాళ్లని ఆనందంగా ఉంచుతుంది. అందుకే నేను ముందుగా వాళ్లని ఒకరినొకరు అర్థం చేసుకొమ్మని చెబుతాను. ఇష్టాయిష్టాలు తెలుసుకోమంటాను. అన్నీ నచ్చిన తరువాతనే వివాహానికి సిద్ధమవ్వమని చెబుతాను. అంతేకాదు, ఈ వివాహానికి పిల్లల అనుమతి తప్పక ఉండాలని షరతు పెడతాను. అలాగే పురుష భాగస్వామి కచ్చితంగా తన భాగస్వామి బ్యాంకు ఖాతాలో కొంత మొత్తం జమచేయాలని చెబుతాను. ఇద్దరికీ బ్యాంకు ఖాతాలుండాలని నియమం పెడతాను. అందులో ఫిక్సెడ్ డిపాజిట్ కింద కొంత మొత్తం జమచేయాలని చెబుతాను' అని హ్యాపీ సీనియర్స్ నియమ నిబంధనలను ఆయన వివరించారు. ప్రస్తుతం ఈ సంస్థ పూణెలోనే కాక, నాగపూర్, ముంబయి వంటి ప్రాంతాల్లో కూడా తన సేవా

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68